

అవ్వాతాతల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఒంటరి, వింతతు మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులకు భవిష్యత్‌పై బోలెడంత భరోసా లభించింది. వీరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారు. దాన్ని ఏప్రిల్ నెల నుంచి లెక్కగట్టి మొత్తం రూ.7 వేలు ఇవ్వనున్నారు. దివ్యాంగులకు ఇప్పటి వరకూ ఇస్తున్న రూ.3వేల పింఛన్‌ను రెట్టింపు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, వ్యాధులతో మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ఆ మొత్తాన్ని సోమవారం ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం ఆరు గంటల నుంచే ప్రక్రియ ప్రారంభించనున్నారు. తొలిరోజే నూరు శాతం పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

బోలెడంత భరోసా

పింఛన్ల పంపిణీకి అంతా రెడీ!
జిల్లావ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు
నేడు ఉదయం 6 గంటలకే ప్రారంభం
మూడు నెలల బకాయిలు కలిపి రూ.7వేలు ఇంటివద్దనే అందజేత
రూ.200 కోట్లు ఒకే రోజు పంపిణీ
తూర్పునాయుడుపాలెం, రాజంపల్లిలో పాల్గొననున్న మంత్రి స్వామి
ఇతరచోట్ల ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు హాజరు
పర్యవేక్షణకు నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కలెక్టర్ నియామకం

ఒంగోలు (ఆంధ్రజ్యోతి)/ఒంగోలు నగరం జూన్ 30 : ఎన్నికల సమయంలో కూటమి తరఫున టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పింఛన్ మొత్తాల పెంపు అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోపే అమల్లోకి వస్తోంది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఇతర తీవ్రవ్యాధుల బారిన పడిన వారికి ఎన్టీఆర్ భరోసా పేరుతో పెంచిన పింఛన్ అందనుంది. ఇప్పటి వరకూ నెలకు రూ.3వేలు ఇస్తుండగా దానిని ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇక నుంచి రూ.4వేలు ఇవ్వనుంది. అంతేకాక ఎన్నికల మేనిఫెస్టోలో పింఛన్ మొత్తాల పెంపు ప్రకటించి మూడు మాసాలు కాగా ఒక్కో నెలకు రూ.వెయ్యి వంతున మూడు వేలు కలిపి జూలై పింఛన్‌గా రూ7వేల మొత్తాన్ని అందిస్తోంది.

జిల్లాలో మొత్తం 2.93లక్షల పింఛన్లు

జిల్లాలో సుమారు 2.93 లక్షల మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకూ నెలకు రూ.87.60 కోట్ల మేర పింఛన్ సొమ్మును ఇస్తున్నారు. రూ.4వేలకు పెంపు ద్వారా ఆమొత్తం రూ.124.64 కోట్లు కానుంది. అలాగే మూడు మాసాల బకాయి రూ.3వేల ప్రకారం మరో రూ.75.64 కోట్లు కలిపి సోమవారం రూ.7వేల వంతున సుమారు రూ 200.11 కోట్లు ఇవ్వనున్నారు. జిల్లా యంత్రాంగం అందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. సోమవారమే అందరికీ పింఛన్ చేతికి అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీంతో గ్రామాల్లో లేని వారు, ఇతర ప్రాంతాలకు వలసపోయిన వారిని కూడా ఆదివారమే ఫోన్‌చేసి గ్రామాలకు రప్పించాలని, లేని సందర్భంలో మంగళవారం వారికి పింఛన్ అందించాలని ప్రభుత్వం నుంచి సిబ్బందికి ఆదేశాలు అందాయి.

ప్రత్యేక యాప్

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. దీని ద్వారా లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వేలిముద్ర, ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా పింఛన్‌ను పంపిణీ చేయాల్సి ఉంది. ఈ యాప్‌ను జిల్లాలో పింఛన్ల పంపిణీ విధులు కేటాయించిన 5,600 మంది సిబ్బంది ఫోన్‌లలో ఆదివారమే డౌన్‌లోడ్ చేసుకున్నారు. అవసరమైన నగదును శనివారమే డ్రా చేసి సిబ్బందికి అందజేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం ఆడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

లబ్ధిదారులకు పింఛన్‌తోపాటు సీఎం సందేశ పత్రం

సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును లబ్దిదారులకు ఇవ్వడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోతో ముద్రించి ఉన్న సందేశ పత్రాన్ని కూడా అందిచనున్నారు. దీంతోపాటు పింఛన్ పంపిణీ చేసినట్లుగా మరో పత్రం ఇవ్వనున్నారు. లబ్ధిదారుల నుంచి సంతకం కానీ, వేలి ముద్ర కానీ తీసుకోనున్నారు.

పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవాంతరం లేకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. పర్యవేక్షణ కోసం జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించింది. జిల్లా కేంద్రంలో టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా ఏర్పాటు చేశారు. పంపిణీ సమయంలో యాప్‌లో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాల్సి ఉంటుంది. ఇదికాక ఒక్కో సచివాలయం పరిధిలో ఏసమయంలో ఎంత మేర పంపిణీ జరిగిందో ప్రతి గంటకూ మానిటరింగ్ చేసే విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఎక్కడైనా పంపిణీ నత్తనడకన సాగుతుంటే అధికారులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని వేగవంతం చేయనున్నారు.

5,600 మంది సిబ్బంది సేవలు

జిల్లావ్యాప్తంగా సోమవారం ప్రారంభం కానున్న పింఛన్ల పంపిణీ బాధ్యతను 5,600 మంది ఉద్యోగులకు అప్పగించారు. వీరిలో 717 మంది సచివాలయ సిబ్బంది, మిగిలిన వారు వివిధ శాఖలకు చెందిన పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. ఒక్కొక్కరికి 50 మంది లబ్దిదారులకు పంపిణీ చేసే బాధ్యతను ఇచ్చారు. వీరు సోమవారం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ పంపిణీని ప్రారంభించాల్సి ఉంటుంది. తొలిరోజే నూరు శాతం పంపిణీ లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.

పండుగలా కార్యక్రమ నిర్వహణ

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలలో కీలకమైన పింఛన్‌ల పెంపును తొలిగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవైపు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును అందజేస్తూనే మరోవైపు స్థానికంగా చిన్నచిన్న సమావేశాలు నిర్వహించాలని సూచించింది. అందులో కీలక ప్రజాప్రతినిధులంతా భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం తరఫున, అలాగే పార్టీకి చెందిన ముఖ్యనాయకుల నుంచి గ్రామ, వార్డు స్థాయి వరకు నేతలంతా పాల్గొనాలని టీడీపీ అధిష్ఠానం ఆదేశించింది. తదనుగుణంగా సోమవారం జరిగే పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీకి చెందిన ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలంతా పాల్గొననున్నారు. జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ఉదయం ఆరు గంటలకు తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోనూ, అనంతరం 8 గంటలకు దర్శి మండలం రాజంపల్లిలోనూ పాల్గొననున్నారు. ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు వారివారి పరిధిలో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించుకున్నారు.



మంత్రి స్వామికి కృతజ్ఞత తెలుపుతున్న దివ్యాంగురాలు సుజాత



ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన నగర పంచాయతీ చైర్మన్, వైసీపీ కౌన్సిలర్లు

పదవులు ఔట్!

వైసీపీ నుంచి ఒక్కొక్కటిగా చేజారుతున్న వైనం
ఇప్పటికే సొసైటీల పీఐసీలు తొలగింపు
నామినేటెడ్ పోస్టులను వదులుకుంటే ఓకే... లేకుంటే తొలగింపు
మునిసిపాలిటీలు, మండల పరిషత్‌లపైనా టీడీపీ దృష్టి
గిద్దలూరు నగరపంచాయతీ అధికార పార్టీ వశం
జిల్లా పరిషత్‌పై ప్రత్యేక దృష్టి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

క్షేత్రస్థాయిలో కీలకమైన పదవులన్నీ ఒక్కొక్కటిగా వైసీపీ నుంచి చేజారిపోతున్నాయి. క్రమేపీ అవి టీడీపీ ఖాతాలో చేరుతున్నాయి. నామినేటెడ్ పదవులను కొందరు వైసీపీ నాయకులు స్వచ్ఛందంగా వదులుకోగా, మరికొందరు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వైసీపీ నాయకులకు కట్టబెట్టిన పదవులు ఊడిపోయాయి. మార్కెట్ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవులపై ప్రభుత్వం తాజాగా దృష్టి సారించింది. శాసనసభ్యులు వారి పరిధిలోని మండల పరిషత్‌లు, మునిసిపాలిటీలపై దృష్టి సారించారు. ఇప్పటికే గిద్దలూరు నగర పంచాయతీ టీడీపీ చేజిక్కగా మరికొన్ని మునిసిపాలిటీలలో రాజకీయ అలజడి ఆరంభమైంది.

సహకార పదవులకు చెల్లుచీటీ

వైసీపీ అధికారంలో ఉండగా సహకార సంఘాల ఎన్నికల జోలికి వెళ్ల లేదు. సెంట్రల్ బ్యాంకు పాలకమండలితోపాటు 174 సహకార సంఘాల పదవులను నామినేటెడ్ పద్ధతిలో వైసీపీ నాయకులకు కట్టబెట్టి ముందుకు సాగారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాగానే వేటువేసింది. సెంట్రల్ బ్యాంకు నుంచి సొసైటీల వరకు నాన్ అఫిషియల్ కమిటీల్లో ఉన్న వైసీపీ నాయకులను తొలగించి అధికారులను పర్సన్‌ఇన్‌చార్జిలుగా నియమించింది. దీంతో ఒక్కసారిగా కొన్నివందల మంది వైసీపీ నాయకులు పదవులు కోల్పోయారు.

రాజీనామా చేయని వారిని తొలగించేందుకు సిద్ధం

జగన్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో అనేక మందికి డైరెక్టరు, చైర్మన్ పదవులను కేటాయించారు. ఆ రకంగా మన జిల్లాలో ఆయా కార్పొరేషన్లకు చైర్మన్‌లు, డైరెక్టర్‌లుగా నియమితులైన వారు సుమారు 30మందికి పైగా ఉన్నారు. వీరిలో కొందరు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. కీలకమైన మార్కెట్ కమిటీల చైర్మన్‌లు ఇతర పాలకమండలి సభ్యులుగా కూడా వైసీపీ వారే ఉండగా వారిలో కొందరు రాజీనామాలు చేశారు. మరికొందరు ఎన్నికలకు ముందు, అతర్వాత టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లి పదవులను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు.

టీడీపీ చేతిలోకి గిద్దలూరు నగర పంచాయతీ!

గిద్దలూరు నగర పంచాయతీలో వైసీపీ చైర్మన్ తోపాటు ఎక్కువ మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. 20 మంది కౌన్సిలర్లు ఉన్న నగర పంచాయతీలో గత ఎన్నికల్లో టీడీపీ పక్షాన ముగ్గురు మాత్రమే గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికలకు ముం దు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ఆదివారం చైర్మన్, మరో ఐదుగురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో సైకిలెక్కారు. దీంతో కౌన్సిల్‌లో టీడీపీ సభ్యుల సంఖ్య 11కి చేరి ఆపార్టీకి మెజారిటీ లభించింది. కనిగిరిలోనూ ఇదే తరహా ఆలోచనతో ఎక్కువ మంది కౌన్సిలర్లు శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరయ్యారు. కొన్ని అవినీతి వ్యవహారాలపై ఎమ్మెల్యే ఉగ్ర దృష్టిసారించటంతో వైసీపీ కౌన్సిలర్లలో ఆందోళన ఆరంభమైనట్లు తెలుస్తోంది. మార్కాపురంలో కొందరు కౌన్సిలర్లు టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లారు. ఒంగోలులో ఎన్నికలకు ముందే నలుగురు కార్పొరేటర్లు టీడీపీలో చేరగా ఇప్పుడు చాలా మంది క్యూ కట్టారు. అద్దంకిలోనూ మంత్రి రవికుమార్ ఊ అంటే వైసీపీ కౌన్సిలర్లు మొత్తం పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. చీరాలలో వైసీపీలోని ఆమంచి వర్గం టీడీపీ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించే అవకాశం కనిపిస్తోంది.

తొందరపడ వద్దని టీడీపీ అధిష్ఠానం సూచన

టీడీపీ అగ్రనాయకత్వం ఈ విషయంలో తొందరపడవద్దని సూచిస్తున్నట్లు తెలిసింది. గత జగన్ ప్రభుత్వం ఎంపీపీలు, మునిసిపల్, జడ్పీ చైర్మన్ లాంటి పదవులకు పాలకమండలి ఏర్పడిన తర్వాత నాలుగు సంవత్సరాలపాటు అవిశ్వాస తీర్మానం పెట్టకూడదన్న నిబంధన విధించింది. దాన్ని మార్చాలంటే మంత్రి వర్గం ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. నాలుగేళ్ల నిబంధనను రెండేళ్లకు మారిస్తే అవిశ్వాస తీర్మానాలు పెట్టుకునేందుకు అవకాశం వస్తుంది. ఆవిధంగా ముందుకుపోతే మంచిదని టీడీపీలోని ముఖ్యనేతలు భావిస్తున్నారు. ఈలోపు వైసీపీ నుంచి కలిసి వచ్చే వారిని కలుపుకుని కొన్ని మండలాలను తమవశం చేసుకోవాలని కొందరు ఎమ్మెల్యేలు యోచిస్తున్నారు. దీంతో ఏరూపంలోనైనా రానున్న కొద్దిరోజు ల్లో మండల పరిషత్‌లు, జడ్పీ కూడా వైసీపీ చేజారే అవకాశం కనిపిస్తోంది.

జడ్పీపై ప్రత్యేక దృష్టి

జిల్లా పరిషత్ వైసీపీ చేతిలో ఉంది. చైర్‌పర్సన్ వెంకాయమ్మ కుమారుడు దర్శి ఎమ్మెల్యేగా కూడా గెలుపొందారు. ఎట్టిపరిస్థితుల్లో జడ్పీని కాపాడుకోవాలని ఆయన ముందుచూపుతో ఉన్నారు. అయితే టీడీపీ ముఖ్యనాయకులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలలో సుమారు 20 మంది జడ్పీటీసీ సభ్యులు టీడీపీ ఎమ్మెల్యేలకు టచ్‌లోకి వెళ్లారు. బూచేపల్లి ఎమ్మెల్యేగా ఉన్న దర్శిలో ఎన్నికలకు ముందే ఒకరు టీడీపీకి మద్దతు ప్రకటించగా, ప్రస్తుతం మరో ఇద్దరు గోడదూకేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

మృత్యుకుంట

● ప్రమాదవశాత్తు పడి ఇద్దరు విద్యార్థుల మృతి
● ఆంజనేయస్వామి నెల పొంగళ్లకు తాత ఇంటికి వచ్చి విగతజీవులైన చిన్నారులు
● తూర్పువీరాయపాలెంలో విషాదం ● కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు



చిన్నారుల మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు, బంధువులు

దర్శి, జూన్ 30 : దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందారు. బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తూర్పువీరాయపాలెంలో గత నెలలో ఆంజనేయస్వామి తిరునాళ్ల జరిగింది. సంప్రదాయం ప్రకారం నెల రోజులకు పొంగళ్లు పెట్టి మొక్కు తీర్చుకుంటారు. అందులోభాగంగా గ్రామంలో ఆదివారం నెల పొంగళ్ల ఉత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అందరూ బంధువులను పిలుచుకున్నారు. ఈ క్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన గర్నెపూడి ప్రసాద్ కుమార్తెలు, మనుమళ్లు కూడా గ్రామానికి చేరుకున్నారు. తాతయ్య ఇంటికి వచ్చిన పొదిలి మండలం ఏలూరుకు చెందిన దర్నాశి వీరమణికంఠ (10), అద్దంకి మండలం వేలమూరిపాడుకు చెందిన పులి రాఘవేంద్ర(10) ఆదివారం ఉదయం ఊరి పక్కనే ఉన్న వాగు వద్దకు బహిర్భూమికి వెళ్లారు. వాగులో నీటి అవసరాల కోసం కుంట తీయగా, అందులో సంవృద్ధిగా నీరు చేరింది. కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం కుంట వద్దకు వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తూ అందులో జారిపడ్డారు. అదేసమయంలో అక్కడికి వెళ్లిన మరో బాలుడు చూసి పరుగెత్తుకుంటూ గ్రామంలోకి చేరుకొని కుటుంబ సభ్యులకు విషయం చెప్పాడు. దీంతో వారు కుంటలోకి దిగి గాలింపు చేపట్టగా ఇద్దరి విద్యార్థుల మృతదేహాలు బయటపడ్డాయి. దీంతో వారి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి రోదన వర్ణణాతీతమైంది. గ్రామంలో తీవ్ర విషాదచాయలు నెలకొన్నాయి. మణికంఠ స్వగ్రామంలో ఆరవ తరగతి, రాఘవేంద్ర 5వ తరగతి చదువుతున్నారు. ఈ ఘటనతో గ్రామస్థులు నెల పొంగళ్లను సాదాసీదాగా నిర్వహించి పూర్తిచేశారు.

బాధితులను పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్

విద్యార్థుల మృతదేహాలను టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్ సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. దర్శి సీఐ షేక్ సమీముల్లా, ఎస్సై సుమన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేసున్నారు.

పోలీసులను ఆశ్రయిస్తున్న మైక్వేన్ బాధితులు

మూలాలను శోధిస్తున్న అధికారులు

లోపలి పేజీల్లో

ఏపీఈఏపీ సెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

● నేటి నుంచి ప్రక్రియ ప్రారంభం

ఒంగోలు (విద్య), జూన్ 30 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఈఏపీసెట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి.నవ్య విడుదల చేశారు. ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. 7వరకూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ఈనెల 4నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. 8నుంచి 12వతేదీ వరకూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న కళాశాలలకు ప్రాధాన్యతాక్రమంలో ఆప్షన్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈనెల 13న ఆప్షన్ల మార్పునకు అవకాశం కల్పించారు. 16న సీట్లు కేటాయిస్తారు. 17నుంచి 22 వరకు విద్యార్థుల కళాశాలల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. జూలై 19నుంచి తరగతులు ప్రారంభమవుతాయని షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

టీడీపీ నేత డాక్టర్ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో దర్శిలో నిర్వహణ
ఐదువేల మంది రోగులకు పరీక్షలు
సేవలందించిన 20 మంది డాక్టర్లు

దర్శి, జూన్ 30: దర్శిలో టీడీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు వైద్యం కోసం తరలివచ్చారు. గుంటూరు, నరసరావుపేటకు చెందిన 20 మంది డాక్టర్లు పాల్గొని సేవలందించారు. డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి వైద్య బృందం అన్నిరకాల వైద్య పరీక్షలు చేశారు. ఐదువేల మందికి పైగా పాల్గొని వైద్యం చేయించుకున్నారు. కేన్సర్ స్కానింగ్, అన్నిరకాల పరీక్షలతోపాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా మౌలిక సదుపాయాలు కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగానే దర్శిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.



ఉచిత వైద్య శిబిరానికి బారులు తీరిన రోగులకు (ఇన్‌సెట్లో) పరీక్షలు చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

మీ అందరి కృషి ఫలితమే నా విజయం!

ప్రాధాన్యతాక్రమంలో హామీల అమలు

టంగుటూరులో రెండో విడతలో అన్నక్యాంటీన్ ప్రారంభం

మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

టంగుటూరు, జూన్ 30 : మీ అందరి కృషి ఫలితమే నా విజయమని టీడీపీ కార్యకర్తల నుద్దేశించి రాష్ట్ర సాంఘిక సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం, గ్రామ సచివాలయాలు, వలంటీర్లశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టీడీపీ మండల సమావేశం టంగుటూరు మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ఇది కార్యకర్తల కష్టంతో ఏర్పడ్డ ప్రభుత్వం కనుక తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో పార్టీ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇదివరకు ఎన్నడూ రానన్ని ఓట్లు ఈ సారి అనంతవరం, జయవరంలో వచ్చాయని, ఈగ్రామాల్లో తెలుగుదేశం పార్టీపై వ్యతిరేక పార్టీలకు ప్రతిసారి వచ్చే మెజార్టీ భారీ స్థాయిలో తగ్గిందన్నారు. ఈగ్రామాల్లోని ఫలితం చూసే విజయం టీడీపీ దేనని ఢంకా బజాయించానని స్వామి అన్నారు. సమస్యలు ప్రతి గ్రామంలో ఉంటాయని, వాటి తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొండపి నియోజకవర్గంలో టీడీపీ అధినాయకులు దామచర్ల సత్య, పూర్ణచంద్రరావు నిత్యం అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఎన్నికలలో చెప్పిన్నట్లుగానే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన మాటకు తలొగ్గి మెగా డీఎస్సీ ప్రకటించారని, 6,300 ఉపాధ్యాయ ఖాళీలను ప్రకటించి ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించుకున్నారని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచి, అలాగే చెప్పిన మాటకు కట్టుబడి ఏప్రిల్ నెల నుంచి పెంచిన పెన్షన్ బకాయి కలిపి మొత్తం రూ.7వేలు సోమవారం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న టీడీపీ ప్రభుత్వం

నెల తిరక్కుండానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని మంత్రి అన్నారు. పెన్షన్లను తొలి నుంచి పెంచుతున్న ఘనత చంద్రబాబుదేనని, బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ అన్న మాటకు కట్టుబడి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సోమవారం గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను ప్రచారం చేసుకోవలసిన బాధ్యత మనమీదనే ఉందన్నారు. అందుకే నేటి పెన్షన్ల పంపిణీలో టీడీపీ నాయకులు, కార్యకర్తలంతా పాల్గొనాలని సూచించారు. కొండపి మండలం జాళ్లపాలెంలో టీడీపీ నాయకుని భార్యకు జబ్బుజేస్తే ప్రతి నెలా ప్రత్యేక పెన్షన్ ఇచ్చారని, అదే ఆమె మృతి చెంది 7నెలలు పూర్తి అయ్యాక కూడా పెన్షన్ వస్తూనే ఉందని, ఈ7 నెలల పెన్షన్ ఏమయిందని మంత్రి ప్రశ్నించారు? గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్లకు ఒక్క పైసా కూడా వైసీపీ ప్రభుత్వం బిల్లు చెల్లించలేదని, ఆ పెండింగ్ బిల్లులన్నీ నేటి ప్రభుత్వం చెల్లించి తీరుతుందని మంత్రి తేల్చి చెప్పారు. టంగుటూరులోనూ రెండవ విడతలో అన్న క్యాంటిన్ ప్రారంభిస్తామని మంత్రి స్వామి చెప్పారు. సమావేశంలో సర్పంచ్ మద్దిరాల మమత, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, పార్టీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకుడు ధర్నాసి బ్రహ్మానందం, మహిళా నాయకులు తోకల భారతి, శ్రీదేవి, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వామి మంత్రిగా తొలిసారి టంగుటూరులో ఏర్పాటు చేసిన సమావేశం కావడంతో అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు

మార్కాపురంలో 6న జిల్లా కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్లు

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఐవీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌కార్డులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మంత్రులను కలిసి వివరించినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన యాక్సిడెంటల్ పాలసీని పునరుద్ధరించేందుకు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అనంతరం యూనియన్ మహాసభకు ముందు జిల్లా కమిటీ ఎన్నికల నిర్వహించేందుకు నిర్ణయించారు. జూలై 6,7వ తేదీల్లో మార్కాపురంలో ఎన్నికలు నిర్వహించాలని, 6న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అవసరమైతే 7న ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు.

అన్నక్యాంటీన్లకు తెలుగుమహిళ ఆర్థికసాయం

● అభినందించిన ఎమ్మెల్యే దామచర్ల



ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దంపతులకు నగదును అందజేస్తున్న విజయలక్ష్మి

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 30: పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించనున్న అన్నక్యాంటిన్ల కోసం ఒంగోలుకు చెందిన తెలుగుమహిళ చెరుకూరి విజయలక్ష్మి దాతృత్వం చాటారు. తన వంతుగా రూ.లక్ష సహాయాన్ని ఆదివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సతీమణి నాగసత్యలతకు ఆమె అందజేశారు. అన్న క్యాంటీన్లను తిరిగి ఏర్పాటు చేయడంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని విజయలక్ష్మి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ విజయలక్ష్మి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని అభినందించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పునఃప్రారంభం కానున్న అన్నక్యాంటిన్లు పేద వారి ఆకలి తీరుస్తాయని, అందుకోసం అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ మలగా రమేష్, కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్‌కుమార్, టీడీపీ నాయకులు ఎద్దు శశికాంత్‌భూషణ్, బందారు మదన్, గోరంట్ల శ్రీనివాసరావు, న్యాయవాది పర్చూరి బాబ్జి పాల్గొన్నారు.

4న విద్యాసంస్థల బంద్

● విద్యార్థి సంఘాల నాయకుల పిలుపు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30 : నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ జూలై 4వతేదీన జరిగే దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఆదివారం ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో వారు బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్‌లు మాట్లాడుతూ వన్ నేషన్- వన్‌ఎగ్జామ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్పకూలిందన్నారు. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వ చేతుల్లోకి తీసుకొని రాష్ట్రాల హక్కులను బలహీనపరిచి ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో ఉందని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. ఎన్టీఏ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలపై జరిగే బంద్‌లో విద్యార్థులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి మహిళల పాదయాత్రకు సంఘీభావం



మద్దిరాలపాడులో సంఘీభావం తెలియజేస్తున్న శ్రేణులు



ఒంగోలులో మహిళా రైతులకు స్వాగతం పలుకుతున్న నాయకులు

నాగులుప్పలపాడు, జూన్ 30 : రాజధాని ఐక్య కార్యచరణ సమితి చేపట్టిన అమరావతి కృతజ్ఞత పాదయాత్ర ఆదివారం నాగులుప్పలపాడుకు చేరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలుపొంది సీఎం చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి పనులను వేగవంతం చేయడంతో ఆ ప్రాంత మహిళలు అమరావతి రక్షణ ఆంధ్రప్రదేశ్ సంరక్షణ పేరుతో తిరుపతికి చేపట్టిన కృతజ్ఞత పాదయాత్రకు నాగులుప్పలపాడు, మద్దిరాలపాడులోని తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికి తమ సంఘీభావం తెలియజేశారు. పాదయాత్ర బృందానికి ఆతిథ్యం అందించారు. తొలుత ఆయా గ్రామాల్లోని దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుమ్మడి సాయిబాబా, పెనుబోతు సునీల్, తాళ్ళూరి కృష్ణమూర్తి, తాళ్ళూరి ఆంజనేయులు, మద్దిరాలపాడు సర్పంచ్ స్వర్ణ అనురాధ, కిరణ్, మారెళ్ళ వెంకట్రావు, మారెళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఒంగోలులో..

ఒంగోలు(కార్పొరేషన్): అమరావతి మహిళా రైతులకు ఒంగోలుకు చెందిన టీడీపీ శ్రేణులు సంఘీభావం తెలిపారు. అమరావతి నుంచి తిరుమల వరకు వారు చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఒంగోలు చేరుకుంది. ఈ సందర్భంగా రైతులకు స్వాగతం పలికారు. మాజీ ఏఎంసీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు ఆర్.పద్మజ, పార్లమెంట్ కార్యదర్శి గంగవరపు పద్మ, నగర అధ్యక్షురాలు పి.సునీత, భైరపునేని సన్ని, చౌదరి, నరసింహారావు, 36 డివిజన్‌కు చెందిన మండవ మురళీకృష్ణ, దాయినేని ధర్మ, నల్లూరి ప్రదీప్ వారికి స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

చెస్ చాంపియనషిప్ విజేతలు వీరే



విజేతలతో నిర్వాహకులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: అండర్-19 జిల్లాస్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం కొప్పోలులోని నెక్ట్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూలులో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో కె.వెంకటేష్, షఫీజ్‌సయ్యద్, టి.రామిశెట్టి, ఎం.రామనవీనజస్వంత్, అలాగే బాలికల విభాగంలో కె.వేదశ్రీ, జె.నవ్యశ్రీవల్లి, ఎం.దేవిప్రవన్ని, కె.సాయిశ్రేష్ఠ విజేతలుగా నిలిచారు. వీరు ఈనెల 18,19వ తేదీల్లో నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్‌కే.అబ్దుల్‌నబీ తెలిపారు. కార్యక్రమంలో ఆర్బిటర్‌గా బి.సుకాంత్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మృతదేహం లభ్యం

కురిచేడు, జూన్ 30: పెద్దవరం గ్రామ సమీపంలో కుళ్లిపోయిన మృతదేహం ఆదివారం వెలుగుచూసింది. ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించి వివరాలను సేకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐనవోలు లక్ష్మయ్య (55) పదిహేను రోజుల కిందట కురిచేడు మండలానికి వచ్చి కనపడకుండా పోయారు. అప్పటి నుంచి కుటుంబసభ్యులు అతని కోసం వెతుకుతున్నారు. ఆదివారం ఉదయం గేదెల కాపరులకు మృతదేహం కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని దర్శి సీహెచ్‌సీ వైద్యశాలకు పోస్టుమార్టంకు తరలించారు.

నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి కోటేశ్వరరావు

● జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి



కోటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ఆదిలక్ష్మి తదితరులు

కొండపి,జూన్ 30: కొండపి గ్రంథపాలకుడిగా బత్తుల కోటేశ్వరరావు ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఉద్యోగ విరమణ చేసే వరకు నిబద్ధతతో, వృత్తి పట్ల అంకితభావంతో పనిచేశారని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అన్నారు. కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా కొండపిలోని గ్రంథాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం కోటేశ్వరరావు ఎలా ఉన్నారో ఇప్పుడూ అలానే ఉన్నారన్నారు. పేదల పట్ల పాపభీతితో కోటేశ్వరరావు ఉండేవాడన్నారు. సన్మాన గ్రహీత కోటేశ్వరరావు మాట్లాడుతూ తన తల్లితండ్రులతోపాటు సంస్థకు, ఉన్నతాధికారులకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఉద్యోగ విరమణ చేసిన రోజు వరకు పనిచేశానన్నారు. జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎ. ప్రసాదరావు, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ, డీఎస్‌వో సీహెచ్. శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు, రజనీకుమారి దంపతులను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం అనుపమ, నాయకులు ఆరికట్ల కోట్లింగయ్య, నన్నూరి సుబ్బరామయ్య, పోకూరి కోటేశ్వరరావు కొల్లూరి హరిబాబు, ఉపాధ్యాయులు ఎల్.వి. ప్రసాద్, చిలంకూరి చంద్రశేఖర్, సీహెచ్.ఆంజనేయులు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో కలుషిత నీరు సరఫరా

దుర్వాసన వెదజల్లుతున్నవైనం ● వైసీపీ పాలకుల నిర్లక్ష్యంతో ఎండిన చెరువులు ● ఇబ్బందిపడుతున్నగ్రామస్థులు



ఫిల్టర్‌బెడ్‌లో పాచిపట్టి ఉన్న నీరు



కొళాయిల ద్వారా వస్తున్న కలుషిత నీరు

నాగులుప్పలపాడు, జూన్ 30: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పింది. ప్రజా సమస్యలను గాలికొదిలేసింది. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైంది. దీంతో గ్రామాల్లో పలు సమస్యలతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా మండలంలోని ఉప్పుగుండూరు పంచాయతీలో మంచినీటి సమస్య వేధిస్తోంది. కలుషిత జలాలు సరఫరా చేస్తుండడంతో గ్రామస్థులు ఇబ్బందిపడుతున్నారు. మండలంలోనే ఉప్పుగుండూరు వ్యాపార కేంద్రంగా విస్తరించింది. సుమారు 20 గ్రామాలకు పైగా ప్రజలు అక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఐదు సార్లు ఉత్తమ పంచాయతీ అవార్డులను సైతం అందుకుంది. అయితే ఇలాంటి పంచాయతీకి ఇప్పుడు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.

మంచినీటి కోసం తంటా..

ఉప్పుగుండూరులో సుమారు 15 వేల జనాభా నివసిస్తుంటారు. గ్రామానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఊరి మధ్యలో రెండు ఊర చెరువులు ఉన్నాయి. వాటికి గుండ్లకమ్మ కాలువల ద్వారా, వర్షపు నీటిని కాలువలతో నింపుకునే అవకాశం ఉంది. రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు, తాగునీటి పథకాలు, ఫిల్టర్ బెడ్లు, సంపులు ఉన్నాయి. నిత్యం చెరువులో నీటిని రక్షిత నీటిని పైపులైనుల ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్నారు. అయితే గత వైసీపీ పాలనలో ముందు చూపు లేని పాలకులు చెరువుకు నీటిని నింపుకోలేక విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తీరా వేసవి కాలం రావడంతో చెరువులోని ఉన్న కాస్త నీరు అడుగంటి పోయింది. ఉన్న నీరు దుర్వాసన వస్తుండగా, అదే నీటిని అంతంత మాత్రంగా బ్లీచింగ్ కలిపి గత రెండు నెలల నుంచి మూడు రోజులకు ఒక్కసారి కలుషిత నీటినే అందిస్తున్నారు. దీనికితోడు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలోని పలు ప్రాంతాల్లోని తాగునీటి బావులను శుభ్రం చేయకపోవడంతో అందులో నీరు సైతం దుర్వాసన వస్తున్నది. దీంతో ఆ నీటినే ఇప్పుడు వాడుకుంటూ రోగాలు వ్యాప్తి చెందుతాయని ఆందోళనలో గ్రామస్థులు ఉన్నారు.

సర్పంచ్, కార్యదర్శి మధ్య విభేదాలు..

గ్రామ పంచాయతీ సర్పంచ్ దేవరకొండ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి హరిబాబు మధ్య సమన్వయలోపం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నీటి సమస్య ముంచుకొచ్చిందని గ్రామస్థులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అవీ..ఇవీ..

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఒంగోలు(విద్య), జూన్ 30: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సేవలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. ఆదివారం అమరావతిలో సీఎంను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల వల్ల నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసు రెగ్యులరైజేషన్ ప్రక్రియను పునరుద్ధరించాలని, కాంట్రాక్టు లెక్చరర్ల సేవలను రెన్యువల్ చేయాలని కోరారు. మే 1 నుంచి రెన్యువల్ ఉత్తర్వులు వెలువడాల్సి ఉండగా జూన్ మాసం ముగిసినా నేటికి ఉత్తర్వులు రాలేదని, వెంటనే ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లాలో 3.6 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు జల్లులు పడ్డాయి. ఆదివారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 3.6 మి.మీ వర్షపాతం నమోదైంది. తాళ్ళూరులో 24.2, జరుగుమల్లి 21.4, నాగులుప్పలపాడు 16.0, మద్దిపాడు 12.4, ఒంగోలు 11.2, తర్లుబాడు 11.2 మి.మీ వాన పడింది. మరో ఏడేనిమిది మండ లాల్లో కొద్దిపాటి జల్లులు పడ్డాయి.

పీజీసెట్ ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థి స్టేట్ ఫస్ట్

ఒంగోలు(విద్య), జూన్ 30: పీజీసెట్ ఫలితాల్లో ఒంగోలులోని శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక ర్యాంకులు సాధించారు. పలకిటి ముఖేష్ 87 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకును సాధించారు. కాలే వెంకోజీరావు 80 మార్కులతో 14వ ర్యాంకు సాధించగా, వెలమకన్ని వెంకటసాయిసత్యలత రాష్ట్ర 20వ ర్యాంకు, ఎస్‌కే.తస్మిన్‌భాను 24వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ఒకే కళాశాల నుంచి పీజీసెట్ ఫలితాల్లో టాప్ 30లోపు నలుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారన్నారు. డిగ్రీతో పాటు విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా 775 మంది విద్యార్థులకు ఉద్యోగాలు అందించిన సంస్థ శ్రీహర్షిణి విద్యా సంస్థ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పీజీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థి జేఏసీ నేతల శుభాకాంక్షలు

ఒంగోలు(కలెక్టరేట), జూన్ 30: కలెక్టర్ తమిమ్ అన్సారియాను ఆదివారం ఒంగోలులో విద్యార్థి జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు బొకేను అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, రెబ్బవరపు ప్రేమ్‌కుమార్, శ్రీకృష్ణ, సూర్య, ప్రకాష్, రాము, సురేష్, సాయి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం



స్వామివారి కల్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని కొప్పోలులో ఆదివారం శ్రీగోపాలకృష్ణ మందిర ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గోపాలకృష్ణ స్వామికి ప్రత్యేక పూజలతో పాటు రుక్మిణి, సత్యభామలతో కల్యాణోత్సవం అర్చకులు వరాంకుశం ప్రసాద్ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు బాపట్ల కొండయ్య, ఉప్పుటూరి నాగేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, కోనంకి చిరంజీవి, యాదాల పవన్‌కుమార్. మోడబోయిన శ్రీనివాసులు, కొప్పుల హనుమాన్, యాదాల రామాంజనేయులు, బొట్టు సుబ్బాయమ్మ, ఆవుల గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

చెరువుకట్టపై చిల్లచెట్ల తొలగింపు



పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు, జూన్ 30 : ఉప్పుగుండూరులోని తాగునీటి చెరువు కట్టపై పెరిగిన చిట్లచెట్లను తొలగించే పనులను దేవదాయశాఖ అధికారులు ప్రారంభించారు. గ్రామంలోని ఊరచెరువు కట్టపై పిచ్చి చెట్లు పెరిగి చెరువు నీరు కలుషితం అవుతున్న నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు దేవదాయశాఖ ఈవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు ఆదివారం చెరువుకట్టపై ఉన్న చిల్లచెట్లను ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించే పనులను చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనగాల శ్రీనివాసరావు, తెలగతోటి జాన్సన్, నల్లూరి భాస్కర్, జనసేన నాయకులు పెంట్యాల కోటేశ్వరరావు, పెంట్యాల శ్రీనివాసరావు, వార్డు మెంబర్ అత్తంటి కోటేశ్వరరావు, దేవదాయశాఖ సిబ్బంది వేణు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరు విద్యార్థికి గోల్డ్ మెడల్



సంకల్ప్‌కు గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

నాగులుప్పలపాడు, జూన్ 30: యువత ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగి విజయం సాధించాలని వాసవీ ఫౌండేషన్ గవర్నర్ కౌన్సిల్ ఛైర్మన్ రమేష్ గెల్లి సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పరిధిలోని వివిధ పరీక్షల్లో వెయ్యిలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బ్యాంక్ మాన్ చాప్టర్ అసోసియేషన్ హైదరాబాద్‌లోని వాసవీ సేవా కేంద్రంలో గోల్డ్ మెడల్స్ ప్రదానోత్స కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన గాదంశెట్టి సంకల్ప్ ఇటీవలఆంధ్రప్రదేశ్‌లో విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో 406 ర్యాక్ సాధించడంతో బ్యాంక్ మాన్ చాప్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీ.రమణయ్య, ఫౌండేషన్ కౌన్సిల్ ఛైర్మన్ రమేష్ గెల్లి, ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఉప్పల ప్రసాద్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ ప్రదానం చేశారు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

లాసెట్‌లో 721వ ర్యాంకు



మధురిమ

ఒంగోలు(విద్య), జూన్ 30 : లాసెట్ ఫలితాల్లో ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా ఒంగోలుకు చెందిన సాధారణ విద్యార్థిని మధురిమ రాష్ట్ర స్థాయిలో 721వ ర్యాంకు సాధించారు. స్థానిక చైతన్య మహిళా జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన మధురిమ ఎటువంటి శిక్షణ లేకుండా ఐసెట్‌లో 721వ ర్యాంకు సాధించడం విశేషం. ఐదు సంవత్సరాల లా కోర్సు పూర్తి చేసి భవిష్యత్‌లో న్యాయమూర్తి కావాలన్నది తన ఆకాంక్ష అని ఆమె తెలిపారు. స్థానిక పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో లా కోర్సు చేయాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ఒంగోలు(క్రైం), జూన్30: పోలీసుశాఖలో సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పలువురు అధికారులు, సిబ్బందిని ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ ఘనంగా సత్కరించారు. ఆదివారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగవిరమణ చేసిన నలుగురు ఎస్సైలు, ఒక ఏఎస్సై, ఒక హోంగార్డులను ఎస్పీ శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉద్యోగ విరమణ చేసిన వారిలో ఎస్సైలు ఎం.శారకుమారి, కేవీ.నరసరాజు, ఎస్.కమాలకర్, జి.కృష్ణయ్య, ఏఎస్సై కె.సుబ్బారావు, హోంగార్డు కె.రవీంద్రబాబులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ భీమానాయక్, సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో టీడీపీ కార్యకర్తలు పాల్గొనాలి

మద్దిపాడు, జూన్ 30: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనుందని, ఆయా కార్యక్రమాల్లో టీడీపీ కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వృద్ధులు, ఒంటిరి మహిళలు, దివ్యాంగులకు, డప్పు కళాకారులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ పెన్షన్ పంపిణీ జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తాం

- 100రోజుల్లో గుంతలు లేని రోడ్లు
- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి స్వామి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి స్వామి

సింగరాయకొండ, జూన్ 30 : దేశ చరిత్రలోనే గొప్ప విజయాన్ని సాధించిన టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తుందని, మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను అన్నింటిని అమలు చేస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొండపి చరిత్రలో గొప్పవిజయాన్ని అందించినందుకు, నియోజకవర్గంలో సింగరాయకొండ మండలంలో 6,332 అత్యధిక మెజారిటీ ఇచ్చినందుకు టీడీపీ నాయకులు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కృషి, దామచర్ల పూర్ణచంద్రరావు, సత్య ప్రోత్సాహం వలనే మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఇప్పుడు చంద్రబాబునాయుడు కేబినెట్‌లో మంత్రిగా అవకాశం లభించిందన్నారు. ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో వరుసగా మూడుసార్లు గెలిపించిన ఘనత కొండపి ప్రజలకే దక్కుతుందన్నారు. సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో 1,2 తేదీల్లో నూటికి నూరుశాతం పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఏఒక్క పింఛన్‌ను కూడా ఆపొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని స్వామి వెల్లడించారు. త్వరలోనే కొత్తరేషన్ కార్డులు మంజూరు చేస్తామని, అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీలలో అర్హులైన వారికి 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని తెలిపారు.న్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కాంట్రాక్ట్ పనులు చేసి బిల్లులు నిలిచిపోయిన వారికి బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నాయకులపై అక్రమంగా నమోదు చేసిన రౌడీషీట్లను, కేసులను తొలిగిస్తామని హామీ ఇచ్చారు. విలేకరులపై పెట్టిన తప్పుడు కేసులను కూడా ఎత్తివేస్తామన్నారు. 100 రోజుల్లో గుంతలపడిన రోడ్లను మరమ్మతులు చేయిస్తామన్నారు. మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని స్వామి హామీ ఇచ్చారు. అనంతరం ప్రజల నుంచి ఆర్జీలు మంత్రి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, నేతలు చీమకుర్తి కృష్ణ, షేక్ సంధానీబాషా, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, చిగురుపాటి గిరి, చంటి, మాధవరావు, మించల బ్రహ్మయ్య, గుదే వెంకటేశ్వర్లు, కొత్తూరి రంగనాయకులు, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, మందలపు గాంధీచౌదరి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా..

ఎం.నిడమలూరు(టంగుటూరు): ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న వ్యక్తి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని, ఆయనతో కలసి చర్చించి ఉపాధ్యాయులు పెండింగ్ సమ్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని ఎం.నిడమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయుడు తాటికొండ వెంకటశేషయ్య ఉద్యోగ విరమణ సభ ఆదివారం జరిగింది. స్థానిక జడ్‌పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన ఈవేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి స్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బందుల పాలయ్యారని, వారికి ఆనాటి దినాలు చీకటిరోజులని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు అలాంటి పరిస్థితులు రాకుండా చూసుకుంటామన్నారు. అనంతరం వెంకటశేషయ్య దంపతులను ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఎంఈవో-2 బాలాజీ, నాగులుప్పలపాడు ఎంఈవో ఈమని రమణయ్య, చీమకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వీరాస్వామి, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ సీనియర్ నేత బెజవాడ వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, యూటీఎఫ్ నాయకుడు దామచర్ల శ్రీధర్, పొందూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఆనంద్, ఎంపీటీసీ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కాకుమాని రమణయ్య, బెజవాడ శివయ్య, తలపనేని మాధవ, కటారి కోటయ్య, కాకుమాని శ్రీకాంత్, కొత్తపల్లి వెంకయ్య పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న రామారావు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం సైన్స్‌కు, శాస్త్రీయ దృక్పథం వ్యాప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు పేర్కొన్నారు. ఒంగోలులోని పీవీఆర్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం జేవీవీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మండ్లా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ సలహాదారులు ఏవీ.పుల్లారావు మాట్లాడుతూ సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పరిశోధనల పట్ల ఆసక్తి కలిగించే విద్యా విధానం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వి.మా లకొండారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో జూలై 4నుంచి 11వ తేదీ వరకు సభ్యత్వ నమోదు, 31లోపు మండల వార్షిక సభలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో నాయకులు తిరుపతయ్య, యు.వెంకట్రావు, నల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ఎండీ.రఫీ, ఎస్‌వీ.రంగారెడ్డి, షేక్ బషీరున్నీషాబేగం, జడ్.రమణయ్య, ఎన్‌టీ.వెంకటేష్, బి.దేవప్రసాద్ పాల్గొన్నారు.

బాబోయ్..పెట్రోలు దొంగలు..!

- నగరంలో వాహనదారుల ఆందోళన

ఒంగోలు(క్రైం), జూన్ 30: ఒంగోలు నగరంలో పెట్రోలు దొంగలు పేట్రేగిపోతున్నారు. రాత్రులు రోడ్లపై పార్కు చేసిన బైక్‌ల పైపులు కోసి పెట్రోలు దొంగిలిస్తున్నారు. గడచిన శనివారం అర్ధరాత్రి స్థానిక కాకతీయనగర్‌లో 11 బైక్‌ల్లోని పెట్రోలు దొంగిలించి దుండగులు పరారీ అయ్యారు. బకెట్లు తెచ్చుకొని మరీ చోరీలకు పాల్పడుతున్నారు. తెల్లవారి లేచి బైక్ స్టార్ట్ చేద్దామంటే పెట్రోలు ఉండకపోగా పైపును కూడా కోసి ఉండటంతో ద్విచక్రవాహనదారులు గొల్లుమంటున్నారు. ఈ విషయం అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న టూటౌన్ సీఐ జగదీష్ దృష్టికి బాధితులు తీసుకెళ్లారు. విచారణ చేస్తామని సీఐ హామీ ఇచ్చారని బాధితులు పేర్కొన్నారు.

అధ్వానంగా కామేపల్లి రోడ్డు



గోతులమయమైన ఆర్‌అండ్‌బీ రోడ్డు

కొండపి,జూన్30: కొండపి నుంచి కామేపల్లి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు కట్టావారిపాలెం నుంచి కామేపల్లి వరకు దాదాపు 8 కిలోమీటర్లు గోతులమయంగా తయారైంది. ప్రధానంగా కట్టావారిపాలెం నుంచి నేతివారిపాలెం వరకు, అక్కడ నుంచి కామేపల్లి వరకు రోడ్డులో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. గోతుల కారణంగా వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మధ్యలో, రెండు వైపులా గోతులు ఏర్పడటంతో రాకపోకలు సాగించే వాహనదారులు ఎదురెదురుగా వెళ్లి తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. కామేపల్లిలో ప్రసిద్ధి చెందిన పోలేరమ్మ ఆలయం ఉంది. అమ్మవారి దర్శనానికి భక్తులు మంగళ, శుక్ర, ఆదివారాలు ఎక్కువగా వస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి భారీ, ద్విచక్ర వాహనాల్లో వస్తుంటారు. రోడ్డు అధ్వానంగా, గోతులమయంగా ఉండటంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గోతులు పూడ్చించి, రోడ్డుకు మరమ్మతులు చేయాలని భక్తులు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

మంత్రికి దివ్యాంగురాలి కృతజ్ఞతలు

టంగుటూరు, జూన్ 30 : మండల టీడీపీ సమావేశంలో పాల్గొనేందుకు ఆదివారం టంగుటూరు వచ్చిన మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి దివ్యాంగురాలు తులసిసుజాత కలిసి అభినందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా చెప్పినట్లే దివ్యాంగులతో సహా అందరి పెన్షన్లు పెంచినందుకు ఆమె మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి ఆమెకు హామీ ఇచ్చారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

తాళ్లూరు, జూన్ 30 : తాళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన నల్లూరి శ్రావణి(20) కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. కాలనీకి చెందిన నల్లూరి యోసోబుకు అదే కాలనీకి చెందిన కె.నాగేశ్వరరావు కుమార్తె శ్రావణితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు సంతానం. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో రెండేళ్లుగా భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద ఉంటున్నది. ఇద్దరి మధ్య సమస్యలు పరిష్కారం కాకపోవటం, కుటుంబం గురించి ఆలోచిస్తూ ఆందోళన చెందుతూ ఉండేది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 25వ తేదీ ఉదయం ఎలుకల మందును కూల్ డ్రింక్స్‌లో కలుపుకుని తాగింది. వెంటనే తాళ్లూరు పీహెచ్‌సీకి తీసుకెళ్లగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం 108వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఒంగోలు రిమ్స్ వైద్యులు ఇచ్చిన మరణ సమాచారం మేరకు హెచ్‌సీ ఎం.రమేష్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల చొరవతో సద్దుమణిగిన వివాదం

శ్రావణి మృతదేహాన్ని యోసోబు కుటుంబీకులు తమ సొంత ఇంటి వద్ద కాకుండా పాముల కాలనీవాసుల సమీప స్థలంతో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసుల చొరవతో వివాదం సద్దుమణిగింది. ఎస్సీ కాలనీలో రెండు ఇళ్లు ఉండగా, తమ కాలనీ సమీపాన గల స్థలం వద్ద ఏర్పాట్లు చేయటమేమిటని ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం జరిగి ఘర్షణకు దారితీసింది. పాములకాలనీవాసులు ఎస్సై విజయకుమార్, ఏఎస్సై మోహన్‌రావుల వద్దకు వెళ్లి ఆ స్థలం ప్రస్తుతం వివాదంలో ఉందని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అక్కడ యోసోబు కుటుంబీకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా చూడాలని విన్నవించారు. పోలీసులు మృతదేహం వచ్చిన సమయంలో అక్కడే ఉండి, వివాదాస్పద స్థలంలో కాకుండా యోసోబు కుటుంబీకులతో మాట్లాడి వారి ఇంటి వద్దకు తరలింపజేశారు. పోలీసుల చొరవతో సమస్య సద్దుమణిగింది.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు



బండ లాగుతున్న ఎడ్లు

పామూరు, జూన్ 30: మండలంలోని కమ్మవారిపాలెం, రఘునాధపురం గ్రామాల్లో గల శ్రీఅచ్చమాంబతల్లి పేరంటాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగాయి. సాయంత్రం నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలకు 6 ఎడ్ల జతలు పాల్గొన్నాయి, నంద్యాల జిల్లాకు చెందిన బాలరాజు ఎడ్లజత 1500 అడుగులు లాగి ప్రథమస్థాయిలో నిలవగా రూ.40 వేలు అందజేశారు. ద్వితీయస్థాయిలో వచ్చిన జమ్మునాడికి చెందిన గురివిరెడ్డి ఎడ్లజతకు రూ.30వేలు, తృతీయ స్థానంలో వచ్చిన బల్లికురవకు చెందిన పావులూరి వీరాస్వామి చౌదరికి చెందిన ఎడ్ల జతకు రూ.20 వేలు యజమానులకు అందజేశారు. నాలుగో స్థానంలో నిలిచిన టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావుకు చెందిన ఎడ్లజతకు రూ.15వేలు, ఐదో స్థానంలో వచ్చిన వీరాస్వామికి చెందిన ఎడ్లజతకు రూ.10వేల యజమానులకు అందజేశారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, అధ్యక్షుడు అడుసుమల్లి నరసింహులు, డి.యోగానంద్, డి.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని అలవరుచుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 30: యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకుని దేశ ఉన్నతికి కృషి చేయాలని శివసేవక్ శివకరణ్ అన్నారు. సనా తన ధర్మ పరిరక్షణ కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేప ట్టిన ఆయన ఆదివారం మార్కాపురం చేరుకున్నారు. జాతీయ ప్రచారక్ పేట్రియా ట్ చీఫ్ ఆఫ్ చాంపియన్ శివసేవక్ శివకరణ్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను 2022 మార్చి 25న ఉత్తరప్రదేశ్‌లోని తన స్వగ్రామం ఫతేపూర్‌లో యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. సమావేశంలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే మెగా వైద్యశిబిరం

భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు • టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





శిబిరంలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మి, వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ లలిత్‌సాగర్

దర్శి, జూన్ 30: ప్రజాసేవలో భాగంగానే దర్శిలో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు టీడీపీ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన శుభసందర్భంగా ఒక మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం నిస్వార్థ సేవలందిస్తామన్నారు. అందులో భాగంగానే డాక్టర్స్ డేను పురస్కరించుకొని రాజకీయాలకతీతంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 20 మంది డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, బొట్ల కోటేశ్వరరావు, దారం సుబ్బారావు, కె.చంద్రశేఖర్, ఎం.శోభారాణి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఒంగోలు సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్, ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఆలూరి ప్రభాకర్‌రావు, యూఎస్‌ఏలో వైద్యురాలిగా పని చేస్తున్న ఆయన కుమార్తె డాక్టర్ కవితాచౌదరి, ఆమె కుమార్తె డాక్టర్ శ్రీలేఖ చౌదరి కూడా ఇక్కడకు వచ్చి వైద్యశిబిరంలో రోగులకు సేవలందించారు. భోజనం, మజ్జిగ, మంచినీరు నిరంతరం సరఫరా చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా దర్శిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించటం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించటంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

6న మాక్ వెబ్ కౌన్సిలింగ్



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న న్యామతుల్లాబాషా

ఒంగోలు(కల్చరల్),జూన్ 30: ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థుల కోసం ఈ నెల 6వ తేదీన మాక్ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఒంగోలులోని బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత న్యామతుల్లాబాషా తెలిపారు. శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒంగోలు నగరం గుంటూరురోడ్డులో ఉన్న ఏ 1 ఫంక్షన్ హాలులో ప్రత్యేక మాక్ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఆదివారం స్థానిక బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితర ప్రముఖులు పాల్గొంటారన్నారు. అదేవిధంగా ప్రముఖ యూనివర్సిటీల, ఇంజనీరింగ్ కాలేజ్‌లు వైస్ చాన్సులర్లు, ప్రొఫెసర్లు పాల్గొని విద్యార్థులకు అవసరమైన సూచనలు ఇస్తారని పేర్కొన్నారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహారా, కోర్సు కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆకీల్, ఈవెంట్ మేనేజర్ నాగార్జున పాల్గొన్నారు.

నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ల నియామకం

- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30 : జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ స్కీం పంపిణీని పర్యవేక్షించేందుకు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గాలకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్‌ఆర్‌యూనిట్ మార్కాపురం ఎంవీ.సత్యనారాయణ(వైపాలెం), ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఎంవీఎస్.లోకేశ్వరరావు(దర్శి), కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వరకుమార్(సంతనూతలపాడు), ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి జీవీ.సుబ్బారెడ్డి(ఒంగోలు) నియోజకవర్గాలకు నియమించారు. విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎ.కుమార్(కొండపి), మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా(మార్కాపురం), కంభం ఆర్‌ఆర్‌యూనిట్ ఎస్‌డీసీ డి.నాగజ్యోతి(గిద్దలూరు), కనిగిరి ఆర్డీవో పి.జాన్‌ఇర్విన్(కనిగిరి)ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పోలీసులను ఆశ్రయిస్తున్న 'మైక్వేన్' బాధితులు

- మూలాలపై శోధన

మార్కాపురం, జూన్ 30: ఒకటికి ఏడు రెట్లు డబ్బులు వస్తాయనే ఆశతో మైక్వేన్ ఎర్నింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టిన వారంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు. సులువుగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో ఈ ఊబిలో పలువురు ఇరుక్కున్నారు. ప్రస్తుతం యాప్ నిలిచి పోవడంతో వారంతా ఏం చేయాలో పాలుపోక లింక్ పంపిన వారిపై ఒత్తిడి చేస్తున్నారు. కొందరు మాత్రం పోలీసు అధికారులను ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తున్నారు. మరికొందరు మాత్రం డబ్బులు పోగొట్టుకున్నారని సమాజం చిన్నచూపు చూస్తుందని మిన్నకుంటున్నారు. పోలీసులు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ఈ యాప్ మూలాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నా అధికారికంగా మాత్రం ఎక్కడా ఒక్క కేసు కూడా డివిజన్ పరిధిలో నమోదు చేయలేదు. డివిజన్ పరిధిలో ఎక్కువ మందికి లింకు పంపించిన కీలకమైన వ్యక్తులపై దృష్టిసారించి వారి నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్క మార్కాపురానికే పరిమితం కాకుండా జిల్లావ్యాప్తంగా అన్నిచోట్ల ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టడంతో పోలీసువర్గాలు అప్రమత్తమయ్యాయి. ఈ వ్యవహారం పై జిల్లా పోలీసు బాస్ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.

ఒకరి ద్వారానే రూ.50 కోట్ల వసూలు

మార్కాపురంలో మైక్వేన్ ఎర్నింగ్ యాప్‌కు ఆకర్షితులు కావడానికి ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వ్యక్తే కారణంగా కనిపిస్తోంది. గతంలో పరిచయమున్న హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ప్రిన్సిపాల్‌కు ఈ యాప్ విషయం తెలిపాడు. దీంతో ఇద్దరు కలిసి గత నెలలో మార్కాపురంలో సుమారు 200 మందితో ఓ సమావేశం ఏర్పాటు చేసి యాప్ వివరాలు తెలిపారు. యాప్‌లో పెట్టుబడిపెట్టి లాభాలు తీసుకున్న కొందరిని వారికి పరిచయం చేశారు. దీంతో నమ్మకం ఏర్పడిన వారంతా కొద్ది రోజుల్లోనే రూ.లక్షల్లో యాప్‌లో పెట్టుబడి పెట్టారు. మొదటివారం లోనే వారికి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ కావడంతో మరింత నమ్మకం పెరిగి అప్పులు చేసి మరీ ఎక్కువ మొత్తంలో యాప్‌లో పెట్టారు. ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారానే మార్కాపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 8 వేల మంది వరకు ఈ ఉచ్చులో ఇరుకున్నట్లు తెలిసింది. ఆయన ద్వారానే సుమారు రూ.50 కోట్ల వరకు యాప్‌లో నగదు జమ చేసినట్లు తెలుస్తోంది. ఒకరికి నుంచి ఒకరికి ఇలా చైన్‌లింక్ ద్వారా జిల్లాలు దాటి మరీ యాప్‌లో డబ్బులు పెట్టినట్లు సమాచారం.

లోతుగా ఆరా..

మైక్వేన్ ఎర్నింగ్ యాప్‌లో జరుగుతున్న తంతుపై పత్రికల్లో కథనాలు వెలువడడంతో కొందరు బాధితులు నాలుగు రోజులుగా పోలీసు అధికారులను ఆశ్రయిస్తున్నారు. యాప్‌లో ఏ విధంగా పెట్టుబడి పెట్టింది, ఎవరి ద్వారా లింక్ వచ్చింది తదితర వివరాలను పోలీసులకు తెలియజేస్తున్నారు.

ఈ నెట్ వర్క్ దేశవ్యాప్తంగా నడుస్తున్నట్లు ఓ సర్కిల్ స్థాయి అధికారి చెబుతున్నారు. కానీ జిల్లా పరిధిలోనే చాలాచోట్ల క్కువ మొత్తంలో ఈ వ్యవహారంలో ఇరుక్కున్నట్లు విచారణలో తేలుతోంది. పోలీసులు ముఖ్యంగా ఎవరి ద్వారా ఎక్కువ మంది ఆకర్షితుల య్యారో వారి పైనే ప్రధానంగా దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ కూడా సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. మరో రెండు మూడు రోజుల్లో కేసులు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమయినట్లు తెలుస్తోంది

ఖోఖోతో పంగులూరుకు జాతీయస్థాయి గుర్తింపు

- ఏపీ కార్యదర్శి సీతారామిరెడ్డి



ర్యాలీని ప్రారంభిస్తున్న నేతలు, క్రీడా ప్రతినిధులు

పంగులూరు, జూన్ 30 : మూడు దశాబ్దాల ఖోఖో క్రీడా ప్రస్థావనతో పంగులూరుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఏపీ ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం సందర్భంగా ఆదివారం పంగులూరులో ఖోఖో క్రీడాకారులు క్రీడా పతాకాలు, నేతల ఫొటోలతో కూడిన ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, రాష్ట్ర కార్యదర్శి సీతారామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ఖోఖో ఖిల్లాగా పేరుగడించిన పంగులూరులో వందల సంఖ్యలో క్రీడాకారులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దారన్నారు. భవనం కాశీవిశ్వనాథరెడ్డి, శివారెడ్డి అంతర్జాతీయ ఖోఖో పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన సందర్భాలను గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతమైన పంగులూరు, బూదవాడ గ్రామాలలో ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య నేతృత్వంలో ఉన్నతాధికారులు, క్రీడా సంఘాలు, ఈ ప్రాంత ప్రజల సహకారంతో మూడు సార్లు జాతీయ స్థాయి, ఎనిమిదిసార్లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. రానున్న రోజులలో ఒలంపిక్ పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించే దిశగా క్రీడాకారులు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో వ్యాయామోపాధ్యాయులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలోపడి వ్యక్తి మృతి

ముండ్లమూరు, జూన్ 30: వేముల గ్రామానికి చెందిన వినుకొండ నాగరాజు అనే వ్యక్తి ఆదివారం చేపలు పట్టుకోవటానికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి సమీపంలోని చెరువులో చేపలు పట్టుకొనేందుకు వెళ్లి, చెరువులో బావి ఉందని గమనించక పోవటంతో అందులో పడిపోయాడు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవటంతో కుటుంబసభ్యులు అనుమానం వచ్చి చెరువు దగ్గరకు వెళ్లి చూడగా చెప్పులు ఉండటంతో బావిలో వెతికారు. నాగరాజు మృతి చెంది ఉండటాన్ని ముండ్లమూరు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి మృతదేహానిని బయటకు తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు ముగ్గురు సంతానం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రేషన్ బియ్యంగా నిర్ధారణ

పామూరు, జూన్ 30: పామూరులో శనివారం అర్ధరాత్రి ఓ ప్రయివేట్ గోడౌన్‌లో వైసీపీకి చెందిన నాయకుడు రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది, పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై యాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు షేక్ సమీఉల్లా, దేవిడ్‌లు ఆదివారం బియ్యం నిల్వ ఉంచిన గోడౌన్‌కు చేరుకొని పంచనామా నిర్వహించారు. మొత్తం 223 బియ్యం బ స్తాలు ఉన్నట్లు నిర్ధారించారు. బియ్యం టిక్కీలను పామూరులోని ఎఫ్‌సీఐ గోడౌన్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. కాగా, రేషన్‌షాపుల ద్వారా పేదలకు పంపిణీచేసే రేషన్ బియ్యన్ని అక్రమంగా నిల్వ ఉంచిన చెనికల శ్రీనివాసులపై పీడీఎఫ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.సైదుబాబు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

గిద్దలూరు, జూన్ 30 : రాచర్ల మండలం రామాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి చిన్నరంగారెడ్డి (48) అనే వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గ్రామ సమీపంలోని ఎస్సీపాలెం వద్ద రోడ్డుపై ఆయన మృతదేహం పడి ఉండడాన్ని ఆదివారం ఉదయం గ్రామస్థులు గమనించారు. శనివారం అర్ధరాత్రి హత్యకు గురై ఉంటాడని భావిస్తున్నారు. చిన్నరంగారెడ్డి తలపై కత్తిగాయాలు ఉన్నాయి. ఆయన సోదరి రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ బాలసుందరరావు, సీఐ సోమయ్య సందర్శించి దర్యాప్తు మొదలుపెట్టారు. హత్యకు గల కారణాల గురించి విచారిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాల కోసం గాలించింది. పోస్టుమార్టం నిమిత్తం చిన్నరంగారెడ్డి మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే హత్యకు దారి తీసి ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టినట్లు తెలిసింది.

నేడు అర్హులకు ఎన్టీఆర్ భరోసా

● పెంచిన పింఛన్ పంపిణీ ● పశ్చిమ ప్రకాశంలో లక్ష మందికి పైగా లబ్ధిదారులు ● తొలిరోజే పూర్తి చేయాలని లక్ష్యం

మార్కాపురం నియోజకవర్గం

1. మార్కాపురం(అర్బన్)	6203	రూ.4,25,35,500
2. మార్కాపురం(రూరల్)	7116	రూ.4,87,86,000
3. పొదిలి(అర్బన్)	3272	రూ.2,26,20,500
4. తర్లుపాడు	4839	రూ.3,24,26,000
5. కొనకనమిట్ల	6540	రూ.4,47,71,000

లబ్ధిదారులు 31,891 మంది, లబ్ధి రూ.22,44,79,000

గిద్దలూరు నియోజకవర్గం

1. గిద్దలూరు(అర్బన్)	3410	రూ.2,36,78,500
2. గిద్దలూరు(రూరల్)	6840	రూ.4,66,56,500
3. అర్ధవీడు	5430	రూ.3,63,11,000
4. బేస్తవారిపేట	7216	రూ.4,85,86,500
5. కంభం	6134	రూ.4,15,80,000
6. కొమరోలు	5695	రూ.3,88,94,500
7. రాచర్ల	5266	రూ.3,54,28,500

లబ్ధిదారులు 39,991 మంది, లబ్ధి రూ. 23,84,55,000

వై.పాలెం నియోజకవర్గం

1. ఎర్రగొండపాలెం	8411	రూ.5,73,22,000
2. పెద్దారవీడు	6046	రూ.4,12,49,000
3. దోర్నాల	5615	రూ.3,81,96,000
4. త్రిపురాంతకం	8642	రూ.5,93,23,500
5. పుల్లలచెరువు	7867	రూ.5,39,95,000

లబ్ధిదారులు 36,581 మంది, లబ్ధి రూ.24,99,95,000

మార్కాపురం, జూలై 30: ఎన్నికల మేనిఫేస్టోలోనే అవ్వా తాతలకు పింఛన్ పెంచుతామని తీపి కబురు చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడు ఆ మేరకు పెరిగిన పింఛన్లను అందజేయనున్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు పెంచిన మొత్తాన్ని కలిపి ఇస్తున్నాడు. దీంతో గత జూన్ మొదటి వారంలో అందుకున్న మూడు వేలకు ఈ పర్యాయం మరో రూ.4 వేలు అదనంగా లబ్ధిచేకూరుతోంది. ఈ విధంగా మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలలో లక్ష మందికి పైగా లబ్ధిదారులు 11 రకాల పింఛన్లు అందుకోబోతున్నారు.

ఇళ్ల వద్దనే అందజేత

ఎన్నికల నిబంధన మేరకు మూడు నెలలుగా లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాలలో పింఛన్ డబ్బును జమ చేశారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సోమవారం ఉదయం 6 గంటల నుంచే ఇళ్ల వద్దకు వచ్చి పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. సాయంత్రానికి 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. సాంకేతిక సమస్యలేవైనా తలెత్తితే పరిష్కరించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు.

పశ్చిమ ప్రాంతంలో 1,08,466 మందికి

జిల్లాలో పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాలలో 1,08,466 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరంతా 11 రకాల పింఛన్లకుగాను రూ.69,25,25,000 తీసుకోనున్నారు.

5695 మంది లబ్ధిదారులు

కొమరోలు : మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లోని 12 క్లస్టర్లల్లో సోమవారం అన్ని రకాల ఫింఛనుదారులు 5695మందికి రూ. 3,88,94,500లను పంపిణీచేయనున్నట్లు ఎంపీడీవో బి నరశింహారావు తెలిపారు. అల్లీనగరంలో 311, బ్రాహ్మణపల్లిలో 416, చింతలపల్లి(పుల్లారెడ్డిపల్లి)లో 570, దద్దవాడలో 524, ఇడమకల్లు(ముక్తాపురం)లో 532, కొమరోలు-1లో 378, కొమరోలు-2లో 357, కొమరోలు -3లో 431, నల్లగుంట్లలో 318, రాజుపాలెంలో 554, రెడ్డిచర్లలో 456, సూరవారిపలి (బాదినేనిపల్లి)లో 411, తాటిచర్లలో 437 ఫింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

గిద్దలూరు టౌన్ : నియోజకవర్గంలోని ఆరు మండలాలు, ఒక మున్సిపాలిటికి సంబంధించి సోమవారం ఫించన్లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఫించన్ల పంపిణీ ప్రత్యేకాధికారి డి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. 1న సోమవారం ఉదయం 6గంటల నుంచే సంబంధిత అధికారులతో ఇళ్ల వద్ద పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో మొత్తం 39,991 ఫించన్లకు రూ.27,11,35,500 బ్యాంకుల నుంచి డ్రా చేశామన్నారు.

ఉత్సవంలా పింఛన్ల పంపిణీ

● **టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు**

ఎర్రగొండపాలెం, జూన్ 30 : రాష్ట్ర ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీని ఉత్సవంలా నిర్వహించనున్నట్లు టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. నేడు జూలై 1న సోమవారం ఉదయం 6 గంటలనుంచి ప్రతి గ్రామంలో అవ్వతాతలకు ఫించన్లు సచివాలయం ఉద్యోగులతో కలసి టీడీపీ నాయకులు,కార్యకర్తలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఫించన్లు పంపిణీ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో మెగా డీఎస్సీ, ల్యాండ్‌టైటిల్ రద్దు, అవ్వతాతల, దివ్యాంగుల పింఛన్లు, అన్న క్యాంటిన్‌ల అమలు మొదటిరోజే ముఖ్యమంత్రి సంతకం చేసి ఆయనకు ఉన్న నిబద్ధతను చాటుకున్నారన్నారు. అవ్వతాతల ఫించన్లు రూ.3000 నుంచి రూ.4000 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ప్రకారం గత మూడు నెలలు కలుపుకొని జూలై 1న అవ్వతాతలకు రూ.7 వేల పింఛన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలకు, డప్పు కళాకారులకు రూ.3వేల నుంచి రూ.4 వేలు ఫించన్లు పెంచారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పుల్లో ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి అన్ని శాఖలపై సమీక్షించి మెరుగైన పాలన చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఇన్‌చార్జి ఎ నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ నాయకులు మంత్రునాయక్, మెడబలిమి అచ్యుతరావు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలి : కందుల

మార్కాపురం : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సోమవారం జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఒక్కరికీ ఉదయం నుంచి సాయత్రంలోపు పింఛన్లు అందించాలన్నారు. పార్టీ పట్టణ, మండల, వార్డు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌ఛార్జిలంతా తప్పక పాల్గొని పెంచిన పింఛన్ అర్హులకు అందజేయాలన్నారు.

అవీ..ఇవీ..

లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా రామకృష్ణ



కంభం, జూన్ 30 : కంభం లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా లయన్ డాక్టర్ బైసాని రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రస్తుత తాజా మాజీ అధ్య క్షులు మహబూబ్‌బేగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన ప్రస్తుతం ఎల్.కోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా సేవలు అందిస్తున్నారు. లయన్ ఇంటర్నే షనల్ రాజ్యాంగం ప్రకారం 2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను జూలై 1 నుంచి అధ్యక్షులుగా బైసాని రామకృష్ణతోపాటు నూతన కార్యవర్గంలో కార్యదర్శిగా పేర్ల గుండయ్య, కోశాధికారిగా శిరిగిరి వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా రంగయ్య



ఎన్నికైన నూతన కార్యవర్గం

గిద్దలూరు, జూన్ 30 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గిద్దలూరు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా వైపీ.రంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రిటైర్డ్ హోంలో గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలలోని ప్రభుత్వ ఉద్యోగులు సమావేశమయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగయ్య కార్యదర్శిగా సందాని జానీబాషా, సహ అధ్యక్షులుగా విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా ఆర్.ప్రతాప్, మరో 17 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన ఎస్.వి.రమణరెడ్డి, రంగారెడ్డి, సయ్యద్ ముసూద్‌అలీ తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి.రవీంద్రనాథరెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తేవాలని ఉద్యోగ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

నేడు రక్తదాన శిబిరం

గిద్దలూరు, జూన్ 30 : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 1న సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వ్యక్తులు, 45 కిలోల బరువు, 12.5 గ్రాముల హిమోగ్లోబిన్ ఉన్న వ్యక్తులు ప్రతి 3 నెలలకు ఒకసారి ఏ ఇబ్బంది లేకుండా రక్తదానం చేయవచ్చన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం ఇచ్చేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల సేవలు మరువలేనివి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు

పొదిలి, జూన్ 30 : ఆర్టీసీకి 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఉద్యోగుల అంకితభావం మరువలేనిదని మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు అన్నారు. ఆదివారం పలువురు డ్రైవర్లు, కండక్టర్ల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు ఉద్యోగ విధుల్లో నిమగ్నమై నిద్రాహారాలు లేకుండా విధులు నిర్వహిస్తారన్నారు. వారు ఆర్టీసీకి అందించే సేవలు అభినందనీయమన్నారు. డీఎం సుందరరావు మాట్లాడుతూ డ్రైవర్ల సేవలకు వెలకట్టలేమన్నారు. సమయస్ఫూర్తితో వారు విధులు నిర్వహించడం వల్లనే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న పలువురిని ఘనంగా సన్మానించారు.

వృద్ధురాలికి నిత్యావసర సరుకుల అందజేత

మార్కాపురం రూరల్, జూన్ 30: మండలంలోని గజ్జలకొండ గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధ మహిళ జమ్మలమడుగు నాగమ్మ కు చిన్న పల్లికాశయ్య సుబ్బారావు లు కలిసి నిత్యావసరకులు ఆది వారం గజ్జలకొండలోని ఆమె నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెన్నుపల్లి కాశయ్య మాట్లాడుతూ.. వృద్ధ మహిళ ప్రభుత్వం ఇచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తు ఉందన్నారు. ఉండడానికి నిలువ నీడ కూడా లేకుండా మట్టితో కట్టిన ఇంటిలో ఉంటుందన్నారు. నాగమ్మ జీవనం దుర్భరంగా మారడంతో సహాయం చేయమని కోరగా తక్షణమే స్పందించి దాతలు పసుపులేటి అల్లూరయ్య మోతుకూరి అంజిరెడ్డి, జనుమల నాగయ్య ఆర్థిక సాయం అందించారన్నారు. బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



కుట్టు మిషన్‌లు అందజేస్తున్న కౌన్సిలర్ హర్షిత, సంస్థ ప్రతినిధులు

మార్కాపురం, జూన్ 30: పట్టణానికి చెందిన మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఆదివారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. స్థానిక భగత్‌సింగ్ కాలనీకి చెందిన ఏపీఎస్ఎస్ఎస్ మహిళా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు కవలకుంట్ల ఝాన్సీకి రెండు కుట్టుమిషన్లను 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హర్షిత మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు కుట్టుమిషన్లు అందించడం హర్షనీయమన్నారు. ఈ అవకాశాన్ని పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సేవాసంస్థ కన్వీనర్ గుంటక వనజాక్షి, అధ్యక్షులు సూరె వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుంటక చెన్నారెడ్డి, నూకాని సుజాత, పి.స్వప్న, ఎస్.లీలావతి, భాగ్యలక్ష్మి, కె.మల్లీశ్వరి, కృష్ణవేణి, శ్యామల, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువత భారతీయ సంస్కృతిని అలవర్చుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 30: యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకుని దేశ ఉన్నతికి కృషి చేయాలని శివసేవక్ శివకరణ్ అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేపట్టిన ఆయన ఆదివారం మార్కాపురం చేరుకున్నారు. జాతీయ ప్రచారక్ పేట్రియాట్ చీఫ్ ఆఫ్ చాంపియన్ శివసేవక్ శివకరణ్ స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారతీయ యువత దేశం కోసం జీవించాలన్నారు. తాను 2022 మార్చి 25న ఉత్తరప్రదేశ్‌లోని తన స్వగ్రామం ఫతేపూర్‌లో యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. తన యాత్ర హర్యానా, రాజస్థాన్, చండీఘడ్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్ముకాశ్మీర్ నుంచి కొనసాగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోకి రామేశ్వరం, కన్యాకుమారి వరకు కొనసాగుతందన్నారు. యాత్రల సందర్భంగా దేవాలయాలు, విద్యాలయాలు ఉన్నచోట వేప, మర్రి, మామిడి, గంధము, తులసి వంటి పవిత్ర మొక్కలు నాటుతూ ముందుకు సాగుతున్నామన్నారు. సమావేశంలో వీహెచ్‌పీ నాయకులు ఐ.వీరారావు, హిందూ చైతన్య నాయకులు వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య



హత్యకు గురైన చిన్నరంగారెడ్డి

గిద్దలూరు, జూన్ 30 : రాచర్ల మడలం రామాపురం గ్రామానికి చెందిన అన్నపు రెడ్డి చిన్నరంగారెడ్డి (48) అనే వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గ్రామ సమీపంలోని ఎస్సీపాలెం వద్ద రోడ్డుపై ఆయన మృతదేహం పడి ఉండడాన్ని ఆదివారం ఉదయం గ్రామస్థులు గమనించారు. శనివారం అర్ధరాత్రి హత్యకు గురై ఉంటాడని భావిస్తున్నారు. చిన్నరంగారెడ్డి తలపై కత్తిగాయాలు ఉన్నాయి. ఆయన సోదరి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని మార్కాపురం డీఎస్పీ బాలసుందరరావు, గిద్దలూరు సీఐ సోమయ్య సందర్శించి దర్యాప్తు మొదలు పెట్టారు. హత్యకు గల కారణాల గురించి విచారిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాల కోసం గాలించింది. పోస్టుమార్టం నిమిత్తం చిన్నరంగారెడ్డి మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలే హత్యకు దారి తీసి ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టినట్లు తెలిసింది.

రాష్ట్రంలో శాంతి, న్యాయం కోసం ఎంపీజే కృషి

కంభం, జూన్ 30 : రాష్ట్రంలో శాంతి, న్యాయం కోసం పాటుపడేందుకు ఎంపీజే (మూమెంట్ ఫర్ పీస్&జస్టిస్) స్థాపించినట్లు రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్‌రజాక్ తెలిపారు. ఆదివారం ఎంపీజే కంభంశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఎంపిజె ఆశయాల కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసే వారధిగా ఎంపిజె పని చేస్తుందన్నారు. ఈనెల జూన్ 15 నుండి జూలై 15 వరకు విద్యాజాగృతి ఉద్యమంలో విద్యారంగంలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా షేక్ నాయబ్‌రసూల్, ప్రధాన కార్యదర్శి షేక్ రఫూ, కోశాధికారిగా షేక్ కరీముల్లా, సయ్యద్ సుభాని, షెక్షావలి, ఇంతియాజ్ తదితరులను ఎన్నుకున్నారు.

వార్డెన్‌కు విద్యార్థుల సన్మానం



వార్డెన్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

త్రిపురాంతకం, జూన్ 30: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ కె.వెంకటేశ్వర్లు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో టి.రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వసతిగృహ విద్యార్థులు వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ వార్డెన్ తమను సొంత పిల్లల మాదిరిగా చూసుకున్నారన్నారు. ఎటువంటి సమస్యలు రాకుండా అన్నీ దగ్గరుండి చూసుకున్నారని అన్నారు. ఎంఈవో మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పనిచేసిన ప్రతిచోటా వసతి గృహ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వసతిగృహ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు

గిద్దలూరు, జూన్ 30 : పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో విక్టరీ షోడోఖాన్ కరాటే సెంటర్ నిర్వాహకులు మాస్టర్ బూతరాజు శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్టులో ఉత్తీర్ణులైన వారికి కరాటే బెల్టులను, సర్టిఫికెట్లను రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రశేఖర్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జడ్.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ఆదివారం జాతర



ప్రత్యేక అలంకరణ

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 30: మార్కాపురం పట్టణ శివారులలో వెలసిన అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి జాతర వైభవంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని నిమ్మకాయ దండలు, వివిధ పుష్పమాలలతో అలంకరించారు. మహిళలు పొంగళ్లు వండి నైవేద్యం సమర్పించి నాగుల పుట్టలో పాలు పోశారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

● మార్కాపురంలో 6న జిల్లా కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్లు

● ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఐవీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌కార్డులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మంత్రులను కలిసి వివరించినట్లు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన యాక్సిడెంటల్ పాలసీని పునరుద్ధరించేందుకు సానుకూలంగా స్పం దించారని పేర్కొన్నారు. అనంతరం యూనియన్ మహాసభకు ముందు జిల్లా కమిటీ ఎన్నికల నిర్వహించేందుకు నిర్ణయించారు. జూలై 6,7వ తేదీల్లో మార్కా పురంలో ఎన్నికలు నిర్వహించాలని, 6న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉప సంహరణ, అవసరమైతే 7న ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు.

తాటిచర్లమోటు నుంచి ముత్తుముల విజయోత్సవ ర్యాలీ



విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కొమరోలు, జూన్30: ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా కొమరోలు మండలంలో అడుగుపెట్టిన ముత్తుముల అశోక్‌రెడ్డికి ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని తాటిచర్ల మోటు నుంచి గోవిందపల్లి గ్రామం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు 'జై టీడీపీ, జై అశోక్‌రెడ్డి' అంటూ నినాదాలు చేశారు. అనంతరం బీసీ జిల్లా నాయకులు అనపా వీరశేఖర్ ఏర్పాటుచేసిన శుభకార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర, గిద్దలూరు ప్రాంత అభివృద్ధికి టీడీపీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశేష కృషి చేయనున్నారన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామన్నారు. సోమవారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యాక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విధిగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి, దూదేకుల గులాం చిన్న వీరయ్య, బిజ్జాల తిరుమల రెడ్డి, దూదేకుల రంతు, బిజ్జం రవిద్రారెడ్డి, బోడ్డు రంగయ్య, జ్యోతిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, యల్లారెడ్డి, యరదేశి పాండు, లాయర్‌విజయ్, కాంట్రాక్టర్ క్రిష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయిస్తున్న మైక్వీన్ బాధితులు

మూలాలను శోధిస్తున్న పోలీసు శాఖ

మార్కాపురం, జూన్ 30: ఒకటికి ఏడు రెట్లు డబ్బులు వస్తాయనే ఆశతో మైక్వీన్ ఎర్నింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టిన వారంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు. సులువుగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో ఈ ఊబిలో పలువురు ఇరుక్కున్నారు. ప్రస్తుతం యాప్ నిలిచిపోవడంతో వారంతా ఏం చేయాలో పాలుపోక లింక్ పంపిన వారిపై ఒత్తిడి చేస్తున్నారు. కొందరు మాత్రం పోలీసు అధికారులను ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తున్నారు. మరికొందరు మాత్రం డబ్బులు పోగొట్టుకున్నారని సమాజం చిన్నచూపు చూస్తుందని మిన్నకుంటున్నారు. పోలీసులు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ఈ యాప్ మూలాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నా అధికారికంగా మాత్రం ఎక్కడా ఒక్క కేసు కూడా డివిజన్ పరిధిలో నమోదు చేయలేదు. డివిజన్ పరిధిలో ఎక్కువ మందికి లింకు పంపించిన కీలకమైన వ్యక్తులపై దృష్టిసారించి వారి నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్క మార్కాపురానికే పరిమితం కాకుండా జిల్లావ్యాప్తంగా అన్నిచోట్ల ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టడంతో పోలీసు వర్గాలు అప్రమత్తమయ్యాయి. ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు బాస్ కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు సమాచారం.

ఒక్క వ్యక్తి ద్వారానే రూ.50 కోట్ల వసూలు

మార్కాపురంలో మైక్వీన్ ఎర్నింగ్ యాప్‌కు ఆకర్షితులు కావడానికి ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేసిన వ్యక్తే కారణంగా కనిపిస్తోంది. గతంలో పరిచయమున్న హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ప్రిన్సిపల్‌కు ఈ యాప్ విషయం తెలిపాడు. దీంతో ఇద్దరు కలిసి గత నెలలో మార్కాపురంలో సుమారు 200 మందితో ఓ సమావేశం ఏర్పాటు చేసి యాప్ వివరాలు తెలిపారు. యాప్‌లో పెట్టుబడిపెట్టి లాభాలు తీసుకున్న కొందిరిని వారికి పరిచయం చేశారు. దీంతో నమ్మకం ఏర్పడిన వారంతా కొద్ది రోజుల్లోనే రూ.లక్షల్లో యాప్‌లో పెట్టుబడి పెట్టారు. మొదటి వారంలోనే వారికి బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ కావడంతో మరింత నమ్మకం పెరిగి అప్పులు చేసి మరీ ఎక్కువ మొత్తంలో యాప్‌లో పెట్టారు. ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ ద్వారానే మార్కాపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 8 వేల మంది వరకు ఈ ఉచ్చులో ఇరుకున్నట్లు తెలిసింది. ఆయన ద్వారానే సుమారు రూ.50 కోట్ల వరకు యాప్‌లో నగదు జమ చేసినట్లు తెలుస్తోంది. ఒకరికి నుంచి ఒకరికి ఇలా చైన్‌లింక్ ద్వారా జిల్లాలు దాటి మరీ యాప్‌లో డబ్బులు పెట్టినట్లు సమాచారం.

లోతుగా ఆరా తీస్తున్న పోలీసులు

మైక్వీన్ ఎర్నింగ్ యాప్‌లో జరుగుతున్న తంతుపై పత్రికల్లో కథనాలు వెలువడడంతో కొందరు బాధితులు నాలుగు రోజులుగా పోలీసు అధికారులను ఆశ్రయిస్తున్నారు. యాప్‌లో ఏ విధంగా పెట్టుబడి పెట్టింది, ఎవరి ద్వారా లింక్ వచ్చింది తదితర వివరాలను పోలీసులకు తెలియజేస్తున్నారు. ఈ నెట్‌వర్క్ దేశవ్యాప్తంగా నడుస్తున్నట్లు ఓ సర్కిల్ స్థాయి అధికారి చెబుతున్నారు. కానీ జిల్లా పరిధిలోనే చాలాచోట్ల ఎక్కువ మొత్తంలో ఈ వ్యవహారంలో ఇరుక్కున్నట్లు విచారణలో తేలుతోంది. పోలీసులు ముఖ్యంగా ఎవరి ద్వారా ఎక్కువ మంది ఆకర్షితులయ్యారో వారిపైనే ప్రధానంగా దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ కూడా సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. మరో రెండు మూడు రోజుల్లో కేసులు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమయినట్లు తెలుస్తోంది

రేషన్ దుకాణాల వద్ద కొత్త దందా

● సివిల్ సప్లయీస్ గోడౌన్ నుంచే వ్యవహారం

● కొత్త డీలర్లకు తక్కువగా చేరుతున్న బియ్యం

పుల్లలచెరువు, జూన్ 30: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. పేదలకు అందాల్సిన రేషన్ సరుకులు యథేచ్ఛగా పక్కదారి పడుతున్నాయి. ఎర్రగొండపాలెం కేంద్రంగా రేషన్ దుకాణాల్లో అవినీతి, అక్రమాలు జోరుగా సాగుతున్నా అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో కన్నెత్తి చూడడం లేదు. రేషన్‌దుకాణాల్లో ప్రభుత్వం ఇచ్చిన కేటాయింపునకు డీలరు వద్ద ఉన్న బియ్యం నిల్వలకు సరిపోవడం లేదు.

వైపాలెం నియోజకవర్గంలో 132 రేషన్ షాపులు ఉన్నాయి. వీటిలో సూమారు 70 శాతం దుకాణాల్లో బియ్యం నిల్వల్లో తేడాలున్నాయి. అయినప్పటికీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆ వైపు కన్నెతి చూడడం లేదు. పాత వాసనను మరిచిపోకుండా వారు జగన్‌పార్టీ సేవలో మునిగి పోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఎర్రగొండపాలెం కేంద్రంగా ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లో 132 రేషన్ షాపులు వున్నాయి. అయితే గత ప్రభుత్వం అండ చూసుకొని డీలర్లు ఇష్టానుసారం బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించారు. దీంతో ఐదేళ్లగా డీలర్లు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగింది. ఒక్కో రేషన్ దుకాణంలో ఇంచుమించు 10 క్వింటాళ్ల నుంచి 70 క్వింటాళ్ల వరకు తేడాలు ఉన్నాయి. గత నెలలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటంతో కొంతమంది డీలర్లు రాజీనామా చేశారు. మరికొంత మంది కొనసాగుతున్నారు. వీరు మరో అడుగు ముందుకేసి బియ్యం నిల్వలను బ్లాక్ మార్కెట్‌కు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. వీరే బియ్యం అక్రమ మార్కెట్‌లో సీనియర్లగా చలామణి అవుతూ కొత్తగా వచ్చిన వారిపై పెత్తనం చేస్తున్నారు. వీరికి రావాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచే అందకుండా చేస్తున్నరు. కొత్త డీలరు ఒక్కొకరికి సూమారు 10 నుంచి 50 క్వింటాళ్ల వరకు లెక్క చూపడం లేదు. దీంతో ఈ కొత్త డీలర్లు లేని బియ్యాన్ని ఎక్కడ నుంచి తేవాలో తెలియక తికమకపడుతున్నారు. అయితే ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కనీసం రేషన్ షాపులు వైపు కన్నెత్తి చూడలేదు. ప్రధానంగా పుల్లలచెరువు మండలంలోని నరజాముల తాండలో 16 క్వింటాలు, మల్లాపాలెంలో 30 క్వింటాలు, ఎర్రగొండపాలెం మండల వెంకటాద్రిపాలెం 50 క్వింటాళ్లు, యండ్రపల్లి10, రాచకొండ 10లతో పాటు 132 షాపుల్లో ఇదే తరహా తేడాలు వున్నాయని కొత్త డీలర్లు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందించి వెంటనే విచారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారి వివరణ: ఈ విషయంపై ఎన్‌ఫోర్సుమెంటు డీటీ జిత్రేందను వివరణ కోరగా రేషన్ షాపులత్లో తనకు నిల్వలు తగ్గినట్లు తెలియదని అన్నారు. ఈ సమస్యపై దృష్టి సారిస్తామన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే కౌన్సిలర్లు మొగ్గు

● టీడీపీలోనికి చైర్మన్ సహా ఆరుగురు కౌన్సిలర్లు

● స్వాగతించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



టీడీపీలో చేరిన కౌన్సిలర్లు

గిద్దలూరు టౌన్, జూన్ 30 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చేసే అభివృద్ధికి ఆకర్షితులై గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్యతో పాటు ఐదుగురు కౌన్సిలర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం పట్టణంలోని లక్ష్మీ మిల్క్ డైరీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్లు పరుచూరి సుభాషిణి, గర్రె సుజాత, దేమా చౌడేశ్వరి, షేక్ హసీనా, పఠాన్ సయ్యద్ అలీ ఖాన్ టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నాడని అన్నారు. అందరం కలిసి పట్టణాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. మౌలిక వసతులు కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, పట్టణ మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పాలుగుళ్ల ప్రతాపరెడ్డి, కౌన్సిలర్లు లొక్కు రమేష్, గడ్డం భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, టీడీపీ నాయకులు చిన్నశ్రీనివాసరెడ్డి, బిల్లా రమేష్, కో-ఆప్షన్ సభ్యులు దమ్మాల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలు విస్తరించాలి

గిద్దలూరు టౌన్ : తపాలాశాఖ అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచించారు. ఆదివారం మార్కాపురం పోస్టల్ సూపరింటెండెంట్ జీవీ.శ్రీనివాసులుతోపాటు పోస్టల్ ఏఎస్పీ మదన్‌మోహన్, గిద్దలూరు, కంభం పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు టి.శ్రీనివాసులు, మహ్మద్ అలీ, సిబ్బంది రమణరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రంగస్వామిరెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు




ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

తాళ్లూరు, జూన్ 30: తూర్పుగంగవరం పంచాయతీ పరిధిలోని గుంటి గంగాభవానీ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పొంగళ్లు పెట్టారు. తాళ్లూరు పరిసర మండల గ్రామాలకు చెందిన భక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చినవారిలో సందడిగా మారింది. .ఆలయ బ్రాహ్మణ అర్చకులు ఎస్. కామేశ్వరశర్మ, పూజారులు ప్రకాశ్‌రావు అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కొసనా గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆదివారం పూజలు

సీఎస్‌పురం(పామూరు), జూన్ 30: సీఎస్‌పురం మండలం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, నూతన వస్త్రఅలంకరణ చేసి విశేషపూజలు నిర్వహించారు. స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం గోశాలలో గోపూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీచేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన అచ్చమాంబ బ్రహ్మోత్సవాలు



శాఖాంబరి అలంకరణలో అచ్చమాంబ తల్లి

పామూరు, జూన్ 30: మండలంలోని కమ్మవారిపాలెం, రఘునాథపురం గ్రామాల్లో గల శ్రీ అచ్చమాంబ తల్లి పేరంటాల బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉదయం అచ్చమాంబతల్లిని శాఖాంబరి అలంకరణ చేశారు. పలురకాల కూరగాయాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈసందర్భంగా మహిళా భక్తులు మొక్కులు చెల్లించుకొన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

గొట్టిపాటి లక్ష్మిని సన్మానించిన టీడీపీ నాయకులు



గొట్టిపాటి లక్ష్మిని అభినందిస్తున్న పాశం వెంకటేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాసరావు

ముండ్లమూరు, జూన్ 30: టీడీపీ నియోజకవర్గ నాయకురాలు గొట్టిపాటి లక్ష్మిని మండలంలోని మారెళ్ల గ్రామానికి చెందిన ఆపార్టీ నాయకుడు డాక్టర్ పాశం వెంకటేశ్వరరావు, పోలవరంకు చెందిన కొర్రపాటి శ్రీనివాస రావులు ఆదివారం దర్శిలో ఘనంగా సన్మానించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తానని చెప్పి మాట నిలుపు కోవటంతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మీరు చూపించిన అభిమానం ఎప్పటికీ మరచిపోనని తెలిపారు. కార్యక్రమంలో మారెళ్ల, పోలవరం గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలోపడి వ్యక్తి మృతి

ముండ్లమూరు, జూన్ 30: మండలంలోని వేముల గ్రామానికి చెందిన వినుకొండ నాగరాజు అనే వ్యక్తి ఆదివారం చేపలు పట్టుకోవటానికి వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి సమీపంలోని చెరువులో చేపలు పట్టుకొనేందుకు వెళ్లి, చెరువులో బావి ఉందని గమనించక పోవటంతో అందులో పడిపోయాడు.

సాయంత్రం అయినా ఇంటికి రాకపోవటంతో కుటుంబసభ్యులు అనుమానం వచ్చి చెరువు దగ్గరకు వెళ్ళి చూడగా చెప్పులు ఉండటంతో బావిలో వెతికారు. నాగరాజు మృతి చెంది ఉండటాన్ని ముండ్లమూరు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి శవాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు ముగ్గురు సంతానం. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రజాసేవ కోసమే మెగా వైద్యశిబిరం

- భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు
- టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ లలిత్‌సాగర్

దర్శి జూన్ 30: ప్రజాసేవలో భాగంగానే దర్శిలో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు టీడీపీ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన శుభసందర్భంగా ఒక మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం నిస్వార్థ సేవలందిస్తామన్నారు. అందులోభాగంగానే డాక్టర్స్ డేను పురస్కరించుకొని రాజకీయాలకతీతంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 20 మంది డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు చెప్పారు.

కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, బొట్ల కోటేశ్వరరావు, దారం సుబ్బారావు, కె.చంద్రశేఖర్, ఎం.శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, ఒంగోలు సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్, ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఆలూరి ప్రభాకర్‌రావు, యూఎస్‌ఏలో వైద్యురాలిగా పని చేస్తున్న ఆయన కుమార్తె డాక్టర్ కవితాచౌదరి, ఆమె కుమార్తె డాక్టర్ శ్రీలేఖ చౌదరి కూడా అనుకోని విధంగా ఇక్కడకు వచ్చి వైద్య శిబిరంలో రోగులకు సేవలందించారు. భోజనం, మజ్జిగ, మంచినీరు నిరంతరం సరఫరా చేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా దర్శిలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించటం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఓపీ రాయించుకుంటున్న రోగులు

వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించటంతో నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

దర్శి జూన్ 30: రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం పండుగలా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని టీడీపీ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆదివారం దర్శిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని దర్శి మండలంలోని రాజంపల్లిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రారంభిస్తారని చెప్పారు. ఎన్నికల సందర్భంగా టీడీపీ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.4 వేలు పింఛన్, రూ.3 వేలు బకాయి కలిపి మొత్తం రూ.7 వేలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అన్ని గ్రామాల్లో పింఛన్లు సక్రమంగా పంపిణీ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అధికారులు ఉదయాన్నే పింఛన్ల పంపిణీ ప్రారంభించి సాయంత్రంకు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు.

తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడులో సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ చేతుల మీదుగా జరుగనున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, శాగం కొండారెడ్డి తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల్లో పార్టీ నాయకులు, ఉద్యోగులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

పార్టీ శ్రేణులు పాల్గొనాలి

పామూరు, జూన్ 30: సచివాలయ సిబ్బంది ద్వారా సోమవారం ప్రారంభం కానున్న పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కూటమి సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం సామాజిక పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇస్తున్నారని చెప్పారు. అలాగే, ఏప్రిల్ నెల నుంచే పెంచిన వెయ్యి రూపాయలను కలిపి మొత్తం రూ.7 వేలు ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏ.ప్రభాకర్‌చౌదరి, బి.జయరామిరెడ్డి, ఎం.గంగరాజు, యారవ శ్రీనివాసులు, షేక్ ఖాజారహంతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, డీవీ మనోహర్, ఎం.హుసేన్‌రావు, పాలపర్తి వెంకటేశ్వర్లు, పందిటి హరీష్, జి.శ్రీనివాసులు, శేషు, జాజం వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య, జనసేన నాయకులు వై.రహీముల్లా, డి.ఏడుకొండలు, ఎం.రమాదేవి పాల్గొన్నారు.



పామూరులో మాట్లాడుతున్న పువ్వాడి వెంకటేశ్వర్లు

పీసీపల్లి: పింఛన్ల పంపిణీలో పార్టీశ్రేణులు పాల్గొనాలని టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారని చెప్పారు. ఇందులో పార్టీశ్రేణులు పాల్గొని గత ప్రభుత్వం కంటే టీడీపీ కూటమి ప్రభుత్వం పెంచి ఇస్తున్న పింఛన్ నగదు గురించి లబ్ధిదారులందకీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పెంపుపై విస్తృత ప్రచారం చేయాలి..!

కనిగిరి, జూన్ 30: ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పెంపుపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు ఒకేసారి పెంచుతామని వైసీపీ హామీ ఇచ్చి, ఎన్నికల్లో గెలిచాక ఏడాదికి రూ.250 చొప్పున పెంచి ప్రజల్ని మోసగించిన విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాసంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు నెరవేరుస్తారన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి), రోషన్‌సంధాని, జంషీర్, తిరుపాలు, చిలకపాటి లక్ష్మయ్య, నజీముద్దీన్, మూలె బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య



మృతురాలు శ్రావణి

తాళ్లూరు, జూన్ 30 : తాళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన నల్లూరి శ్రావణి(20) కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. కాలనీకి చెందిన నల్లూరి యోసోబుకు అదే కాలనీకి చెందిన కె.నాగేశ్వరరావు కుమార్తె శ్రావణితో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో రెండేళ్లుగా భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద ఉంటున్నది. ఇద్దరి మధ్య సమస్యలు పరిష్కారం కాకపోవటం, కుటుంబం గురించి ఆలోచిస్తూ ఆందోళన చెందుతూ ఉండేది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 25వ తేదీ ఉదయం ఎలకల మందును కూల్ డ్రింక్స్‌లో కలుపుకుని తాగింది. వెంటనే తాళ్లూరు పీహెచ్‌సీకి తీసుకెళ్లగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఐదు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఒంగోలు రిమ్స్ వైద్యులు ఇచ్చిన మరణ సమాచారం మేరకు హెచ్‌సీ ఎం.రమేష్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల చొరవతో సర్దుమణిగిన వివాదం

శ్రావణి మృతదేహాన్ని యోసోబు కుటుంబీకులు తమ సొంత ఇంటి వద్ద కాకుండా పాముల కాలనీవాసుల సమీప స్థలంలో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తుండగా పోలీసుల చొరవతో వివాదం సర్దుమణిగింది. ఎస్సీ కాలనీలో రెండు ఇళ్లు ఉండగా, తమ కాలనీ సమీపాన గల స్థలం వద్ద ఏర్పాట్లు చేయటమేమిటని ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వివాదం జరిగి ఘర్షణకు దారితీసింది. పాములకాలనీ వాసులు ఎస్సై విజయకుమార్, ఏఎస్సై మోహన్‌రావుల వద్దకు వెళ్లి ఆ స్థలం ప్రసుత్తం వివాదంలో ఉందని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అక్కడ యోసోబు కుటుంబీకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా చూడాలని విన్నవించారు. పోలీసులు మృత దేహం వచ్చిన సమయంలో అక్కడే ఉండి, వివాదాస్పద స్థలంలో కాకుండా యోసోబు కుటుంబీకులతో మాటాడి వారి ఇంటివద్దకు తరలింప జేశారు.

పోలీసుల చొరవతో సానుకూలంగా సమస్య సర్దుమణిగింది.

చిరస్మరణీయుడు చాగంటి రాంబాబు



మాజీ ఎంపీపీ రాంబాబు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు

ముండ్లమూరు, జూన్ 30: మాజీ ఎంపీపీ స్వర్గీయ చాగంటి రాంబాబు చిరస్మరణీయుడు అని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. ఆదివారం మండలంలోని తూర్పుకంభంపాడులో రాంబాబు విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షుడు మన్నెం త్రిమూర్తులు అధ్యక్షత వహించగా, పాపారావు మాట్లాడుతూ రాంబాబు తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేసి అంచెలంచలుగా మండల స్థాయికి ఎదిగి ఎంపీపీగా ఎంతో పేరు తెచ్చుకున్నారన్నారు. రాంబాబును ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వరగాని పౌలు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు, మట్టా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్‌లు మేదరమెట్ల వెంకటరావు, ఇందూరి పిచ్చిరెడ్డి, చౌదరి, బ్రహ్మయ్య, బద్రి గోపాలరెడ్డి, రాంబాబు సోదరులు చాగంటి హనుమంతరావు, మోహనరావు, గోరంట్ల ఆంజనేయులు, భీమినేని నాసరయ్య, ఉన్నం నరసింహారావు, మాజీ సర్పంచ్ చాగంటి శుభావతి, రంగనాయకులు, మానం నాగేశ్వరరావు, కొత్తపల్లి సురేష్ బాబు, పోట్ల అమర సతీష్‌కుమార్, మన్నె రామారావు, అడుసుమల్లి కిషోర్, పోపూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహారుద్ర పీఠంలో మృత్యుంజయ హోమం

పీసీపల్లి, జూన్ 30: మండలంలోని పెదయిర్లపాడు మహారుద్రపీఠంలో ఆది వారం మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. మహారుద్రపీఠం వార్షికోత్స వం సందర్భంగా మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రు. రెండో రోజైన ఆదివారం శ్రీనివాస స్వామీజీ, సుబ్బారావు స్వామీజీల ఆధ్వర్యంలో 1116 శివలింగాలకు పూజలు చేశారు. అనంతరం లోకక్షేమార్థం మృ త్యుంజయ హోమం నిర్వహించారు. సోమవారం 108 కలశాలతో శివలింగా లకు అభిషేకం, రుద్రహోమం తదితర పూజలు నిర్వహించడంతో పాటు భక్తు లకు అన్నదానం జరుగుతుందని అర్చకులు పలుకూరి సుబ్బారావు తెలిపారు.



బండ లాగుతున్న ఎడ్లు

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

పామూరు, జూన్ 30: మండలంలోని కమ్మవారిపాలెం, రఘునాథపురం గ్రామాల్లో గల శ్రీ అచ్చమాంబ తల్లి పేరంటాల బ్రహ్మోత్సావాల్లో భాగంగా ఆదివారం ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సహంగా సాగాయి. సాయంత్రం నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలకు 6 ఎడ్ల జతలు పాల్గొన్నాయి, నంద్యాల జిల్లాకు చెందిన బాలరాజు ఎడ్లజత 1500 అడుగులు లాగి ప్రథస్థాయిలో నిలవగా రూ.40 వేలు అందజేశారు. ద్వితీయస్థాయిలో వచ్చిన జమ్మునాడికి చెందిన గురివిరెడ్డి ఎడ్లజతకు రూ.30 వేలు, తృతీయ స్థానంలో వచ్చిన బల్లికురవకు చెందిన పావులూరి వీరాస్వామి చౌదరికి చెందిన ఎడ్ల జతకు రూ.20 వేలు యజమానులకు అందజేశారు. నాలుగో స్థానంలో నిలిచిన టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావుకు చెందిన ఎడ్లజతకు రూ.15 వేలు, ఐదో స్థానంలో వచ్చిన వీరాస్వామికి చెందిన ఎడ్లజతకు రూ.10వేల యజమానులకు అందజేశారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్య, అధ్యక్షుడు అడుసుమల్లి నరసింహాలు, డి.యోగానంద్, డి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సులు నడపాలి

కురిచేడు, జూన్ 30: మా గ్రామాలకు బస్సులు నడపాలంటూ ఎంపీటీసీ సభ్యులు సర్వసభ్య సమావేశంలో గందరగోళం సృష్టించారు. కురిచేడు మండల పరిషత్ సమావేశం ఆదివారం ఉదయం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ప్రధానంగా ఆర్టీసీ బస్సులు నడపాలంటూ సభ్యులు ప్రశ్నలు సంధించారు. మండలంలో కల్లూరు, పడమరనాయుడుపాలెం గ్రామాలకు గతంలో బస్సు సౌకర్యం ఉండేదని, దానిని రద్దు చేసి నేటికీ పునరుద్ధరించలేదని అన్నారు. మార్కాపురం, వైపాలెం గ్రామాలకు నిత్యం ఇక్కడి నుంచి ప్రయాణికులు వెళ్తుంటారని, వారి సౌకర్యార్థం తిరిగి బస్సులు నడపాలని పట్టుబట్టారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని మంచి నీటి చెరువులో చేపలు పెంచుతున్నారని, దానిని పూర్తిస్థాయిలో మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఏపీ నీటిని సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు ఎన్.నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో సీతారామయ్య, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంగా నిర్ధారణ

పామూరు, జూన్ 30: పామూరు పట్టణంలో శనివారం అర్ధరాత్రి ఓ ప్ర యివేట్ గోడౌన్‌లో వైసీపీకి చెందిన నాయకుడు రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం మేరకు రెవెన్యూ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు షేక్ సమీఉల్లా, దేవిడ్‌లు ఆదివారం బియ్యం నిల్వ ఉంచిన గోడౌన్‌కు చేరుకొని పంచనామా నిర్వహిం చారు. మొత్తం 223 బియ్యం బస్తాలు ఉన్నట్లు నిర్ధారించారు. లెక్కించిన బియ్యం టిక్కీలను పామూరులోని ఎఫ్‌సీఐ గోడౌన్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పామూరు పట్టణ వీఆర్వోలు షేక్ రఫి, దినేష్, పోలీసులు పాల్గొన్నారు.

కాగా, రేషన్‌షాపుల ద్వారా పేదలకు పంపిణీచేసే రేషన్ బియ్యన్ని అక్ర మంగా నిల్వ ఉంచిన చెనికల శ్రీనివాసులపై పీడీఎఫ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.సైదుబాబు తెలిపారు.

మృతదేహం లభ్యం

కురిచేడు, జూన్ 30: మండలంలోని పెద్దవరం గ్రామ సమీపంలో కుళ్లిపోయిన మృతదేహం ఆదివారం వెలుగుచూసింది. ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐనవోలు లక్ష్మయ్య (55) పదిహేను రోజుల కిందట కురిచేడు మండలానికి వచ్చి బంధువులతో కలిసి వెళ్తూ కనపడకుండా పోయారు. అప్పటి నుంచి కుటుంబసభ్యులు అతని కోసం వెతుకుతున్నారు. ఆదివారం ఉదయం గేదెల కాపరులకు మృతదేహం కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని దర్శి సీహెచ్‌సీ వైద్యశాలకు పోస్టుమార్టంకు తరలించారు.





చెప్పారు.. చేస్తున్నారు



పెనుమాకలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కలెక్టర్ నాగలక్ష్మి



బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

జూన్ వరకు ఆగండి.. జూలై నుంచి సామాజిక పింఛన్లు పెంచుతాం.. నెలనెలా రూ.4 వేలు ఇస్తాం.. ఈ మూడు నెలలకు కూడా కలిపి రూ.3 వేలను జూలై 1న ఇంటి వద్దకే వచ్చి మొత్తంగా రూ.7 వేలు అందిస్తాం.. అని టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. కూటమి నేతల ప్రచారంలో కూడా సూపర్ సిక్స్‌లో భాగంగా పింఛన్ల పెంపుపై లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సోమవారం(జూలై 1) సామాజిక పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం చేసింది. పింఛన్ల పంపిణీపై చంద్రబాబు చెప్పినట్లుగానే చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి తాడేపల్లి పరిధిలోని పెనుమాకలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేయనున్నారు. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ ప్రజా ప్రతినిధులు కూడా స్వయంగా హాజరై లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఒకేసారి రెట్టింపు పింఛను నగదు చేతికి అంద నుండటంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

పండుగలా పింఛన్ల పంపిణీ

- నేటి ఉదయం ఇళ్ల వద్దకే రూ.7 వేలు
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం
- రెండు గంటల్లో పూర్తి చేసేందుకు అధికారుల కసరత్తు
- బ్యాంకుల నుంచి పూర్తిస్థాయిలో ఉద్యోగులకు చేరిన నగదు
- పెనుమాకలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎక్కడికక్కడ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యేలు



చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

గుంటూరు, నరసరావుపేట(ఆంధ్రజ్యోతి), తాడేపల్లి టౌన్, జూన్ 30 : సామాజిక పింఛన్లకు సంబంధించి ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కాగానే అమలుచేస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ల మొత్తాన్ని పెంచుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే సంతకం చేశారు. ఆ తర్వాత దానికి మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. అన్నమాట ప్రకారం పింఛను మొత్తాన్ని రూ.3 నుంచి 4 వేలకు పెంచడమే కా కుండా ఆ మేరకు ఏప్రిల్ నెల నుంచి మూ డు నెలల బకాయితో కలిపి రూ.7 వేలను అవ్వాతాతలు, ఒంటరి, వింతంతు మహిళల ఇళ్ల వద్ద ఇవ్వను న్నారు. ఈ మేరకు సోమ వారం ఉదయం ఆరు గంటల నుంచి నగదు పంపిణీకి అధికారులు సర్వం సిద్ధం చేశారు. చంద్రబాబు పింఛనును రూ.3 నుంచి 4 వేలకు పెంచడంతో పాటు ఏప్రిల్ నుంచి లెక్కగట్టి మొత్తం రూ.7 వేలు అందించనుం డడంతో లబ్ధిదారులు పింఛను కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. పింఛన్ల పండు గను ముఖ్యమంత్రి చంద్రబాబు తాడేపల్లి పరిధిలోని పెనుమాకలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గ్రామంలోని ఇద్దరు లబ్ధిదారులకు స్వయంగా చంద్రబాబు ఇచ్చిన వెంటనే ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ పింఛన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పంపిణీ సమయంలో ఏ చిన్న అవాంతరం రాకుండా ఉండేందుకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. తొలి రెండు, మూడు గంటల్లోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలోని 7లక్షల 73వేల 482 మంది పింఛనుదారులకు పెరిగిన పింఛన్లతో లబ్ధి చేకూరనుంది. గుంటూరు జిల్లాలో 2,59,315 మంది, పల్నాడు జిల్లాలో 2,80,568 మంది, బాపట్ల జిల్లాలో 2,33,599 మంది పింఛనుదారులకు సోమవారం పింఛనను అందించనున్నారు. వీరందరికీ పెంచిన పింఛన్లు స్వయంగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పంపిణీలో సర్వర్ సమస్యలు రాకుండా సామర్థ్యం పెంచామని అధికారులు చెప్పారు. ఆదివారం బ్యాంకులకు సెలవుదినం కావడంతో ముందుగానే నగదు సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వద్దకు చేరింది. ఒక్కో ఉద్యోగి 50 మంది లబ్ధిదారుల బాధ్యత తీసుకుని పింఛను పంపిణీ చేపట్టనున్నారు. పంపిణీకి సంబంధించి లబ్ధిదారుల మ్యాపింగ్ ప్రక్రియను కూడా ఇప్పటికే పూర్తి చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కూడా సిద్ధమయ్యారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి వడ్డెరగూడెం, నల్లచెరువు, గూండారావుపేట, సంతోష్‌నగర్, గుజ్జనగుండ్ల, కొండయ్య కాలనీల్లో పింఛను పంపిణీ చేస్తారు. తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ తొలుత మంగళదాస్ నగర్‌లో పింఛన్ల పంపిణీ చేస్తారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంబంధించి పల్నాడు జిల్లాలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు కలెక్టర్ శ్రీకేష్ బాలాజీలత్కర్ పర్యవేక్షిస్తున్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దే సచివాలయ సిబ్బంది పింఛన్ నగదు అందజేస్తారని తెలిపారు.

డిక్లరేషన్ స్వీకరణ

లబ్ధిదారులకు పింఛను ఇచ్చిన తర్వాత, నగదు అందినట్లుగా వారి నుంచి డిక్లరేషన్ (రసీదు)ను సచివాలయ ఉద్యోగులు తీసుకుంటారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రత్యేక కరపత్రం ఇస్తారు. ఇప్పటికే వాటిని సచివాలయాల సిబ్బందికి అందజేశారు.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం 6 గంటలకు పెనుమాక ఎస్టీ కాలనీలో ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఆయన ఉండవల్లిలోని తన నివాసం నుంచి వేకువజామున 5.45కి బయలుదేరతారు. 5.55కు పెనుమాక చేరుకుంటారు. ఉదయం 6 గంటల నుంచి 6.20కి పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు. అనంతరం 6.30కి మసీదు సెంటర్‌లోని ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. ఉదయం 7.15 గంటల వరకు ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 7.15 గంటలకు పర్యటన ముగించుకుని 7.25 గంటలకు తన నివాసానికి చేరుకుంటారు.

పెనుమాకలో విస్తృత ఏర్పాట్లు

తాడేపల్లి మండలం పెనుమాకలో సోమవారం ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆదివారం సాయంత్రం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభా స్థలి ప్రాంతంలో వేదిక, గ్యాలరీల నిర్మాణం, బ్యారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీకి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష 30 వేల మంది వరకు ప్రభుత్వ ఉద్యోగులను నియమించామన్నారు. ఒకే రోజు 65 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ నెలలో పాత బకాయిలతో కలిపి రూ.7 వేలు అందిస్తామన్నారు. ఆగస్టు నెల నుంచి రూ.4 వేల అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నుంచి పింఛన్ అందుకునేది వీరే



పెనుమాకలోని సుగాలికాలనీకి చెందిన బాణావత్ పాములు నాయక్ కుటుంబం చంద్రబాబు నుంచి తొలి పింఛన్ అందుకోనున్నారు. పాములు నాయక్‌కు వృద్ధాప్య, ఆయన కుమార్తె ఇస్లావత్ శివకుమారికి వితంతు పింఛన్‌ను చంద్రబాబు స్వయంగా వారి ఇంటి వద్ద అందజేయనున్నారు. దీంతో ఆ ప్రాంతాన్ని అధికా రులు పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చంద్రబాబు స్వయంగా పింఛన్లు ఇచ్చేందుకు వస్తుం డటంతో పెను మాక గ్రామం ప్రత్యేకంగా ముస్తాబవు తోంది. స్వయంగా ముఖ్యమంత్రి పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటారని తెలియడంతో గ్రామంలో సందడి నెలకొంది. చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఆదివారం జోరు వానలోనూ అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు.

ఇసుక ఎప్పటికో

- కొరతతో నిలిచిపోతున్న నిర్మాణాలు
- ప్రభుత్వం కొత్త పాలసీ ప్రకటిస్తేనే సరఫరా
- భవన నిర్మాణ కార్మికుల ఉపాధిపై ప్రభావం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నిర్మాణ రంగాన్ని ఇసుక కొరత వెంటాడుతోంది. పది రోజులుగా ఇసుక సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. ఇసుక కొరత కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపు



తోంది. కొత్త ఇసుక పాలసీని ప్రభుత్వం ప్రకటించే వరకు ఇసుక సరఫరాను పూర్తిగా నిలిపివేశారని బిల్డర్లు చెబుతున్నారు. నరసరావుపేటలో ఓ భవన నిర్మాణదారుడు శ్లాబ్‌కు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇనుము కూడా సిద్ధం చేశారు. శ్లాబ్ వేసేందుకు అన్ని సిద్ధం చేసుకున్నా ఇసుక సరఫరా కాకపోవడంతో పనులను నిలిపివేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

మూతపడిన రీచ్‌లు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక రీచ్‌లను మూసివేయించింది. తిరిగి ఆయా రీచ్‌లను ఎప్పటికి తెరుస్తారో తెలియక నిర్మాణదారులు ఆందోళనలో ఉన్నారు. ఇసుక కొరత నిర్మాణ రంగాన్ని దెబ్బతీసే ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో లారీ రూ.36 వేల నుంచి రూ.40 వేల వరకు విక్రయించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 56 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో సుమారు 20 రీచ్‌లకు పర్యావరణ అనుమతులు లేవు. అందుబాటులో 36 రీచ్‌లు ఉన్నాయి. వీటిని కూడా ప్రస్తుతం తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. రీచ్‌లను ప్రారంభిస్తేనే ఇసుక కొరత తీరేది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. కొరత మరికొన్ని రోజులు కొనసాగితే నిర్మాణ రంగం సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. నిర్మాణ రంగంపైనే ఆధారపడి ప్రతి రోజు వేలాది మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో చాలావరకు నిర్మాణాలు నిలిచిపోయాయి. దీంతో పని ప్రాంతానికి వెళ్లినా ఇసుక అందుబాటులో లేక చేసేందుకు పని లేక కార్మికులు వెనుతిరగాల్సి వస్తోంది. పనులు లేకపోవడంతో సదరు కార్మిక కుటుంబాలు ఉపాధిని కోల్పోతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి నిర్మాణ పనుల్లో ఉపాధి పొందుతున్న కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇసుక కొరత సమస్య తీవ్ర రూపం దాల్చకముందే ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. కొత్త ఇసుక పాలసీని ప్రభుత్వం ప్రకటిస్తుందని సమాచారం. అంటే అప్పటి వరకు ఇసుక సరఫరా ఉండదన్న ప్రచారం ఉంది. కొత్త ఇసుక పాలసీపై ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇసుక సమస్యను ప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని, తిరిగి నిర్మాణాలు ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్మాణ రంగదారులు, కార్మికులు కోరుతున్నారు.

నిలువెత్తు.. నిర్లక్ష్యం

- వైసీపీ నిర్వాకంతో నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ నిర్మాణం
- రూ.5 కోట్లు కేటాయించిన నాటి ప్రభుత్వాలు
- దశాబ్దానికిపైగా వినియోగంలోకి రాని అంబేద్కర్ భవన్



2019లో నాటి మంత్రి ఆనందబాబు గ్రౌండ్‌ఫ్లోర్‌ను ప్రారంభించినట్లు ఉన్న శిలాఫలకం



మూత పడిన అంబేద్కర్ భవన్

గుంటూరు(విద్య), జూన్ 30: ప్రతి ప్రసంగంలోనూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ మోత పుట్టించే మాజీ సీఎం వైఎస్ జగన్ ఆయా సామాజిక వర్గాలను ఉద్ధరించింది ఏమీ లేదు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం నగరం నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ భవన్. గడిచిన అయిదు సంవత్సరాల్లో కనీసం ఒక్కపైసా కూడా దీని అభివృద్ధి కేటాయించ లేదు. తన నివాసం, పార్టీ కార్యాలయాల కోసం వందల కోట్లు వెచ్చించి ప్యాలెస్‌లు కట్టుకున్న నాటి సీఎం వైస్ జగన్.. ఎస్సీల పట్ల కపటప్రేమ చూపారు. దీనికి నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్ భవన్ గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు కేటాయించిన నిధుల్ని దారి మళ్లించి నిర్మాణానికి తిలోదకాలు ఇచ్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

దళితుల్లో చైతన్యం, అభివృద్ధే లక్ష్యంగా...

గుంటూరు నగరంలో దళిత సామాజిక వర్గాల చైతన్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం నాటి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించి అమలు చేశారు. ఇందులో భాగంగా ఏసీకళాశాల ఎదురుగా అం బేద్కర్ భవన్ నిర్మించారు. దాదాపు నాలుగువేల చదరపు అడుగులుపైగా ఉన్న స్థలంలో భవనం నిర్మించారు. కాలక్రమేణ భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో 2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ నూతన భవనం కోసం శంకుస్థాపన చేసి భవన నిర్మాణాలు ప్రారంభిచారు. సెంట్రల్ ఏసీతో రెండు ఫ్లోర్స్ కోసం అప్పట్లోనే రూ.5కోట్లు అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం కేటాయించారు. తరువాత టీడీపీ ప్రభుత్వం నిర్మాణాలు కొనసాగించి గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటుపై ఫ్లోర్ కొంతభాగం పూర్తి చేయించారు. తరువాత కొత్త రాజధాని నిర్మాణం, దాని భూసేకరణ, పోలవరం నిర్మాణం వంటి వాటిలో పడి అంబేద్కర్ భవన్ నిర్మాణంలో జాప్యం చేశారు. అప్పటికే గ్రౌండ్‌ఫ్లోర్ పూర్తిచేసిన ఫ్లోరింగ్ పూర్తిచేశారు. మరో 25 నుంచి 30శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయి. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలను పూర్తిగా అటకెక్కించింది. గడిచిన అయిదు సంవత్సరాల్లో కనీసం ఒక్కపైసా కూడా చెల్లించదని సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీంతో నిర్మాణాలు ఎక్కడిక్కడ నిలిచిపోయి భవనం మరలా శిథిలావస్థలకు చేరుతోంది.

అంబేద్కర్ భవన్ ఘనకీర్తి...

నగరం నడిబొడ్డున ఏపీకళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్‌లో 500పైగా సీటింగ్ కెపాసిటి ఉంది. కళ్యాణ మండపంగా వాడుకునే వారు. అంతేకాకుండా అంబేద్కర్ భవన్‌పై భాగంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ శిక్షణ కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారు. నిరుద్యోగ ఎస్సీ, ఇతర సామాజిక వర్గాల యువతకు పోటీ పరీక్షల కోసం పెద్దమొత్తంలో నిధులు కేటాయించి శిక్షణ ఇచ్చేవారు. ఇక్కడ గ్రూపు 1, 2, 4 తోపాటు బ్యాంకు, స్టాఫ్‌సెలక్షన్ కమిషన్ ఉద్యోగాలకు శిక్షణ పొందిన అనేకమంది నేడు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో భవనం శిథిలావస్థకు చేరడం నూతన భవన నిర్మాణం కోసం 2013లో ఏర్పాట్లు చేసినా ఇప్పటికి పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వమైనా అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇక్కడ ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్‌ను ప్రస్తుతం వర్శిటీలో నిర్వహిస్తున్నారు. ఉద్యోగ, ప్రకటనలు లేక నిధులు లేక ప్రస్తుతం అక్కడ ఉండీ ఉపయోగం లేనట్లుగా స్టడీ సర్కిల్ తయారైందని నిరుద్యోగయువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యమంత్రిని కలిసి బాపట్ల ఎంపీ తెన్నేటి



బాపట్ల,జూన్ 30 : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నారా చంద్రబాబునాయుడు హయాంలో 9ఏళ్ళపాటు ఐపీఎస్ అధికారిగా వివిధ హోదాలలో పనిచేసిన ఆయన బాపట్ల పార్లమెంట్‌మెంబరుగా అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, స్కిల్‌సెన్సెస్ లాంటి అద్భుతమైన ప్రాజెక్టలలో కలిసి పనిచేయటం తనకెంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రికి తెలియజేశారు.

నూతన చట్టాలపై అవగాహన

బాపట్ల నుంచి పోలీసులకు జూమ్‌లో తరగతులు



బాపట్ల రూరల్, జూన్ 30: నూతన చట్టాలపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. బాపట్ల జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఐపీఎస్ దామోదర్ గుంటూరు రేంజ్ పరిధిలోని పోలీసు అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రేంజి పరిధిలోని పోలీసు అధికారులు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై నూతన చట్టాల గురించి తెలుసుకున్నారు. సోమవారం నుంచి అమల్లోకి రానున్న భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్యా అధీనయం చట్టాలు గురించి, పాతచట్టాలు-కొత్తచట్టాల మధ్య వ్యత్యాసాలు గురించి వివరించారు. అనంతరం పోలీసు అధికారుల సందేహాలను దామోదర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ గత చట్టాలలోని లోపాలను సవరించి ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా రూపొందించిన నూతన చట్టాలు జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయన్నారు. నూతన చట్టాలపై ప్రతి పోలీసు అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు.

సేవలు అభినందనీయం

అధికారులు, హోమ్‌గార్డులు పోలీసుశాఖకు అందించిన సేవలు అభినందనీయమని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన నలుగురు పోలీసులు, ఒక హోమ్‌గార్డుకు ఆదివారం పోలీసు కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని వారికి ఎస్పీ సూచించారు. ప్రజలకు నేరుగా సేవలందించడం పోలీసు ఉద్యోగంలోనే సాధ్యమన్నారు. ఇలాంటి ఉద్యోగంలో చేరటం గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. సుదీర్ఘకాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐలు పి.శ్యామలాదేవి, ఐ.మస్తానయ్య, బి.రాజమణి, పోలీసు అధికారి షేక్.కరీముల్లా, హోమ్‌గార్డు కె.కోటేశ్వరరావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు డి.శ్రీనివాసరెడ్డి, షేక్.మౌలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి కూలిన ఇంటి గోడలు

» భయాందోళనలో ఎస్టీ కాలనీవాసులు



కూలిన ఇంటి ముందు కుటుంబసభ్యులు

తోటవారిపాలెం(చీరాలటౌన్), జూన్ 30 : నిరుపేద ఇంటి గోడలు అర్ధరాత్రి వీసిన పెనుగాలులకు కూలాయి. దీంతో ఆ కుటుంబం తీవ్ర భయాందోళనకు గురైంది. ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు చూస్తోంది. వివరాల్లోకి వెళితే.. చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీ దండయ్య (ఎస్టీ) కాలనీకు చెందిన పొట్లూరి ఆంజనేయులు, చిన్నమ్మ దంపతులు. వీరికి సుమారు 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఇంటిని నిర్మించింది. దీంతో ప్రస్తుతం ఆ ఇంట్లో వృద్ధురాలైన తల్లి అన్నపూర్ణ, కుమారుడు వాసుతో నివాసం ఉంటున్నారు. వీరు చేపల వేటతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శనివారం అర్ధరాత్రి మండల పరిధిలో పెద్ద ఎత్తున గాలులు వీసాయి. ఇంటి గోడలు శిథిలావస్థలో ఉండడంతోపాటు నిరుపేదలు కావడంతో అక్కడే నివాసముంటున్నారు. ఒక్కసారిగా ఇంటి వెనుక గోడలు పెద్ద శబ్దంతో కూలాయి. భయాందోళన చెందిన వారు బయటకు పరుగుతీశారు. గోడలు వెను భాగం నేలవాలడంతో ప్రమాదం తప్పింది. ఒకవేళ ముందు భాగంలో జరిగి ఉంటే నష్టం జరిగిఉండేదని అంటున్నారు. శిథిలాలను శుభ్రం చేసి పక్కనే తలదాచుకున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు. కాలనీలో ఇలాంటి ఇళ్లు చాలానే ఉన్నాయి.

టైరు పేలి గ్రిల్స్‌ను ఢీకొన్న కారు

మార్టూరు, జూన్ 30 : చెన్నై నుంచి విశాఖ వెళుతున్న కారు వెనుక టైరు పేలడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనున్న ఇనుప గ్రిల్స్‌ను ఢీకొన్న సంఘటన ఆదివారం మధ్యాహ్నం మార్టూరు ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా జాతీయరహదారిపై ఫ్లైఓవరుపై జరిగింది. ఈ ప్రమాదంలో కారు దెబ్బతినగా కారును నడుపుతున్న రిశాంత్‌యాదవ్ క్షేమంగా బయటపడ్డారు. రోడ్డుపై సడన్‌గా జరిగిన ఈ ఘటనతో వెనుక వైపు నుంచి వస్తున్న వాహనదారులు ఆందోళనకు గురయ్యారు. హైవే మొబైల్ వారు సంఘటనా స్థలానికి చేరి అక్కడ నుంచి కారును తొలగించి ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

పండుగలా పింఛన్‌లను పంపిణీ చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య


చీరాల, జూన్ 30: ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యమై పండుగలా నిర్వహించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం పెన్షన్ల పంపిణీకి సంబంధించి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కొండయ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తొలసారిగా అన్న ఎన్టీఆర్ నెలకు రూ.35 చొప్పున పెన్షన్‌ను అందజేసి అర్హుల కళ్లలో ఆనందం చిందించారన్నారు. తరువాత చంద్రబాబు హయాంలో రూ.200 ఆ తరువాత పది రెట్లు పెంచి రూ.2000 చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనన్నారు. ప్రస్తుతం నెలకు రూ.4వేలతో పాటు పెండింగ్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున రూ.3వేలు, మొత్తం రూ.7వేలను పంపిణీ చేస్తూ చరిత్రను సృష్టిస్తున్న ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి లోపం లేకుండా పెన్షన్లు పంపిణీ పారదర్శకంగా జరిగేలా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25మంది దంపతులకు ఉచిత పరీక్షలు

ఇంకొల్లు, జూన్ 30 : ది ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం నోవా ఐవీఎఫ్ హాస్పిటల్స్ వారిచే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహించారు. 25 మంది దంపతులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు స్వప్న మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేసే ఉద్యోగులు, మేనరిక వివాహాలు చేసుకున్న వారిలో సంతానలేమి సమస్యలు ఎక్కువా ఉన్నట్లు చెప్పారు. దంపతులకు తగు సూచనలు సలహాలిచ్చారు. ఈ శిబిరంలో సొసైటీ అధ్యక్షుడు రావినూతల శ్రీనివాసరావు, వేణుకుమారి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

» టీడీపీ నేత డాక్టర్ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో దర్శిలో నిర్వహణ



రోగులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, జూన్ 30: దర్శిలో టీడీపీ నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు వైద్యం కోసం తరలివచ్చారు. గుంటూరుతోపాటు నరసరావుపేట నుంచి 20 మంది డాక్టర్లు పాల్గొని సేవలందించారు. డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి వైద్య బృందం అన్నిరకాల వైద్య పరీక్షలు చేశారు. ఐదువేల మందికి పైగా పాల్గొని వైద్యం చేయించుకున్నారు. కేన్సర్ స్కానింగ్‌తో పాటు అన్నిరకాల పరీక్షలతోపాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగానే దర్శిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుందు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

4న విద్యాసంస్థల బంద్

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 30 : నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ జూలై 4వతేదీన జరిగే దేశవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఆదివారం ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో వారు బంద్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజ శేఖర్‌లు మాట్లాడుతూ వన్ నేషన్- వన్‌ఎగ్జామ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్పకూలిందన్నారు. రాజ్యాంగంలో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వ చేతుల్లోకి తీసుకొని రాష్ట్రాల హక్కులను బలహీనపరిచి ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీసిందన్నారు. ఆయా సమస్యలపై జరిగే బంద్‌లో విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

బోలెడంత భరోసా

» పింఛన్‌ల పంపిణీకి అంతా రెడీ!

» జిల్లావ్యాప్తంగా విస్తృత ఏర్పాట్లు

» తూర్పునాయుడుపాలెం, రాజంపల్లిలో పాల్గొననున్న మంత్రి స్వామి

» ఇతరచోట్ల ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు హాజరు



అవ్వాతాతల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఒంటరి, వింతతు మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులకు భవిష్యత్ భరోసాపై నమ్మకం ఏర్పడింది. వీరికి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారు. దాన్ని ఏప్రిల్ నెల నుంచి లెక్కగట్టి మొత్తం రూ.7 వేలు ఇవ్వనున్నారు. దివ్యాంగులకు ఇప్పటి వరకూ ఇస్తున్న రూ.3వేల పింఛన్‌ను రెట్టింపు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, వ్యాధులతో మంచానికే పరిమితమైన వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలకు పెంచారు. ఆ మొత్తాన్ని సోమవారం నుంచి ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం ఆరు గంటల నుంచే ప్రక్రియ ప్రారంభంకానుంది. తొలిరోజే నూరు శాతం పంపిణీ లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళిక కను రూపొందించింది.

ఒంగోలు/ఒంగోలు నగరం జూన్ 30 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో కూటమి తరఫున టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఫింఛన్ మొత్తాల పెంపు అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోపే అమల్లోకి వస్తోంది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఇతర తీవ్రవ్యాధుల బారిన పడిన వారికి ఎన్టీఆర్ భరోసా పేరుతో పెంచిన పింఛన్ అందనుంది. ఇప్పటి వరకూ నెలకు రూ.3వేలు ఇస్తుండగా దానిని ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇక నుంచి రూ.4వేలు ఇవ్వనుంది. అంతేకాక ఎన్నికల మేనిఫెస్టోలో ఫింఛన్ మొత్తాల పెంపు ప్రకటించి మూడు మాసాలు కాగా ఒక్కో నెలకు రూ.వెయ్యి వంతున మూడువేలు కలిపి జూలై ఫింఛన్‌గా రూ7వేల మొత్తాన్ని అందిస్తోంది.

జిల్లాలో మొత్తం 2.93లక్షల పింఛన్లు

జిల్లాలో సుమారు 2.93 లక్షల మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకూ నెలకు రూ.87.60 కోట్ల మేర పింఛన్ సొమ్మును ఇస్తున్నారు. రూ4వేలకు పెంపు ద్వారా ఆ మొత్తం రూ.124.64 కోట్లు కానుంది. అలాగే మూడు మాసాల బకాయి రూ.3వేల ప్రకారం మరో రూ.75.64 కోట్లు కలిపి సోమవారం రూ.7వేల వంతున సుమారు రూ 200.11 కోట్లు ఇవ్వనున్నారు. జిల్లా యంత్రాంగం అందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. సోమవారమే అందరికీ పింఛన్ చేతికి అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దీంతో గ్రామాల్లో లేని వారు, ఇతర ప్రాంతాలకు వలసపోయిన వారిని కూడా ఆదివారమే ఫోన్‌చేసి గ్రామాలకు రప్పించాలని, లేని సందర్భంలో మంగళవారం వారికి పింఛన్ అందించాలని ప్రభుత్వం నుంచి సిబ్బందికి ఆదేశాలు అందాయి.

ప్రత్యేక యాప్

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. దీని ద్వారా లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వేలిముద్ర, ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా పింఛన్‌ను పంపిణీ చేయాల్సి ఉంది. ఈ యాప్‌ను జిల్లాలో పింఛన్ల పంపిణీ విధులు కేటాయించిన 5,600 మంది సిబ్బంది ఫోన్‌లలో ఆదివారమే డౌన్‌లోడ్ చేసుకున్నారు. అవసరమైన నగదును శనివారమే డ్రా చేసి సిబ్బందికి అందజేశారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం ఆడియో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

లబ్ధిదారులకు పింఛన్‌తోపాటు సీఎం సందేశ పత్రం

సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు ఇవ్వడంతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోతో ముద్రించి ఉన్న సందేశ పత్రాన్ని కూడా అందించనున్నారు. దీంతోపాటు పింఛన్ పంపిణీ చేసినట్లుగా మరో పత్రం ఇవ్వనున్నారు. లబ్ధిదారుల నుంచి సంతకం కానీ, వేలిముద్ర కానీ తీసుకోనున్నారు.

పండుగలా కార్యక్రమ నిర్వహణ

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలలో కీలకమైన ఫించన్‌ల పెంపును తొలిగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవైపు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును అందజేస్తూనే మరోవైపు స్థానికంగా చిన్నచిన్న సమావేశాలు నిర్వహించాలని సూచించింది. అందులో కీలక ప్రజాప్రతినిధులంతా భాగస్వామ్యం కావాలని ప్రభుత్వం తరఫున, అలాగే పార్టీకి చెందిన ముఖ్యనాయకుల నుంచి గ్రామ, వార్డు స్థాయి వరకు నేతలంతా పాల్గొనాలని టీడీపీ అధిష్ఠానం ఆదేశించింది. తదనుగుణంగా సోమవారం జరిగే పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీకి చెందినప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలంతా పాల్గొననున్నారు.

జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ఉదయం ఆరు గంటలకు తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోనూ, అనంతరం 8 గంటలకు దర్శి మండలం రాజంపల్లిలోనూ పాల్గొననున్నారు. ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు వారివారి పరిధిలో పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించుకున్నారు.

5,600 మంది సిబ్బంది సేవలు

జిల్లావ్యాప్తంగా సోమవారం ప్రారంభం కానున్న పింఛన్ల పంపిణీ బాధ్యతను 5,600 మంది ఉద్యోగులకు అప్పగించారు. వీరిలో 717 మంది సచివాలయ సిబ్బంది, మిగిలిన వారు వివిధ శాఖలకు చెందిన పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నారు. ఒక్కొక్కరికి 50 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసే బాధ్యతను ఇచ్చారు. వీరు సోమవారం ఉదయం 6 గంటల నుంచే పింఛన్ పంపిణీని ప్రారంభించాల్సి ఉంటుంది. తొలిరోజే నూరు శాతం పంపిణీ లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.

పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు

పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవాంతరం లేకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. పర్యవేక్షణ కోసం జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించింది. జిల్లా కేంద్రంలో టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా ఏర్పాటు చేశారు. పంపిణీ సమయంలో యాప్‌లో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాల్సి ఉంటుంది. ఇదికాక ఒక్కో సచివాలయం పరిధిలో ఏసమయంలో ఎంత మేర పంపిణీ జరిగిందో ప్రతి గంటకూ మానిటరింగ్ చేసే విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఎక్కడైనా పంపిణీ నత్తనడకన సాగుతుంటే అధికారులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని వేగవంతం చేయనున్నారు.

పదవులు ఔట్!

» వైసీపీ నుంచి ఒక్కొక్కటిగా చేజారుతున్న వైనం

» ఇప్పటికే సొసైటీల పీఐసీలు తొలగింపు

» నామినేటెడ్ పోస్టులను వదులుకుంటే ఓకే... లేకుంటే తొలగింపు

» మునిసిపాలిటీలు, మండల పరిషత్‌లపై టీడీపీ దృష్టి

» గిద్దలూరు నగరపంచాయతీ అధికార పార్టీ వశం

» జిల్లా పరిషత్‌పై ప్రత్యేక దృష్టి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

క్షేత్రస్థాయిలో కీలకమైన పదవులన్నీ ఒక్కొక్కటిగా వైసీపీ చేజారిపోతున్నాయి. క్రమేపీ అవి టీడీపీ ఖాతాలో చేరుతున్నాయి. నామినేటెడ్ పదవులను కొందరు వైసీపీ నాయకులు స్వచ్ఛందంగా వదులుకోగా మరికొందరు వేచిచూసే ధోరణిలో ఉన్నారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వైసీపీ నాయకులకు కట్టబెట్టిన పదవులు ఊడిపోయాయి. మార్కెట్ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవులపై ప్రభుత్వం తాజాగా దృష్టి సారించింది. శాసనసభ్యులు వారి పరిధిలోని మండల పరిషత్‌లు, మునిసిపాలిటీలపై దృష్టిసారించారు. ఇప్పటికే గిద్దలూరు నగర పంచాయతీలో టీడీపీ చేజిక్కగా మరికొన్ని మునిసిపాలిటీలలో రాజకీయ అలజడి ఆరంభమైంది. ఇక ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు ఇతరత్రా పదవుల విషయానికొస్తే చట్టసవరణకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తుండగా ఎక్కువ మంది వైసీపీ ప్రజాప్రతినిధులు అధికార పార్టీలో చేరేందుకు క్యూ కట్టారు. దీంతో రానున్న కొద్దిరోజుల్లోనే జిల్లాలోని స్థానిక సంస్థల అధికారం కూడా వైసీపీ నుంచి టీడీపీ చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉంది.

సహకార పదవులకు చెల్లుచీటీ

వైసీపీ అధికారంలో ఉండగా సహకార సంఘాల ఎన్నికల జోలికి వెళ్లలేదు. సెంట్రల్ బ్యాంకు పాలకమండలితోపాటు 174 సహకార సంఘాల పదవులను నామినేటెడ్ పద్ధతిలో వైసీపీ నాయకులకు కట్టబెట్టి ముందుకు సాగారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రాగానే వేటు వేసింది. సెంట్రల్ బ్యాంకు నుంచి సొసైటీల వరకు నాన్ అఫిషియల్ కమిటీల్లో ఉన్న వైసీపీ నాయకులను తొలగించి అధికారులను పర్సన్‌ఇన్‌చార్జిలుగా నియమించింది. దీంతో ఒక్కసారిగా కొన్నివందల మంది వైసీపీ నాయకులు పదవులు కోల్పోయారు.

రాజీనామా చేయని వారిని తొలగించేందుకు సిద్ధం

జగన్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో అనేక మందికి డైరెక్టరు, చైర్మన్ పదవులను కేటాయించారు. ఆ రకంగా మన జిల్లాలో ఆయా కార్పొరేషన్లకు చైర్మన్‌లు, డైరెక్టర్‌లుగా నియమితులైన వారు సుమారు 30మందికి పైగా ఉన్నారు. వీరిలో కొందరు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. కీలకమైన మార్కెట్ కమిటీల చైర్మన్‌లు ఇతర పాలకమండలి సభ్యులుగా కూడా వైసీపీ వారే ఉండగా వారిలో కొందరు రాజీనామాలు చేశారు. మరికొందరు ఎన్నికలకు ముందు, ఆతర్వాత టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లి పదవులను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. రాజీనామా చేయని వారిని తొలగించేందుకే ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

టీడీపీ చేతిలోకి గిద్దలూరు నగర పంచాయతీ!

గిద్దలూరు నగర పంచాయతీలో వైసీపీ చైర్మన్‌తోపాటు ఎక్కువ మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. 20 మంది కౌన్సిలర్లు ఉన్న నగర పంచాయతీలో గత ఎన్నికల్లో టీడీపీ పక్షాన ముగ్గురు మాత్రమే గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. ఆదివారం చైర్మన్, మరో ఐదుగురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో సైకిలెక్కారు. దీంతో కౌన్సిల్‌లో టీడీపీ సభ్యుల సంఖ్య 11కి చేరి ఆపార్టీకి మెజారిటీ లభించింది. కనిగిరిలోనూ ఇదే తరహా ఆలోచనతో ఎక్కువ మంది కౌన్సిలర్లు శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరయ్యారు. కొన్ని అవినీతి వ్యవహారాలపై ఎమ్మెల్యే ఉగ్ర దృష్టిసారించటంతో వైసీపీ కౌన్సిలర్లలో ఆందోళన ఆరంభమైనట్లు తెలుస్తోంది. మార్కాపురంలో కొందరు కౌన్సిలర్లు టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లారు. ఒంగోలులో ఎన్నికలకు ముందే నలుగురు కార్పొరేటర్లు టీడీపీలో చేరగా ఇప్పుడు చాలా మంది క్యూ కట్టారు. అద్దంకిలోనూ మంత్రి రవికుమార్ ఊ అంటే వైసీపీ కౌన్సిలర్లు మొత్తం పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారు. చీరాలలో వైసీపీలోని ఆమంచి వర్గం టీడీపీ ఎమ్మెల్యేకు అనుకూలంగా వ్యవహరించే అవకాశం కనిపిస్తోంది. ఈనేపథ్యంలో కార్పొరేషన్, మునిసిపాలిటీలలో మున్ముందు ఏమి జరుగుతుందనేది చర్చనీయాంశమైంది. అలాగే మండల పరిషత్‌లు కూడా కీలకం కావడంతో వాటిపైనా చర్చ ఆరంభమైంది.

జడ్పీపై ప్రత్యేక దృష్టి

జిల్లా పరిషత్ వైసీపీ చేతిలో ఉంది. చైర్‌పర్సన్ వెంకాయమ్మ కుమారుడు దర్శి ఎమ్మెల్యేగా కూడా గెలుపొందారు. ఎట్టిపరిస్థితుల్లో జడ్పీని కాపాడుకోవాలని ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి ముందుచూపుతో ఉన్నారు. అయితే టీడీపీ అధిష్ఠానం, జిల్లాలోని ముఖ్యనాయకులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలలో సుమారు 20 మంది జడ్పీటీసీ సభ్యులు టీడీపీ ఎమ్మెల్యేలకు టచ్‌లోకి వెళ్లారు. బూచేపల్లి ఎమ్మెల్యేగా ఉన్న దర్శిలో ఎన్నికలకు ముందే ఒకరు టీడీపీకి మద్దతు ప్రకటించగా, ప్రస్తుతం మరో ఇద్దరు గోడదూకేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.



ఎమ్మెల్యే ముత్తుములతో టీడీపీలో చేరిన నగర పంచాయతీలోని వైసీపీ కౌన్సిలర్లు

తొందరపడ వద్దని టీడీపీ అధిష్ఠానం సూచన

టీడీపీ అగ్రనాయకత్వం ఈ విషయంలో తొందరపడవద్దని సూచిస్తున్నట్లు తెలిసింది. గత జగన్ ప్రభుత్వం ఎంపీపీలు, మునిసిపల్, జడ్పీ చైర్మన్ లాంటి పదవులకు పాలకమండలి ఏర్పడిన తర్వాత నాలుగు సంవత్సరాలపాటు అవిశ్వాస తీర్మానం పెట్టకూడదన్న నిబంధన విధించింది. దాన్ని మార్చాలంటే ప్రస్తుత రాష్ట్ర మంత్రి వర్గం ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

నాలుగేళ్ల నిబంధనను రెండేళ్లకు మారిస్తే అవిశ్వాస తీర్మానాలు పెట్టుకునేందుకు అవకాశం వస్తుంది. ఆవిధంగా ముందుకుపోతే మంచిదని టీడీపీలోని ముఖ్యనేతలు భావిస్తున్నారు. ఈలోపు వైసీపీ నుంచి కలిసి వచ్చే వారిని కలుపుకుని కొన్ని మండలాలను తమవశం చేసుకోవాలని కొందరు ఎమ్మెల్యేలు యోచిస్తున్నారు. దీంతో ఏరూపంలోనైనా రానున్న కొద్దిరోజుల్లో మండల పరిషత్‌లు, జడ్పీ కూడా వైసీపీ చేజారే అవకాశం కనిపిస్తోంది.

మృత్యు కుంట

» ప్రమాదవశాత్తు పడి ఇద్దరు విద్యార్థుల మృతి

» తూర్పువీరాయపాలెంలో విషాదం

» కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు



మృతదేహాల వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

దర్శి, జూన్ 30 : ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పువీరాయపాలెంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థులు వాగు కుంటలో పడి మృతి చెందారు. బహిర్భూమికి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తూర్పువీరాయపాలెంలో గత నెలలో ఆంజనేయస్వామి తిరునాళ్ల జరిగింది. సంప్రదాయం ప్రకారం నెల రోజులకు పొంగళ్లు పెట్టి మొక్కు తీర్చుకుంటారు. అందులోభాగంగా గ్రామంలో ఆదివారం నెల పొంగళ్ల ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ బంధువులను పిలుచుకున్నారు. అందులోభాగంగా ఎస్సీ కాలనీకి చెందిన గర్నెపూడి ప్రసాద్ కుమార్తెలు, మనుమళ్లు కూడా గ్రామానికి చేరుకున్నారు. తాతయ్య ఇంటికి వచ్చిన పొదిలి మండలం ఏలూరుకు చెందిన ధర్నాశి వీరమణికంఠ (10), అద్దంకి మండలం వేలమూరిపాడుకు చెందిన పులి రాఘవేంద్ర(10) ఆదివారం ఉదయం ఊరి పక్కనే ఉన్న వాగు వద్దకు బహిర్భూమికి వెళ్లారు. వాగులో నీటి అవసరాల కోసం కుంట తీయగా, అందులో సంవృద్ధిగా నీరు చేరింది. కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం కుంట వద్దకు వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తూ జారిపడ్డారు. అదేసమయంలో అక్కడికి వెళ్లిన మరో బాలుడు చూసి పరుగెత్తుకుంటూ గ్రామంలోకి చేరుకొని కుటుంబసభ్యులకు విషయం చెప్పాడు. దీంతో వారు కుంటలోకి దిగి గాలింపు చేపట్టగా ఇద్దరి విద్యార్థుల మృతదేహాలు బయటపడ్డాయి. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కుటుంబసభ్యుల రోదన వర్ణణాతీతమైంది. గ్రామంలో తీవ్ర విషాద చాయలు నెలకొన్నాయి. ఈ ఘటనతో నెల పొంగళ్లను సాదాసీదాగా నిర్వహించి పూర్తిచేశారు.

బాధితులను పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్

విద్యార్థుల మృతదేహాలను టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్ సందర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. దర్శి సీఐ షేక్ సమీముల్లా, ఎస్సై సుమన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేసున్నారు.

ఏపీఈఏపీ సెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

» నేటి నుంచి ప్రక్రియ ప్రారంభం

ఒంగోలు (విద్య), జూన్ 30 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీఈఏపీసెట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ప్రవేశ కన్వీనర్ డాక్టర్ బీనవ్య విడుదల చేశారు. ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ సోమవారం నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. 7వరకూ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ఈనెల 4నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. 8నుంచి 12వ తేదీ వరకూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న కళాశాలలకు ప్రాధాన్యతాక్రమంలో ఆప్షన్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈనెల 13న ఆప్షన్ల మార్పునకు అవకాశం కల్పించారు. 16న సీట్లు కేటాయిస్తారు. 17నుంచి 22 వరకు విద్యార్థుల కళాశాలల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. జులై 19నుంచి తరగతులు ప్రారంభమవుతాయని షెడ్యూల్‌లో పేర్కొన్నారు.


అక్రమాలకు అడ్డా మార్కెట్ యార్డ్

» ప్రాంగణంలో యథేచ్ఛగా మద్యం సేవించడం, పేకాట

» పట్టించుకోని అధికారులు

మార్టూరు, జూన్ 30 : నిత్యం రైతులతో కళకళలాడాల్సిన వ్యవసాయమార్కెట్ యార్డుల ప్రాంగణాలలో అసాంఘిక శక్తులు రాజ్యమేలుతున్నారు. మార్టూరు పట్టణం నడిబొడ్డున అక్రమ కార్యకలాపాలకు అనువైన ప్రదేశం ఉందంటూ కొందరు చెలరేగిపోతున్నారు. పట్టపగలు సైతం యథేచ్ఛగా మందు బాబులు పండుగ చేసుకుంటున్నారు. వారికితోడు పేకాట, మూడు ముక్కలాట, బెట్టింగ్‌లు, చిత్తుబొమ్మ, చింతపిక్కలాటలతో యువకులు జోరుగా పగలు రాత్రిళ్లు మార్కెట్ యార్డుల వద్ద ఆడుతున్నారు. మార్టూ రులో కోణిదెన రోడ్‌లో వ్యవసాయ మార్కెట్ యార్డు ఉంది. అందులో ఒక వైపు వ్యవసాయాధికారి కార్యాలయం, ఉద్యాన అధికారి కార్యాలయం, రైతు భరోసా కేంద్రం ఉన్నాయి. మరో వైపు రైతుల సమావేశాలు కోసం మొదటి అంతస్తు భవనం నిర్మాణం చేశారు. గతంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో మార్టూరు మార్కెట్ యార్డు ఉండేది. అయితే గత ప్రభుత్వం మార్టూరు మార్కెట్ యార్డును సంతమాగులూరు నుంచి తీసివేసి పర్చూరు మార్కెట్ యార్డులో కలిపేశారు. దాంతో మార్టూరు యార్డు నుంచి ఉద్యోగులతోపాటు, కార్యాలయం కూడా సంతమాగులూరు వెళ్లిపోయింది. ఇక మార్టూరు యార్డులో ఆలనా పాలనా చూసే వారు కరువయ్యారు. యార్డ్ ప్రాంగణం అంతా అక్రమార్కుల అరణ్యంలా మారిపోయింది. ఇటీవల 10 రోజులు కిందట కొంతమంది యువకులు మూడు ముక్కలాట ఆడుతుండగా వారిలో ఒక యువకుడు మరో యువకునిపై బీరుసీసాలతో దాడి చేసిన సంఘటన జరిగింది. గతంలోనూ మద్యం సేవించేసమయంలోనూ, పేకాట ఆడుతున్న సమయంలోనూ ఇతరత్రా యువకుల మధ్య గొడవలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా రాత్రిళ్లు చీకటి పనులకు మరింత అనుకూలంగా ఈ ప్రదేశం ఉందని పోకిరి రాయుళ్లు చెపుతున్నారు. యార్డ్ ప్రదేశంలో నేలపై పగిలిన మద్యం సీసాల గాజుపెంకులు మనకు దర్శనమిస్తుంటాయి. వాస్తవంగా రోజూ ఉదయాన్నే లేదా సాయంత్రం సమయంలో యార్డు పరిసరాల్లోని సీనియర్ సిటిజన్స్ మహిళలతో సహా యార్డులోపలకు వాకింగ్ కు వస్తుంటారు. అయితే యార్డులో నడవడానికి వీల్లేకుండా నేలపై గాజుపెంకులు ఉండడం, విచ్చలవిడితనంగా వ్యవహరించే యువకులు ఉండడంతో వారు వాకింగ్‌కు రావడం మానేశారు. ఈ విధంగా యార్డులో ఇష్టారీతిన వ్య వహరిస్తున్నా యార్డు తరపున అదేమిటని అడిగే నాథుడే లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేగాకుండా రైతుల సమావేశాలు కోసం ఏర్పాటు చేసిన భవనంపైకి వెళ్లే మెట్లను కూడా ధ్వంసం అవుతున్నాయి. ఈ భవనంలోపల కూడా మందుబాబులు కారణంగా టాయ్‌లెటు తలుపుల్లు కూడా ధ్వంసం అయ్యాయి కిటికీలు రెక్కలను విరగ గొట్టారు.. కరెంటు సామానును కూడా పగల గొట్టారు.





1. కూరగాయల మార్కెట్ సమీపంలో యార్డు గోడౌన్ వద్ద మందుబాబులు
2. యార్డ్ ఆవరణలో ఉన్న మద్యం సీసాలు
3. రైతు భవనంలో పగిలిపోయిన మెట్లు
4. జూదం ఆడుతూ ఇలా

గోడౌన్ వద్ద అదే పరిస్థితి

వ్యవసాయమార్కెట్ యార్డు నిధులతో రైతులు తీసుకు వచ్చిన పంట సరుకును నిల్వ చేయడానికి గత ఐదేళ్ల క్రితం కూరగాయల మార్కెట్ సమీపంలో సుగాలి కాలనీకి వెళ్లే రోడ్‌లో సుమారు 2వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఒక గొడౌన్ భవనాన్ని నిర్మించారు. శనగల కొనుగోలు సమయంలో మాత్రం అక్కడ రైతులతో కళకళ లాడుతుండేది. అయితే గత కొంతకాలంగా ఈ గొడౌన్ ప్రాంగణం అంతా మందు బాబులుతో నిండిపోయింది. ఉదయం సమయంలోనే మందు బాబులు అక్కడే తిష్టవేస్తున్నారు. కొంతమంది చదువుకుంటున్న యువకులు కూడా బార్ అండ్ రెస్టారెంట్‌గా ఈ ప్రదేశాన్ని మలుచుకున్నారు. గోడౌన్ భవనం ప్లాట్‌ఫాంపై ఖాళీ మద్యం సీసాలు, నేలపై పగిలిన మద్యం సీసాల గాజు పెంకులతో మనకు అక్కడ అసభ్యకరమైన దృశ్యాలు కనిపిస్తుంటాయి. గ్రామానికి దూరంగా చాటుగా చుట్టూ ప్రహరీ గోడల మధ్య ఉన్న ఈ గొడౌన్ ప్రాంగణంలో ప్రమాదాలకు, విచ్చలవిడి పనులుకు, పోకిరి రాయుళ్లకు అనువైన ప్రదేశంగా కనిపిస్తున్నది. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ గొడౌన్ భవనం వద్ద కనీసం యార్డు వారు ఒక వాచ్‌మన్‌ను కూడా ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు విమర్శిస్తున్నారు. ఈ భవనంలోకి వెళ్లే ప్రారంభంలో మెయిన్ గేట్ కూడా పడిపోయేదశలో ఉందంటే యార్డుకు సంబంధించిన అధికారులు ఎంత నిర్లక్ష్య వైఖరిగా ఉన్నారంటే మనం అర్థం చేసుకోవచ్చు. రైతుల కోసం, రైతు అవసరాలు కోసం ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డులు, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే మార్కెట్ యార్డులు పనితీరు సక్రమంగా ఉండడంతో పాటు వాటి ఆస్తులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులతోపాటు, సంబంధిత అధికారులపై ఉంది.



అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటున్న చెరుకూరు టీడీపీ శ్రేణులు

మొక్కులు తీర్చుకున్న అభిమానులు

చెరుకూరు(పర్చూరు), జూన్ 30 : టీడీపీ విజయం, పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గెలవడంపై చెరుకూరు గ్రామస్థులు ఆదివారం కాకుమాను మండలం కొండపాటూరు గ్రామంలోని పోలేరమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు 150 మంది అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తలనీలాలు సమర్పించి మేకపోతును సమర్పించారు. మొ క్కులు తీర్చుకున్న వారిలో దాసరి రామకృష్ణ, రమేష్, మాధవరావు, రాముడు, అజయ్, సుబ్బారావు, పెద్దబాబు, నాగేశ్వరరావు, గడ్డం నాగేశ్వరరావు, మస్తాన్, మసూద్, పఠాన్ జిలానీ ఉన్నారు.

దేవరపల్లిలో ఏలూరి పింఛన్‌ల పంపిణీ

నేడు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేత

పర్చూరు, జూన్ 30 : ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని దేవరపల్లిలో సోమవారం ప్రారంభించనున్నారు. ఈమేరకు ఆయన ఆదివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆ వివరాలు వెల్లడించారు. టీడీపీ ఇచ్చిన హామీలో భాగంగా పెంచిన పింఛన్‌ను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు ఏలూరి చెప్పారు. పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 43,533వేల మందికి పింఛన్‌లు అందనున్నట్లు చెప్పారు. దేశ చరిత్రలోనే సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నేరుగా లబ్ధిదారుల చెంతకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం ఇదే తొలిసారన్నారు. ఒకే సారి రూ.1000 పెంచడంతోపాటు ప్రటకించిన నెల నుంచి మూడు నెలలకు రూ.3000వేలను కలిసి మొత్తం రూ.7000 అవ్వాతాత, దివ్యాంగులు ఇతర లబ్ధిదారులకు అందిస్తున్నట్లు ఏలూరి చెప్పారు. చంద్రబాబు నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల్లో ఆనందరం వెల్లివిరగా, పండుగ వాతావరణం కన్పిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి పింఛన్ పంపిణీలో మానసిక క్షోభకు గురిచేశారన్నారు. ప్రజలంతా మోసకారి వైసీపీకి చరమగీతంపాడి, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. నియోజకవర్గాలన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు తనవంతం కృషి చేస్తానని ఏలూరి స్పష్టం చేశారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి సక్రమంగా పింఛన్‌లను అందజేయాలని ఏలూరి కోరారు.

సుస్థిర వ్యవసాయంపై అవగాహన

మార్టూరు, జూన్ 30 : అధిక దిగుబడుల కోసం పంటలకు వినియోగించే రసాయనిక ఎరువులు, పురుగు మందులు పని చేయాలంటే రైతులు భూమి సేంద్రియ కర్బనం పెంచుకోవలసిన అవసరం ఉందని గాండీవ రైతు ఉత్పత్తి దారుల సంస్థ చైర్మన్ పీ శరత్‌బాబు అన్నారు. ఆదివారం మార్టూరులో రైతులు సుస్థిర వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకోవాలని కృషి జీవన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్‌వైఎస్ఎస్ సంస్థకు చెందిన రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శరత్‌బాబు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ విధానాలపట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి రైతు దుక్కి దశ నుంచి సేంద్రియ ఎరువును వినియోగించాలన్నారు. అంతేగాకుండా సొంతంగా సేంద్రియ ఎరువును తయారు చేసుకునే వారికి సంస్థ సలహాలను ఇస్తుందన్నారు .అనంతరం భూసార ప్రాముఖ్యత, పంట మార్పిడి ఆవశ్యకత, పలు రకాల పంటలసాగు ప్రాధాన్యత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. తరువాత తొలకరి జల్లులతో దుక్కి దున్ని భూసారం పెంచేవిధంగా పలు రకాల విత్తనాలతో పచ్చిరొట్ట ఎరువుల సాగుకై రైతులకు విత్తనాలను అందచేశారు. జామ రైతులు ఎదొర్కుంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు నుంచి పల్లపోతుల శబరినాథ్‌తోపాటు మార్టూరు ప్రాంత రైతులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు

చినగంజాం, జూన్ 30 : ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి హెచ్చరించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి ఆదివారం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం కరపత్రాలను అందజేశారు. పింఛన్ అందజేయడానికి ముందు ముఖ్యమంతి సందేశాన్ని పింఛన్‌దారులకు సిబ్బంది చదివి వినిపించాలని సూచించారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లేటప్పుడు వలంటీర్లను తీసుకొని వెళ్లరాదని, గుంపులుగా వెళ్లకూడదన్నారు. ప్రశాంత వాతావరణంలో పింఛన్లను సోమవారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు అందజేయాలన్నారు. ఇళ్ల దగ్గర లేనివారికి మంగళవారం అందజేసి వంద శాతం పూర్తి చేయాలన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సక్రమంగా నిర్వహించేందుకు పర్యవేక్షణాధికారులను నియమించినట్లు తెలిపారు. చినగంజాం 1, 2కు మండల ప్రత్యేకాధికారి హనుమంతరావు, రాజుబంగారుపాలెం, పెదగంజాం 1, 2, మున్నంవారిపాలెం గ్రామాలకు తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు, సంతరావూరు, గొనసపూడి, కడవకుదురు 1, 2కు ఈవోపీఆర్డీ వేణుగోపాలకృష్ణమూర్తి, మోటుపల్లి, పల్లెపాలెం, కొత్తపాలెం గ్రామాలకు ఎంఈవో బి.అజయ్‌బాబులను నియమించినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో తెలిపారు.



సిబ్బందికి పత్రాలను పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో

వివాదాలు వద్దు.. అభివృద్ధే ముద్దు

» ఎమ్మెల్యే కొండయ్య » అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.50వేల విరాళం అందజేసిన వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చీరాల, జూన్ 30 : నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం కల్పిస్తాం.. ఎవరినీ ఇబ్బంది పెట్టం.. వివాదాలు వద్దు... అభివృద్ధే ముద్దు అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఏదన్నా సమస్యలుంటే తనకు నేరుగా చెప్తే ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామన్నారు. రోటరీ కమ్యూనిటీ హాలులో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలు దాసు రామకృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే కొండయ్యకు ఆత్మీయ సన్మాన సమావేశం నిర్వహించారు. సన్మానగ్రహీత కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిలో పోటీ పడదామన్నారు. ఒక క్రమపద్ధతిలో అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కార్యాచరణతో అడుగులు వేస్తున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, ఉపాధి రంగాలను మెరుగుపచడం, టెక్స్‌టైల్ పార్కుల, టూరిజం అభివృద్ధి ఇలా ఒక్కొక్కటీ దశలవారీగా సత్ఫలితాలు సాధించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతనిధులు అన్న క్యాంటీన్ ఏర్పాటు, నిర్వహణలో తమవంతు భాగస్వామ్యంగా రూ.50వేల విరాళాన్ని ఎమ్మెల్యే కొండయ్యకు అందజేశారు. త్వరలోనే అన్న క్యాంటీన్ పునఃప్రారంభమవుతుందని కొండయ్య తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేటపాలెం మండలం పాపాయిపాలెంలో జరిగిన దేవర కొలుపుల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తరువాత రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ చీరాల శాఖ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తదనంతరం గాంధీనగర్ పంచాయతీ హౌసింగ్ కాలనీలో కల్యాణ మండపంలో కాలనీ వాసులు కొండయ్యకు ఆత్మీయ సన్మానం చేశారు. వారికి అండగా ఉంటానని కొండయ్య ఆ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు. రాత్రికి బుర్లవారిపాలెంలో జరిగిన దేవర కొలుపుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాకర్స్ అసోసియేషన్ ఆత్మీయ సన్మానంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

యదలమ్మ తల్లికి కొండయ్య పూజలు

చీరాల, జూన్ 30 : నియోజవకర్గ ప్రజలను చల్లగా కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య గవినివారిపాలెంలోని యదలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి యదలమ్మ తరునాళ్ల అత్యంత వేడుకగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. తిరునాళ్లకు ఎమ్మెల్యే కొండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్దసంఖ్యలో కొండయ్యను ఆప్యాయంగా పలకరించేందుకు పోటీ పడ్డారు. కార్యక్రమంలో భక్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ నవజీష్

ఆధునిక వైద్యంపై అవగాహన పెంచుకోవాలి

ఇంకొల్లు, జూన్ 30 : గ్రామీణ వైద్యులు ఆధునిక వైద్యంపై అవగాహన పెంచుకోవాలని గుంటూరు సుహా హాస్పిటల్స్ ప్రముఖ వైద్యుడు నవజీష్ సూచించారు. ఆదివారం ఇంకొల్లు మండల ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ఆర్ఎంపీ, పీఎంపీలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రముఖ డాక్టర్లు అనిల్, దాసు ఎముకలు, ఆస్తమా, నరాల సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగించారు. మండల ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఇంతియాజ్, సెక్రటరీ నాగండ్ల శ్రీనివాసరావు, షేక్ ఉస్మాన్, రఫీ, బాషా ఇంకొల్లు, మార్టూరు, చినగంజాం మండలాల ఆర్ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.



గ్రంథపాలకుడు జానకిరామారావు దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు

గ్రంథపాలకుడికి సన్మానం

మార్టూరు, జూన్ 30 : మార్టూరు శాఖ గ్రంథపాలకుడు పావులూరి జానకి రామారావు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం సహచర ఉద్యోగులు, పలువురు ఉపాధ్యాయులు రామారావు దంపతులను శాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రకాశం జిల్లా సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేయగా, అద్దంకి గ్రంథపాలకులు సుగుణారావు, జిల్లా యూనియన్ నాయకుడు ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు శివరామకృష్ణ, చట్టి శ్రీనివాసరావు, విశ్రాంత గ్రంథపాలకులు బృందావనం లక్ష్మీనాథ్, రమేష్ పాల్గొన్నారు.

ఖోఖోతో పంగులూరుకు జాతీయ స్థాయి గుర్తింపు

ఏపీ కార్యదర్శి సీతారామిరెడ్డి

పంగులూరు, జూన్ 30 : మూడు దశాబ్దాల ఖోఖో క్రీడా ప్రస్థావనతో క్రీడారంగంలో పంగులూరు కీర్తి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిందని ఏపీ ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం సందర్భంగా ఆదివారం పంగులూరులో ఖోఖో క్రీడాకారులు క్రీడా పతాకాలు, నేతల ఫొటోలతో కూడిన ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాకారుల ర్యాలీని టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, రాష్ట్ర కార్యదర్శి సీతారామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామిరెడ్డి మాట్లాడుతూ ఖోఖో ఖిల్లాగా పేరుగడించిన పంగులూరులో వందల సంఖ్యలో క్రీడాకారులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దారన్నారు. భవనం కాశీవిశ్వనాథరెడ్డి, శివారెడ్డి అంతర్జాతీయ ఖోఖో పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన సందర్భాలను గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతమైన పంగులూరు, బూదవాడ గ్రామాలలో ఖోఖో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య నేతృత్వంలో ఉన్నతాధికారులు, క్రీడా సంఘాలు, ఈ ప్రాంత ప్రజల సహకారంతో మూడు సార్లు జాతీయ స్థాయి, ఎనిమిదిసార్లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఖోఖో క్రీడకు ఎంతో ప్రాచుర్యం లభించిందన్నారు. ఖోఖో క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన అనేకమంది క్రీడాకారులు పలు పోటీలలో విజయం సాధించి బంగారు, వెండి పతకాలను సాధించారన్నారు. క్రీడలో రాణించిన అనేక మంది ఉన్నత విద్యా అవకాశాలు పొందడంతో పాటు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉపాధి అవకాశాలు పొందారని తెలిపారు. ఖోఖో క్రీడలో రాణించి రానున్న రోజులలో మనదేశం నుంచి ఒలంపిక్ క్రీడా పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించే దిశగా క్రీడాకారులు ఎదగాలని టీడీపీ మండలాధ్యక్షుడు రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, నాయకుల ప్రోత్సాహంతో ఖోఖో క్రీడకు పంగులూరులో మంచి ఆదరణ లభించిందని, ఇందుకు సీతారామిరెడ్డి చేసిన కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ ర్యాలీలో వ్యాయామోపాధ్యాయులు, అధిక సంఖ్యలో ఖోఖో క్రీడాకారులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న నేతలు, క్రీడా ప్రతినిధులు



రామ్‌నగర్‌లో అడిషనల్ డీటీఆర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్, ఈఈ

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

అద్దంకి, జూన్ 30 : అద్దంకి పట్టణంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు అన్నారు. పట్టణంలోని 6వ వార్డు పరిధిలో రామ్‌నగర్ వాటర్ ట్యాంక్ రోడ్డులో అడిషనల్ డీటీఆర్‌ను ఆదివారం కౌన్సిలర్ కంపా రజని, ఈఈ నల్లూరి ప్రారంభించారు. కార్యక్రమంలో టౌన్, డీఈ కార్యాలయ ఏఈలు శివప్రసాద్, బాలకోటేశ్వరరావు, వెంకటరావు పాల్గొన్నారు.

పల్లాకు బాచిన శుభాకాంక్షలు

అద్దంకి, జూన్ 30 : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్యే, టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ డాక్టర్ బాచిన చెంచుగరటయ్య ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, బాపట్ల మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధన్‌రెడ్డి, గరటయ్య కలిసి పల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.



పల్లాకు శుభాకాంక్షలు చెప్తున్న గరటయ్య

రచయిత్రికి సన్మానం



సునీతను సన్మానిస్తున్న విశాలాక్షి ఆశ్రమ నిర్వాహకులు

బల్లికురవ. జూన్ 30 : సామాజిక అసమానతలు రూపు మాపాలని సమాజానికి ఉపయెగ పడేలా పలు రకాల పుస్తకాలను రచించిన బల్లికురవ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని జి.సునితను ఆదివారం నెల్లూరులో ఘనంగా సత్కరించారు. మరో గబ్బిలం అనే పుస్తకాన్ని సునీత రచించగా, ఈ పుస్తకాన్ని చూసిన నెల్లూరుకు చెందిన విశాలాక్షి వృద్ధాశ్రమం అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి నగదు పురస్కారంతో ఆమెను ఘనంగా సత్కరించారు. పలు పుస్తకాలను రచించిన సునీత జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 2018 నుంచి 2024 వరకు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో పుస్తక ఆవిష్కర్త ఎంపీ రామిరెడ్డి పాల్గొన్నారు.

భారత్‌కు అభినందనలు

అద్దంకిటౌన్, మే 30 : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో ఆదివారం రోటరీ అధ్యక్షుడు మురళీకృష్ణ కార్యాలయంలో టీ-20 క్రికెట్ ప్రపంచ క్రికెట్ కప్ సాధించిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు చిన్ని మురళీకృష్ణ విజయం సాధించిన క్రికెట్‌లోని సభ్యులందరకీ అభినందనలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. భారత్ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంకించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి చప్పిడి వీరయ్య, మాజీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, మలాద్రిశ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి, పూర్ణచంద్రరావు, మురళి సుధాకరరావు, శ్రీరామచంద్రమూర్తి, ఆంజనేయులు, రాము, కోటేశ్వరరావు, సత్యనారాయణ, సాయి, బాబు, మన్నం త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రభాకరరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇంకొల్లు, జూన్ 30 : ఉపాధ్యాయవృత్తిలో నిబద్ధత, అంకిత భావంతో పని చేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఆదర్శ ఉపాధ్యాయుడు జాగర్లమూడి ప్రభాకరరావు అని విద్యాశాఖాధికారి-2 ఏ శ్రీనివాసరావు అన్నారు. ఇంకొల్లు మండల పరిషత్ సౌత్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రభాకరరావు ఉద్యోగ విరమణ చేయగా, కేజీఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన సన్మానసభలో పలువురు ప్రభాకరరావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు దంపతులను సహోపాధ్యాయులు, మిత్రులు, బంధువులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 అజయ్‌బాబు, విశ్రాంత ఎంఈవోలు రాఘవరావు, జయరావు, ఎం.సత్యనారాయణ, చిలుకూరి హనుమంతరావు, రమేష్‌రెడ్డి, పేరిరెడ్డి, హనుమాయమ్మ, అనిత, జ్యోతి, కరిష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7,746 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

ఇంకొల్లు, జూన్ 30 : ఇంకొల్లు మండలంలో మొత్తం 7746 మంది లబ్ధిదారులు ఎన్టీఆర్ భరోసా పథకం కింద సోమవారం పింఛన్‌లు అందజేసేందుకు అధికారులు సిద్ధం చేశారు. ఇందుకోసం మండలంలో 123 మంది సచివాలయ సిబ్బందిని కేటాయించారు. వీరు సోమవారం ఉదయం ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు రూ.7000 పింఛన్‌ను అందజేయనున్నారు. ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తం నగదు అందుకుంటున్న పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం


పర్చూరు, జూన్ 30 : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు ప్రస్తుత క్లబ్ అధ్యక్షుడు నాగభైరు శ్రీనివాసరావు తెలిపారు. రోటరీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గ నియామకం చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2024-2025 సంవత్సరానికి సంబంధించి అధ్యక్షునిగా తోకల కృష్ణమోహన్, కార్యదర్శిగా కోమటి ఆంజనేయులు, కోశాధికారిగా పంటి సదానందరెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ కొల్లా నరేంద్రకుమార్, కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

సుద్దబావి స్థలాన్ని కాపాడాలని వినతి

ఇంకొల్లు, జూన్ 30 : ఇంకొల్లు గ్రామంలోని 257లోని సుద్దబావి స్థలం, చెరువు వరవ కాల్వ ఆక్రమణకు గురవుతోందని వెంటనే చర్యలు తీసుకొని కాపాడాలని తహసీల్దార్ ప్రమీలకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. నాగులచెరువుకట్టకు ఉత్తరపు వైపు ఉన్న సుద్దబావికి సంబంధించిన స్థలాన్ని,చెరువును పూర్తి స్థాయిలో సర్వే చేసి, హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలో సర్వే చేయిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.



తహసీల్దార్‌కు వినతిని అందజేస్తున్న గ్రామస్థులు





- అర్హులందరికీ ఇళ్ల వద్దే పంపిణీ
- మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు సచివాలయ సిబ్బంది అందజేత
- నేటి సాయంత్రానికి పూర్తిచేసేలా ఏర్పాట్లు

నేడు పింఛన్ల పండుగ

జిల్లాలో సోమవారం(నేడు) పింఛన్ల పండుగ జరగనున్నది. ఎన్డీఏ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ రూ.4 వేలు, ఏప్రిల్, మే, జూన్ నెలల పెండింగ్ పింఛన్ రూ.3 వేలు కలిపి మొత్తం ఏడువేల రూపాయలను లబ్ధిదారులకు అందచేయనున్నారు. అలాగే దివ్యాంగులకు, వ్యాధి గ్రస్థులకు, ఒంటరి మహిళలకు, వివిధవృత్తుల వారికి కూడా పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఇవ్వనున్నారు. సోమవారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభించి, సాయంత్రం ఆరుగంటలకు పూర్తిచేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పెన్షన్ పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేతోపాటు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ఆయా ప్రాంతాల్లోని స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కూడా పాల్గొననున్నారు. మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, డివిజన్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జీలు కూడా పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్నారు. కాగా రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సంగం మండలం సిద్ధిపురం జరిగే పింఛన్ల పంపిణీలో పాల్గొని పెన్షన్లు అందచేయనున్నారు. నెల్లూరు నగర పరిధిలోని యలమవారిదిన్నెలో మంత్రి నారాయణ పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

● సభలు, సమావేశాలకు స్వస్తి

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపణీని పెద్ద ఎత్తున చేప ట్టనున్నారు. ఒక్క రోజులోనే 99 శాతం పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. ఒకరిద్దరు మిగిలి ఉంటే మంగళ వారం పంపిణీ చేయను న్నారు. గతంలో మాదిరిగా సభలు, సమావేశాలు పెట్టి పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమానికి స్వస్తి పలికారు. జిల్లాలో 3,16,001 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందనున్నాయి. వారికి రూ.216.07 కోట్లను పింఛన్‌గా అందచేయనున్నారు.

- నెల్లూరు (హరనాథపురం)

ఒక్కరోజులోనే పంపిణీ

జిల్లాలో సోమవారం ఉదయం పింఛన్ల పంపిణీని ప్రారంభించి, సాయంత్రంలోగా నూటికి నూరుశాతం పూర్తి చేయించటానికి అన్నీ ఏర్పాట్లు చేశాం. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే మంగళ వారం అందచేస్తాం. అర్హులందరికీ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందచేస్తాం.



- కేవీ సాంబశివారెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ





సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పాల్గొన్న ఎంపీ వీపీఆర్, ఎమ్మెల్యే కోటంరెడ్డి తదితరులు

పెరిగిన పింఛన్ ఇలా

పింఛను పేరు	ఇస్తున్న పింఛను	పెరిగిన పింఛను
వృద్ధాప్య	3000	4000
వితంతు	3000	4000
చేనేత కార్మిక	3000	4000
కల్లుగీత కార్మిక	3000	4000
మత్స్యకార	3000	4000
ఒంటరి మహిళ	3000	4000
ట్రాన్స్‌జండర్	3000	4000
చర్మకార	3000	4000
హెచ్ఐవీ	3000	4000
డప్పు కళాకారులు	3000	4000
కళాకారులు	3000	4000
దివ్యాంగులు	3000	6000
పెరాలసిస్‌తో మంచం పట్టిన వారికి, తీవ్ర అనారోగ్యంతోఉన్న వారికి	5000	15000
కిడ్నీ, కాలేయం గుండెమార్పిడి చేసుకున్న వారికి	5000	10000

పింఛన్ల పంపిణీలో భాగస్వాములు కండి

● మంత్రి నారాయణ

నెల్లూరు(సిటీ), జూన్ 30: తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరగనున్నదని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం నెల్లూరులోని కార్పొరేషన్ కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సామాజిక పింఛన్లు సోమవారం అందచేయనున్నామన్నారు. 8,500 మంది ఉద్యోగుల ద్వారా ఇంటింటికి పింఛను సొమ్మును అందచేస్తా మన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధిని కూడా చేసి చూపిస్తామని తెలిపారు. కేంద్రానికి సరైన బిల్లులు అందించకపోవడం వల్ల 15వ ఆర్థిక సంఘం నిధులు ఏకంగా రూ. 1000 కోట్లు నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

● 8వ తేదీ నుంచి వెబ్ ఆప్షన్ ● హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు

నెల్లూరు (విద్య), జూన్ 30 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా(ఎంపీసీ స్ట్రీమ్) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీ ఈఏపీసెట్-2024 కౌన్సెలింగ్ సోమవారం (నేటి) నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకోసం నెల్లూరు వెంకటేశ్వరపురంలోని బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల ర్యాంకుల వారీగా సర్టిఫికెట్ల పరిశీలనతో అధికారులు కౌన్సె లింగ్ నిర్వహించనున్నారు. అలాగే ఎన్‌సీసీ, క్రీడలు, క్యాప్, విభిన్న ప్రతిభా వంతుల ధ్రువపత్రాలను సైతం పరిశీలించనున్నారు.

● అందుబాటులో 11 వేలకుపైగా సీట్లు



జిల్లాలో ప్రస్తుతం 22 ఇంజనీరింగ్ కళాశాలల్లో 11 వేలకు పైగా సీట్లు అందు బాటులో ఉన్నాయి. వీటిలో పది కళాశాలకు మాత్రమే డిమాండ్ అధికంగా ఉంది. పేరున్న కళాశాలల్లోనే బీటెక్ పూర్తిచేస్తే పిల్లల భవిత బాగుంటుందన్న అభిప్రాయంతో తల్లిదండ్రులు డొనేషన్ల విషయంలో వెనుకాడని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎంసెట్ ర్యాంకుతో పనిలేకుండా యాజమాన్య కోటా(బీ-కేటగిరి) సీట్లకు డిమాండ్ పెరిగింది. నిబంధనల ప్రకారం కన్వీనర్ కోటా ఫీజునే తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఇది అమలుకు నోచుకోవడంలేదు. తాజాగా కంప్యూటర్ సైన్స్‌కు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కొన్ని బ్రాంచ్‌ల్లో సీట్లను యజమాన్యాలు తగ్గించుకుని ఈ సీట్లను పెంచుకుంటున్నాయి. అలాగే ప్రస్తుతం ఉన్న కోర్సులతో పాటు ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్ వంటి కొత్త కోర్సులను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. వీటికి కూడా డిమాండ్ అధికంగానే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ప్రైవేట్ విశ్వవిద్యాల యాల్లోని 35 శాతం సీట్లను వెబ్ కౌన్సెలింగ్ పరిధిలోకి తీసుకువచ్చారు. వీటికి కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లను వర్తింపచేయనున్నారు. జిల్లాలో మొత్తం 16వేల మందికి పైగా విద్యార్థులు ఏపీ ఈఏపీసెట్‌కు హాజరు కాగా, 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ర్యాంకర్లు కొందరు జేఈఈ, ఎన్ఐటీ, ఐఐటీల్లో చేరడంతో మరికొన్ని సీట్లు ఖాళీగా ఉండే అవకాశం ఉంది. ర్యాంకు సాధించిన ప్రతి ఒక్కరికీ సీటు దక్కే అవకాశాలున్నట్లు విద్యావేత్తలు చెబుతున్నారు.

● ప్రవేశాలకు షెడ్యూల్ ఇలా...

కౌన్సెలింగ్‌లో భాగంగా తొలుత సోమవారం నుంచి జూలై 7వతేదీ వరకు రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజులను ఆన్‌లైన్‌లో చెల్లించాలి. 4 నుంచి 10వతేదీ వరకు ధ్రువపత్రాల పరిశీలన, 8 నుంచి 12వతేదీ వరకు కోర్సులు, కళాశాలల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అలాగే 13న కళాశాలల ఎంపిక మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. 16న సీట్ల కేటాయింపు, 17 నుంచి 22వతేదీ వరకు కళాశాలల్లో రిపోర్టింగ్ చేసుకోవాలి. జూలై 19 నుంచి తరగతులు నిర్వహించనున్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, ర్యాంకు కార్డు, పదోతరగతి, ఇంటర్ మార్కుల జాబితా, నాలుగు నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్‌లు సిద్ధంగా ఉంచుకోవాలి.

నేటి నుంచి కొత్త చట్టాల అమలు

- ఐపీసీ బీఎన్ఎస్‌గా మార్పు
- పోలీసు అధికారులకు అవగాహన ఏది ?
- మొక్కుబడిగా ఆన్‌లైన్ మీటింగ్‌లు







నెల్లూరు(క్రైం), జూన్ 30: ఎప్పటి నుంచో అమల్లో ఉన్న వివిధ పోలీసు చట్టాలు కొత్తగా రూపుదిద్దుకున్నాయి. నూతన చట్టాలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) కొత్తగా బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత్)గా పేరు మార్పు చెంది సెక్షన్లు నెంబర్లుగా మారాయి. ఐపీసీ సెక్షన్‌లోని 80 చట్టాలు బీఎన్ఎస్ చట్టాలుగా మారాయి. ఇక సీఆర్‌పీసీ చట్టాలు భారతీయ నాగరిక్ సురక్ష సంహితగా రూపాంతరం చెందాయి. మార్పు చెందిన చట్టాలపై అటు పోలీసులకు కానీ, ఇటు ప్రజలకు కానీ పెద్దగా అవగాహన లేదు. పోలీసు అధికారులకు మాత్రం జిల్లా అధికారులు కొద్ది రోజుల్లో ఆన్‌లైన్ సమావేశాలు నిర్వహించి, వాట్సప్ మెసేజ్‌లు పెట్టి కొంత మేరకు అవగాహన కల్పించారు. అయినా అన్నీ చట్టాలపై పోలీసు అధికారులకు ఇంకా పెద్దగా అవగాహన రాలేదు. కిందస్థాయి సిబ్బంది అంటే ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులకు అయితే అసలు కొత్త చట్టాలపై అవగాహనే లేదని చెప్పాలి. కనీసం బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ అంటే అర్థం కూడా తెలియని పోలీసులు చాలామందే ఉన్నారు. పోలీసుల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల సంగతి చెప్పనక్కరలేదు. సామాన్యులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వం పదే పదే చెబుతున్నా పట్టించుకునే వారులేరు. గతనెలలో మూడుసార్లు ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు అవగాహన కల్పించారు. అయితే అవి ఎక్కువన్నట్లుగా ప్రజలకు అసలు అవగాహనే కల్పించలేదు.

● స్పందించని ఎస్పీ

కొత్త చట్టాల అమలుపై వివరణ కోరేందుకు జిల్లా ఎస్పీకి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు. సోమవారం నుంచి అమలు కానున్న ఈ చట్టాలు ఎంతవరకు ప్రజలకు న్యాయం చేకూర్చుతాయో వేచి చూడాలి.

బీఎన్ఎస్ఎస్ చట్టాలు ఇలా..


సీఆర్‌పీఎస్	బీఎన్ఎస్ఎస్
41-ఎ	35
41-బి	36
41-సి	37
41-డి	38
50(1)	47
50(2)	48

మార్పు చెందిన వాటిలో ఇవి కొన్ని మాత్రమే. ఇలా 22 చట్టాలు మారాయి.

కొత్తగా రూపాందించిన చెందిన చట్టాలు

ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్లు)	భారతీయ న్యాయ సంహిత్ (బీఎన్ఎస్ నెంబర్లు)
302	103
304	105
304-ఎ	106
304-బి	80
306	108
307	109
324	118
34	3(5)
109	49
120-బి, 511	62

...ఇలా 80 ఐపీసీ సెక్షన్లు బీఎన్ఎస్ నెంబర్లగా మార్పు చెందాయి.



ఎన్నో ప్రాణాంతక వ్యాధులకు వైద్యుల చికిత్స

కరోనా నియంత్రణలోనూ వారి కృషి ప్రశంసనీయం

జిల్లాలో రెండువేల మందికిపైగా డాక్టర్లు

నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

అంకితభావంతో విధులు

నెల్లూరు(వైద్యం) జూన్ 30: సాధారణ వ్యాధులతో పాటు ప్రాణాంతక వ్యాధులకు కూడా చికిత్సలు అందించటంలో వైద్యులు కనబరుస్తున్న పనితీరు ప్రశంసనీయం. కేవలం వైద్యచికిత్సలకే వారు పరిమితం కాకుండా వివిధ స్వచ్ఛంద సేవల్లోనూ వారు పాల్గొంటూ గుర్తింపు పొందుతున్నారు. 2020 నుంచి 2022 వరకు కరోనా కాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి కరోనా రోగులకు వైద్య చికిత్సలు అందించారు. నాటి వారి సేవలను నేటికీ కూడా జిల్లా ప్రజలు మర్చిపోలేదంటే వారి సేవలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థంఅవుతుంది. కరోనా సమయంలో జిల్లాలోని ఐదుగురు వైద్యులు మృత్యువాత పడడం ఆందోళన కలిగించే అంశం. అయినా అధైర్య పడకుండా వారు తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తున్నారు.

● ఎంతోమందికి అవార్డులు

వైద్యో నారాయణ హరి అన్న సూక్తికి అనుగుణంగా ఎంతోమంది వైద్యులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. జిల్లాలోని పలువురు వైద్యులు తమ వృత్తిలో ప్రతిభ కనబరిచి అవార్డులు కూడా అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 1,27,098 మంది కరోనాకు గురికాగా, అందులో 1,22,876 మంది కోలుకున్నారు. ఇంతమంది కోలుకోటానికి వైద్యులు చూపిన చొరవ మరువలేనిదని పలువురు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. అలాగే పలు ప్రాణాంతక వ్యాధులకు అత్యుత్తమ వైద్య చికిత్సలు అందించటంలోనూ వైద్యుల కృషి ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో వైద్యుల సేవలకు ప్రతిరూపంగా పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి, భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురష్కరించుకుని ప్రతిఏటా జూన్ ఒకటిన కేంద్ర ప్రభుత్వం వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది.

● జిల్లాలో 2వేల మందికిపైగా వైద్యులు

జిల్లాలో రెండువేల మందికిపైగా వైద్యులు ఉన్నారు. 1300లకు పైగా ఆసుపత్రు లు ఉన్నాయి. ఇందులో కార్పొరేట్ ఆసుపత్రులు 50కిపైగా ఉన్నాయి. జీజీహెచ్‌తోపాటు, ఆత్మకూరు జిల్లా ఆసుపత్రి, రెండు ఏరియా ఆసుపత్రులు, 52 పీహెచ్‌సీలు, 10 సీహెచ్‌సీలు ఉన్నాయి. 24 గంటల ఆసుపత్రులు మరో 27 వరకు ఉన్నాయి. అలాగే 28 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలోనే 470 మందికిపైగా వైద్యులు పనిచేస్తున్నారు. మిగిలిన వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ, సొంత క్లినిక్‌ల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.

అంకితభావంతో వైద్య చికిత్సలు



జిల్లాలోని వైద్యులు అంకితభావంతో వైద్యచికిత్సలు అందిస్తు న్నారు. కరోనా సమయంలో ఐదుగురు వైద్యులు మృత్యువాత పడ్డా ఏ మాత్రం అధైర్య పడకుండా వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. ఆధునిక వైద్యవిధానాలపై అవగాహన పెంచుకుని రోగులకు అత్యుత్తమ వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఇందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కూడా తమ వంతు కృషి చేస్తున్నది.

- డాక్టర్ అశోక్, ఐఎంఏ జాతీయ కమిటీ సభ్యుడు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య సేవలు



జిల్లాలో ఉన్న పీహెచ్‌సీల ద్వారా వైద్యులు గ్రామీణులకు ఉత్తమ వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఎప్పటి కప్పుడు ప్రజలకు వ్యాధులపై అవగాహన కలిగిస్తున్నారు. జిల్లాలో ప్రజారోగ్యానికి వైద్యులు అంకితభావంతో పనిచేస్తున్నారు. అలాగే పలు ఆరోగ్య పథకాలపై కూడా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

- డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర పీహెచ్‌సీ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు

‘హై లెవల్’పై ఆశలు

- సోమశిల ఎగువ ప్రాంత కాలువ పనుల్లో కదలిక
- పైలాన్ ప్రాంతాన్ని శుభ్రం చేయించిన అధికారులు
- కూటమి ప్రభుత్వంలో పనుల పూర్తిపై విశ్వాసం
- దృష్టి సారించిన యంత్రాంగం

అనంతసాగరం, జూన్ 30 : జిల్లాలోని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల పరిధిలో గల అనంతసాగరం, మర్రిపాడు, వింజమూరు, దుత్తలూరు, ఉదయగిరి తదితర మండలాలకు సోమశిల నుంచి సుమారు ఐదుటీఎంల జలాలను తరలించి, తాగు, సాగునీటి అవసరాలు తీర్చేలా 2013లో హైలెవల్ కెనాల్‌కు రూపకల్పన జరిగింది. ఈక్రమంలో అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వంలో ఆర్థికశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో అప్పటి సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సోమశిలలో హైలెవల్ కెనాల్ నిర్మాణానికి పైలాన్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.1,560 కోట్లు ప్రతిపాదించారు. విడతల వారీగా పనులు జరిగేలా ప్రణాళికలు రూపొందించారు. వివిధ కారణాలతో 2015 వరకు పనులు జరగలేదు. అనంతరం అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం హై లెవల్ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ వహించింది. మొదటి విడత కింద రూ.527కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. పనుల్లో పురోగతి కనిపిస్తున్న తరుణంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ పనులకు రీటెండరింగ్ పేరుతో రూ.459 కోట్లకు కుదించింది. దీంతో పనులు అనుకొన్న మేరకు జరగలేదు. మొదటివిడత పనులు పూర్తికాకుండానే 2020 నవంబరు 9న రెండోవిడత పనులకు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ వర్చువల్ విధానంలో శ్రీకారం చుట్టారు. రెండోదశ కింద ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో 46,453 ఎకరాలకు నీరు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కానీ పనుల్లో పురోగతి కనిపించ లేదు. నీరు ఇచ్చిన దాఖలాలు లేవు. అనంత సాగరం మండలం సోమశిల, యకర్లపాడు వద్ద నిర్మించిన పంప్‌హౌస్‌లు శిథిలావస్థకు చేరుతున్నాయి. పడమటి నాయుడుపల్లి వద్ద రిజర్వాయరు పనులు ఇంత వరకు ప్రారంభం కాలేదు. రైతులకు పరిహారం చెల్లించలేదు. ఇర్లపాడు, పొంగూరు, కంపసముద్రం రిజర్వాయర్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

● కూటమి ప్రభుత్వంపై ఆశలు

హైలెవల్ కెనాల్ కింద రిజర్వాయర్లలో నీటి నిల్వ చేసి నీరు ఇచ్చే కార్యక్రమంలో అడ్డంకులు తొలగక పోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రిజర్వాయర్లు నిర్మిస్తున్న ప్రాంతాల్లో భూములు తీసుకొన్న రైతులకు పూర్తిస్థాయి లో వైసీపీ ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. దీంతో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై ప్రజలకు భరోసా ఏర్ప డింది. ఇప్పటికే ఈపనుల్లో కదలిక కనిపిస్తుంది. ముళ్లపొదల నడుమ సోమశిలలో ఉన్న హైలెవల్ కెనాల్ పైలాన్‌ను అధికారులు ఇటీవల శుభ్రం చేయించి సుందరంగా తీర్చిదిద్దారు. మంత్రి ఆనం రామనారా యణరెడ్డి నైతృత్వంలో త్వరగా పనులు పూర్తవుతా యని ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



ఎన్నికల ముందు...



ఎన్నికల తర్వాత హైలెవల్ పైలాన్

రైతు సేవా కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు

ఉదయగిరి రూరల్: రాష్ట్రంలో ఇప్పటివరకు వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల్లో అమలు చేస్తున్న కార్యకలాపాలను మార్పు చేశారు. ఈ మేరకు రెండురోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక కమిషనర్ నుంచి వ్యవసాయ కార్యాలయాలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేంద్రంలోని కియోస్కోలు, సాఫ్ట్‌వేర్ యాప్‌ల్లో చిత్రీకరించిన నవరత్నాల లోగోలోని మాజీ సీఎం జగన్ ఫొటోను తొలగించి సీఎం చంద్రబాబు ఫొటో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ సలహా బోర్డుతోపాటు మండల స్థాయి వ్యవసాయ సలహా బోర్డుల కమిటీలను వెంటనే రద్దు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా మాసపత్రిక పేరును పాడి పంటలుగా పేరు మార్చారు.

భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మికి పొంగళ్లు

ఉదయగిరి రూరల్, జూన్ 30: అప్పస ముద్రం పంచాయతీలోని చవటపల్లి మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం భక్తులు బండ్ల పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా బండ్లను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగిపుంగా అంకాళమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో పొంగళ్లు నిర్వహించి నైవేద్యంతో పాటు మొక్కులు తీర్చుకున్నారు.

ముగిసిన సీతారాముల ఉత్సవాలు

సున్నంవారిచింతలలో మూడురోజులుగా నిర్వహిస్తున్న సీతారాముల ఉత్సవాలు వసంతోత్సవం, పారువేట కార్యక్రమాలతో ముగిశాయి. పారువేటలో భాగంగా మహిళలు నూతన బుట్టల్లో పొంగళ్ల సామగ్రిని ఉంచుకొని గ్రామ పుర వీధుల్లో మేళతాళాలతో మామిడి వనానికి చేరు కున్నారు. అక్కడ భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించి స్వామివార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం లంకా దహనం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంకాలమ్మకు..

నర్రవాడ రవద్వాళి అంకాలమ్మకు మేకపాటి వంశీయులు పాలపొంగళ్లను నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగళ్ల సామగ్రిని నూతన బుట్టల్లో ఉంచుకొని మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేడుకలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు మేకపాటి మా లకొండ్రాయుడు, మల్లంపాటి గురవయ్యనాయుడు, ఎంపీటీసీ మాదాల రామచంద్ర, మాల్యాద్రి నాయుడు, నరసింహారావు, కొండలరావు, శోభన్ బాబు పాల్గొన్నారు.


సంగం : నాగారపమ్మ ఆలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు

సంగం: కోలగట్ల సమీపంలోని పెన్నానది ఒడ్డున వెలసిన నాగారపమ్మదేవి ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్‌కు క్షీర, పంచామృత అభిషేకాలు చేసి పూలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.


ఉదయగిరి రూరల్ : ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు


సున్నంవారిచింతలలో పొంగళ్ల సామగ్రితో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

నేడు మంత్రి ఆనం పర్యటన

ఆత్మకూరు, జూన్ 30: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖమాత్యులు ఆనం రామనారాయణరెడ్డి సోమ వారం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్ల నగదును అందజేస్తారు.

ఉదయగిరి రూరల్: పట్టణంలో సోమవారం జరిగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరు కానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ చింతన బోయిన బయ్యన్న ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన ఆత్మకూరు నేతలు



ఆత్మకూరు, జూన్ 30: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకల్లో ఆత్మకూరు నేతలు హాజరైయ్యారు. సాంబశివ చారిటబల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏడీపీఎస్ కార్యాలయం ప్రారంభం

కలువాయి, జూన్ 30: మండలకేంద్రంలో ఆదివారం అంబేద్కర్ ధర్మపోరాట సమితి (ఏడీపీయస్) కార్యాలయాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ మార్గంలో నడచి తమ హక్కులు సాధించుకునేందుకు వేదికగా కార్యాలయం నిలుస్తుందని నాయకులు తెలిపారు. ఏడీపీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్, సీహెచ్.రమణయ్య, వెంకటయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షు డు గోపాల్, నెల్లూరు నగర అధ్యక్షుడు వెంకటరమణ పాల్గొన్నారు.

రిటైర్డ్ అధ్యాపకుడికి ఘన సన్మానం


భక్తవత్సలరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు, సిబ్బంది

కలువాయి, జూన్ 30: కుల్లూ రు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ ణిత అధ్యాపకుడిగా పనిచేస్తూ పద వీ విరమణ చేసిన వీరపురెడ్డి భక్తవ త్సలరెడ్డిని ఆదివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు సన్మానించారు. ఈయన ఇన్‌చార్జ్ ప్రి న్సిపాల్‌గా చాలాకాలం పనిచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ చల్లా శ్రీని వాసులురెడ్డి, లక్ష్మీనారాయణ, అధ్యా పకులు పెంచలనరసయ్య, ఎన్‌వీ.కృష్ణారెడ్డి, రామిరెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్: వెంకట్రావుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తెనపల్లి ఓబులేసు, అప్పసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మండ్ల నాగేశ్వరరావు ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సన్మానసభలో వారిని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు మన్నేటి వెంకటరెడ్డి, ఎల్‌సీ రమణారెడ్డి, ఎంఈవో తోట శ్రీనివాసులు, మాజీ ఎంఈవోలు ఓబులరెడ్డి, అల్లాభక్షు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సీహెచ్ హజరత్, నాయకులు షేక్‌ఎండీ ఖాజా, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం


కొండాపురం : భగవద్గీత పుస్తకాలతో భక్తులు

కొండాపురం/బిట్రగుంట, జూన్ 30: కొండాపురం మండలం గొట్టిగుండాల, బోగోలు మండలం కోవూరుపల్లి, కడనూతల, కప్పరాళ్లతిప్ప గ్రామాల్లో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక దుత్తలూరు, నెల్లూరు కమిటీ సభ్యులు వేర్వేరుగా ఆదివారం భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కే.వెంకటేశ్వర్లు, జి.పెంచలరత్నం, కె.నరసింహులు, ఎం.నాగమ్మ, వై.మహేంద్ర, డి.మధు, వి.కొండలరావు, డి.రమణయ్య, ఎంసుబ్బమ్మ, నెల్లూరు కమిటీ అధ్యక్షుడు డి.సురమౌళి, సభ్యులు శేఖర్, శ్రీదేవి, విజయమ్మ, సునీల్, శేషారత్నం, సిద్దార్థికృష్ణ, సుమలత, సుభాష్, నాగార్జున, అన్నపూర్ణ, రఘురామయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై సమీక్ష

సంగం, జూన్ 30: మండలంలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై డీడీవో (డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి) రమణయ్య ఆదివారం ఎంపీడీవో శేషగిరిరావు సమక్షంలో సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. మండలంలోని 6076అన్నిరకాల పింఛన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ సిబ్బందిని నియమించామన్నారు. సోమవారం ఉదయం 6గంటల నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలన్నారు.

ఏ పని కావాలన్నా అతడి హస్తం ఉండాల్సిందే?

వింజమూరు, జూన్ 30 : మండల తహసీల్దారు కార్యాలయంలో ఏ పని కావాలన్నా కంప్యూటర్ ఆపరేటర్ హస్తం ఉండాల్సిందేనా అని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఎంతోమంది తహసీల్దార్లు మారినా తనకు న్న తెలివితేటలతో తన స్థానంను నిలుపుకునేలా వచ్చిన అధికారుల వద్ద కూడా ఎలా సంపాదించుకోవాలో తెలుసుకున్నాడు. కార్యాలయంలోని ముఖ్య మైన సమాచారం ఈ వ్యక్తి ద్వారా బయటికి వెళుతున్నాయి. ఆ వ్యక్తి అలిగే షన్‌లో ఉన్న భూములు గురించి తెలుసుకుని బయట వారికి సమాచారం ఇవ్వడంతో పాటు ఆ భూమిని ఏ విధంగా అమ్మాలి ఏ విధంగా కొనాలి అనే సమాచారం ఇస్తాడు. అందులో కూడా తనకంటూ ఒక వాటా తీసుకుంటూ కార్యాలయంలో నా చేతుల మీద గాని జరగాలంటూ హుకుమ్ జారీ చేస్తు న్నాడు. అంతేకాకుండా సుమారు 20ఎకరాల పైన ప్రభుత్వ భూములను తన బినామీల పేరే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లు మీద కూడా భూములు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతా ధికారులు ఆ వ్యక్తిపై విచారణ చేసి కార్యాలయంలో గోప్యంగా ఉండాల్సిన సమాచారం బయటికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి



మధుబాబు నాయుడును సత్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

● ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి, జూన్ 30: ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పినమాట ప్రకారం పెంచిన పింఛన్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తూ ఇది పేదల ప్రభుత్వమని నిరూపించారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలిలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో రూ.11.24 కోట్ల పంపిణీ చేయగా కూటమి ప్రభుత్వంలో రూ.28,68,38,000లు పంపిణీ చేయటం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ పింఛన్లను సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి అందచేస్తారన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కూడా ఇంటింటికి వెళ్లి ఓటు వేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతారని చెప్పారు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి బీద రవిచంద్రతో కలసి తాను కావలి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలిపారు.

● అభివృద్ధికి కలిసి వస్తే మాజీ ఎమ్మెల్యేను స్వాగతిస్తా..

కావలిలో ఆక్రమణలు, అక్రమ లేఅవుట్ల విషయంలో గత ప్రభుత్వంలో తప్పులు జరిగి ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు తాను కూడా సహకరిస్తాని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఇద్దరం కలిసి పార్టీలకు అతీతంగా ఎవరు ఎక్కడ ఆక్రమించినా వాటిని తొలగించి కావలి అభివృద్ధికి పాటుపడదామని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషోర్ పాల్గొన్నారు.

డాక్టర్లు ప్రత్యక్ష దైవాలు

కావలిటౌన్ : డాక్టర్లు ప్రత్యక్ష దైవాలని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కె.సుబ్బారావు అధ్యక్షతన రెడ్‌క్రాస్‌లో ఆదివారం జరిగిన డాక్టర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, ఆర్డీవో శీనానాయక్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా గాంధీ విగ్రహానికి, రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకుడు సర్ హెన్రీడ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సోమశిల ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడును ఉత్తమ రక్తదాత అవార్డుతో సత్కరించారు. రెడ్‌క్రాస్, గీతాంజలి కళాశాల, ఐఎంఏ కార్యాలయాల్లో జరిగిన రక్తదాన శిబిరాల్లో 1200 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ రవిప్రకాష్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ గోపి, డాక్టర్లు రామస్వామి, శ్రీధర్, అల్లం శ్రీనివాసులు, నళినీపద్మ, పద్మజ, నక్కా రేవంత్, రమ్య, ప్రమీల, ఉషారాణి, హాలీమౌలాలి పాల్గొన్నారు.

పంట కాలువల్లో పూడికతీత


టీవీ స్టేషన్ సమీపంలో కాలువలో తీస్తున్న పూడిక

కావలి రూరల్, జూన్ 30: కావలి చెరువు నుంచి తాళ్లపాలెం చెరువుకు నీటి పారుదల జరిగే అడ్డకాలువలో పేరుకుపోయిన పూడికతీత పనులను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలతో ఇరిగేషన్ అధికారులు ఆదివారం ఎక్స్‌కవేటర్‌తో తొలగింప చేశారు. ట్రంక్‌రోడ్డులోని గుర్రం వారి పెట్రోల్ బంక్ నుంచి పాతూరు టీవీ స్టేషన్ మీదుగా తుమ్మలపెంట రోడ్డులో కలసి తాళ్లపాలెం చెరువుకు సుమారు 3కిలో మీటర్ల వరకు అడ్డకాలువ కాలువ ఆక్రమణల తొలగింపునకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు వెయ్యగా, ఇరిగేషన్ అధికారులు కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. కాలువ ఆక్రమణలకు గురై మట్టి, కంపచెట్లతో పూడిపోయి మురుగునీటి కాలువగా మారినా ఈ విషయంపై గత ప్రభుత్వంలో పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని పట్టణ వాసులు వాపోయారు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎన్నికల ప్రచార సమయంలో రియల్టర్లుగా మారిన వైసీపీ నేతల పంట కాలువల ఆక్రమణలు తొలగించాలని రైతులు, పట్టణ వాసులు టీడీపీ అభ్యర్థిగా ఉన్న కావ్యకు విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మొదటగా చేసేది పంట కాలువల ఆక్రమణలు తొలగించి మునుపెన్నడూ లేని విధంగా ప్రక్షాళన చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం పనులు చేపట్టడం పట్ల పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తిమ్మారెడ్డిపాలెంలో పోలేరమ్మకు పొంగళ్లు


పోలేరమ్మకు పొంగళ్లు పెడుతున్న భక్తులు

లింగసముద్రం, జూన్ 30 : మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలో పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్థులు ఆదివారం భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. ఉదయం 8 గంటల సమయంలో పొంగళ్లతో పోలేరమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఉదయం 10 గంటల సమయంలో అమ్మవారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పొంగళ్లు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

జేబీ ప్రిన్సిపాల్ మాల్యాద్రికి పదవీ విరమణ సత్కారం


జేబీ ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న విద్యావేత్తలు

కావలిటౌన్, జూన్ 30: జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మాల్యాద్రిని ఆదివారం ఘనంగా సత్కరించారు. జేబీ ఎంఏ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ మాల్యాద్రి జేబీ కళాశాలలో విద్యనభ్యసించి జేబీలోనే పీడీగా బాధ్యతలు చేపట్టి ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేయడం ఆయన అంకిత భావానికి అంకుఠిత దీక్షకు నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు యూనివర్శిటీలనుంచి ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యావేత్తలు పాల్గొని మా ల్యాద్రి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్‌కిరణ్, మాజీ ఏజీపీ పోట్లూరు శ్రీనివాసులు, మాజీ శాప్ డైరెక్టర్ రవీంద్రబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సీ శారద, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు రమణయ్య పాల్గొన్నారు.

అవయవదానంపై ప్రజల్లో చైతన్యం రావాలి

కందుకూరు, జూన్ 30: అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అమ్మ నేత్ర అవయవ శరీరదాన ప్రోత్సాహకుల సంఘం అధ్యక్షుడు గంజి ఈశ్వరిలింగం పేర్కొన్నారు. స్థానిక జనార్దనస్వామి కల్యాణ మండపంలో ఆదివారం అవయవదానంపై సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరిలింగం మాట్లాడుతూ అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తేగలిగితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇప్పటికే నేత్రదానంపై ప్రజల్లో చాలావరకు అవగాహన వచ్చిందని అవయవదానం, శరీరదానంపై కూడా అవగాహక కల్పించటమే లక్ష్యంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాండ్ల హరిప్రసాద్, షేక్ నబీషా, అహ్మద్, చనమాల బాలాజీలు తమ నేత్ర, అవయవ శరీర దానాలకు ఆమోదపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.కిషోర్, జీ.హరిప్రసాద్, పి.శేషగిరిరావు, ఆర్.బ్రహ్మానందం, డాక్టరు టీ.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మూడు గడ్డివాముల దగ్ధం

కావలి రూరల్, జూన్ 30: కావలి మండలం తాళ్లపాలెం పంచాయతీ జువ్విగుంటపాలెంలో శనివారం రాత్రి మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి కాలిపోయిన గడ్డి వాములను పరిశీలించారు. బాధిత రైతులు నారి సుందరరావు, నారి రమేష్, నారి కోటేశ్వరరావును పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, పోతుగంటి శ్రీకాంత్, స్థానిక నాయకులు కోసూరి వెంకటేశ్వర్లు, మక్కి శ్రీహరి, బండ్ల వేణు, పంచాయతీ కార్యదర్శి సమద్ తదితరులు పాల్గొనన్నారు.

వీఆర్వో సూరిబాబు మృతికి సంతాపం

వలేటివారిపాలెం, జూన్ 30 : వలేటివారిపాలెం వీఆర్వో టి.సూరిబాబు శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అర్ధరాత్రి సమయంలో గుండెపోటు రావడంతో స్థానిక ఆర్‌ఎంపీని తీసుకొని వచ్చేసరికి ఆయన మృతి చెందారు. దీంతో సూరిబాబు మృతదేహాన్ని స్వగ్రామమైన ప్రకాశం జిల్లా పొదిలి తీసుకెళ్లారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా వీఆర్వో సూరిబాబు 30వ తేది (ఆదివారం) పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఆయన అకాల మరణం బాధాకరమని తహసీల్దారు నాగమల్లేశ్వరరావు పేర్కొంటూ సంతపం తెలిపారు.

ధ్యానంతో ప్రశాంతత

కందుకూరు, జూన్ 30: ధ్యానంను దిన చర్యలో భాగం చేసుకుంటే శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటారని సీనియర్ పిరమిడ్ మాస్టర్ పద్మావతి పేర్కొన్నారు. నోటిలో మౌనం మనసులో శూన్యం దానిపేరే ధ్యానం అని తెలిపారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న గౌతమబుద్ధ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ఆదివారం రోషిణి రమణయ్య ఆధ్వర్యంలో ఒక్కరోజు ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ పద్మావతి, గాయకుడు రమేష్, మాస్టర్లు వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, రాజారెడ్డి, రమేష్, పద్మ, రెడ్డి, రమణయ్య, సుధాకర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

బిట్రగుంట, జూన్ 30: కావలి ముసునూరులోని ఐఎంఏ హాల్‌లో డాక్టర్స్ డే సందర్భంగా ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేందుకు మండలం నుంచి బయలుదేరిని వారికి బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పౌష్టికాహారం అందజేశారు. ఈ రైల్వే ఫుట్‌బాల్ క్రీడామైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైల్వే వైద్యుడు ప్రభాకర్‌రాజ్, స్థానిక ఆర్పీఎఫ్ లక్షయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.స్వర్ణన్‌రాజ్, గౌరవ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

ప్రజల గుర్తింపే ప్రభుత్వ ఉద్యోగికి సంతృప్తి


వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

కలిగిరి, జూన్ 30: ప్రజల మనస్సులో స్థానం సంపాదించినపుడే ప్రభుత్వ ఉద్యోగికి పూర్తి స్థాయి సంతృప్తి కలుగుతుందని కావలి డివిజన్ విద్యుత్‌శాఖ ఈఈ బెనర్జీ పేర్కొన్నారు. కలిగిరి టౌన్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఉమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు-పుష్ప దంపతులను ఆదివారం స్థానిక అవుల రమణారెడ్డి క ళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలిగిరి సర్కిల్ డీఈ కృష్ణమోహన్, కలిగిరి, కొండాపురం ఏఈలు దినేష్‌కుమార్, శ్రీనివాసులు, జడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.